RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers



21.04.2024 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:19 | సంచిక:274

# మెదక్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన





మెదక్ ప్రజాబలం న్యూస్ :-

నీలం మధు గెలుపు ఖాయం..

పేదింటి బిడ్డ నీలం మధు..

బీఆర్ఎస్, బిజెపిలుఎవరికి టికెట్లు ఇచ్చాయో? ఆలోచించండి. పరిశ్రమలు, నిధులెన్ని తెచ్చావో? రఘునందన్ రావు చెప్పాలి..

మెదక్ కు 10 ఏళ్లుగా సీఎం కేసీఆర్, అల్లుడు హరీష్ రావు చేసింది ఏమీలేదు?

ఇందిరా గాంధీ హయాంలోనే పరిశ్రమలు... వేలాది మందికి ఉపాధి అవకాశాలు..

కారు కారా?నాకుకు పోయింది...

25 ఏండ్లలో రెండు పార్టీలు ఏం వెలగబెట్టారు.. కాంగ్రెస్ ను టచ్ చేస్తే మాడి మసైపోతారు.. ఆడబిడ్డలను అక్కున చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.

పల్లకిలో ఇందిరమ్మను పార్లమెంటుకు పంపిన ఘనత మెతుకు సీమది..

దానికి ప్రతిగా పరిశ్రమలు తెచ్చి ఉపాధికి కేంద్రంగా మార్చింది..

మెదక్ గడ్డపై బలహీనవర్గాల బిడ్డ నీలం మధును గెలిపించండి.. మళ్లీ మీ ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా.

మెదక్ సభలో సీఎం రేవంత్ రెడ్డి..

మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నీలం మధు నామినేషన్ ప్రక్రియ, కార్నర్ మీటింగ్ కు విచ్చేసిన సీఎం రేవంత్ .

ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ , దామోదర్ రాజనర్సింహ, శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు , మదన్ రెడ్డి, నర్సారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్, గంగాధర్, ఎలక్షన్ రెడ్డి, మైపాల్ రెడ్డి, మామిండ్ల కృష్ణ ముదిరాజ్, కృష్ణ, కొడిపాక నారాయణ గుప్తా , శ్రీశైలం గౌడ్, రవీందర్ గుప్తా, బుద్ద భాగ్యరాజ్, తిమ్మాపురం నరసింహులు , మామిళ్ల శ్రీనివాస్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇడుపులపాయ వైఎస్సార్ ఘాట్ వద్ద షర్మిల ప్రత్యేక ప్రార్థనలు

వార్తా 2 లో

## గోషామహల్ నియోజక వర్గంలో హైదరాబాద్ లోక్ సభ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పాదయాత్ర



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటింటికి బిఆర్ఎస్ గడప గడపకు నినాదంతో ముందుకు వెళ్తు హైదరాబాద్ లోక్ సభ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ బిర్లామందిర్ పరిధిలో ఉన్న కాలనీలకు వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు..అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ అధించిన అద్భుతమైన సంక్షేమ పతకాలు గురుంచి వివరిస్తూ, వారి సమస్యలను తెలుసుకొని, నన్ను గెలిపిస్తే గంఫౌంద్రి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తాను, మీ కష్టాలను



తీరుస్తాను అని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంఫౌంద్రి డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ గోషామహల్ మహిళా అద్యక్షురాలు సిలం సర్వస్వాతి అక్క యూత్ ఆధ్యక్షులు నారామన్ బాబుసెకెరెట్రి..సురేష్.యూత్



అధ్యక్షుడు సందీప్ రాజ్గంఫౌంద్రి డివిజన్ మహిళాఅధ్యక్షురాలు. నాగమణి సీనియర్ ఉద్యమా నాయకులు .ఆమర్,నరేష్,శ్రీకాంత్ మరియు కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## ఎంపీలో మోడీ ఎమోషనల్



భోపాల్, ఏప్రిల్ 20 లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు ప్రధాని నరేంద్ర మోదీ. జనాల్లో కనిపిస్తున్న ఉత్సా,హం చూస్తుంటే జూన్ నాలుగున ఎలాంటి ఫలితం వస్తుందో స్పష్టంగా కనిపిస్తోందని మోదీ అన్నారు. మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈసారి బీజేపీ కూటమి కచ్చితంగా 400 సీట్లు సాధిస్తుందన్నారు. అయితే ఈ సందర్భంగా ప్రధాని మోదీ బహిరంగసభలో ఎమోషనల్ అయ్యారు. ప్రచార సభలో ఓ కుర్రోడు చూపించిన ఫొటోను చూసి ఉద్వేగానికి లోనయ్యారు. దీంతో మోదీ ప్రసంగం మధ్యలో కొంతసేపు ఏమీ మాట్లాడకుండా ఉండిపోయారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మధ్యప్రదేశ్ లోని దమోహ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి ఓ యువకుడు ప్రధాని మోదీపై అభిమానంతో తీసుకొచ్చిన చిత్రాన్ని చూసి మోదీ ఉద్వేగానికి లోనయ్యారు. సభలో మాట్లాడుతుండగా దూరం నుంచి ఓ యువకుడి చేతిలో ఫొటోఫ్రేమ్ కన్పించింది. తన మాతృమూర్తి హీరాబెన్ తనను ఆశీర్వదిస్తున్న ఫొటో అది. పెన్సిల్‌తో గీసిన ఆ చిత్రాన్ని చూసిన ప్రధాని మోదీ ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. తన తల్లిని గుర్తుచేసుకుని మాటలు రాక ప్రసంగాన్ని కొంతసేపు ఆపేశారు. ఆ తర్వాత చిత్రం తీసుకొచ్చిన యువకుడిని అభినందించారు. ఆ ఫొటో వెనక పేరు, చిరునామా రాసివ్వాలని అతడికి సూచించారు. తాను లేఖ రాస్తానని మోదీ అన్నారు. ఈ సన్నివేశంతో ఒక్కసారిగా సభకు వచ్చిన కార్యకర్తలంతా ఎమోషనల్‌కు గురయ్యారు.మరోవైపు ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ టార్గెట్‌గా మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓటమి భయంతో లోక్‌సభ ఎన్నికల్లో సోనియాగాంధీ పోటీ చేయడం లేదని విమర్శించారు. వాయనాడులో రాహుల్‌గాంధీ ఓటమి ఖాయమన్నారు. ఏప్రిల్ 26వ తేదీ తరువాత రాహుల్‌గాంధీ రెండో స్థానం నుంచి పోటీ చేస్తానని ప్రకటిస్తారని జోస్యం చెప్పారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఆ పార్టీకి ఓటేయ్యడం లేదన్నారు ప్రధాని నరేంద్ర మోదీ..

## ఇంద్రవెల్లి అమరవీరులకు ఘన నివాళి



ప్రజాబలం ప్రతివీధి నిర్మల్ జిల్లా.. ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్ద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శనివారం ఇంద్రవెల్లి లోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. వారిని త్యాగాలను స్మరించుకుంటూ వారి త్యాగాలు వృధా పోలేదని అన్నారు.జల్ జంగల్ జమీన్ కోసం తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది అన్నారు. ఇందులో ఇంచార్జీ మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జి, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు, ఆడే గజేందర్,శ్యామ్ నాయక్ ,రాథోడ్ బాపురావు ,నయ్యన్న గారి మురళి, గాజుల రవికుమార్, ఈసవేణి మనోజ్ యాదవ్ తదితరులున్నారు

ప్రజాబలం

21.04.2024 ఆదివారం

# రాహుల్ విమర్శల్లో వాస్తవమెంత?

నేడు దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సామాజిక, ఆర్థిక, మత, రాజకీయ విషయాలపై కాంగ్రెస్ ఇతర భాగ స్వామ్య పక్షాలతో కలసి ఐక్య అవగా హన, ఉమ్మడి ప్రణాళికను రూపొందించుకోలేదు. 'ఇండియా' కూటమి ఉమ్మడి ఏకీకృత కార్యాచరణ పై కూడా స్పష్టత లేదు. ఎవరికి తోచినది వారు మాట్లాడుతున్నారు. ఎవరి దారి వారిదే. బిజెపి లాంటి బలమైన పార్టీతో పోరా డుతున్నామనే సోయి కాంగ్రెస్‌కు ఉన్నట్లు కనపడటం లేదు. ముఖ్యంగా సిఎఎ, ఉమ్మడి పౌరస్మృతి అంశాల మీద కాంగ్రెస్ తన అభిప్రాయాలు ఏమిటో ఎందుకు ఎన్నికల ప్రణాళికలో చేర్చలేదని ప్రజలు ప్రశ్ని స్తున్నారు. సిఎఎ గురించి అమెరికా విమర్శించినా కాంగ్రెస్ పార్టీ ప్రణాళి కలో మాత్రం కనీస ప్రస్తావన కూడా లేకపోవటం శోచనీయం. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ విపక్ష రాష్ట్రాల ముఖ్యమంత్రులను బిజెపి ప్రభుత్వం తన దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తూ వెంటపడి వేధించినట్లుగా, కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ వెంట ఎందుకు పడటం లేదంటూ ప్రశ్నించారు. పైగా ఎల్‌డిఎఫ్‌తో బిజెపికి దోస్తీ కుదిరిందా! అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ రెండు పార్టీలు కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తున్నాయని వాపోయారు. అందుకే బిజెపిని ఎల్‌డిఎఫ్ విమర్శించటం లేదని, అందుకే బిజెపి దాడి చేయకుండా మిన్నకుందా? అంటూ ఈ అసంబద్ధమైన ప్రశ్నలు వేశారు. నిజానికీ కేరళలో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు చాలా తక్కువగా కనపడుతున్నాయి. పైగా కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రుల సంతానం సొంత పార్టీని విమర్శిస్తూ బిజెపిలోకి చేరిపోవడంతో కాంగ్రెస్ పునాదులు కృంగిపోయాయి. కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ కారణాలతో బిజెపి పంచన చేరుతున్నారు. అందుకే రాహుల్ ఫ్రస్టేషన్‌లో ఉండి, వాస్తవాలు మరచి చేసిన విమర్శలో డొల్లతనం కనపడుతున్నది.

పైగా, గతంలో కాంగ్రెస్ బిజెపితో జతకట్టి సిపిఎం పై పోరాడిన చరిత్రను రాహుల్ అంతత్వరగా మరిచారా? నిజానికి సిపిఎం మొదటి నుండి బిజెపికి, కాంగ్రెస్‌కు సమదూరం పాటిస్తుంది. అవి రెండూ బూర్జువా పార్టీలే అనే అవగాహన మొదటి నుండి చేసేదే. బిజెపి మతతత్వాన్ని, నియంతృత్వ ధోరణినిని దేశ వ్యాప్తంగా వామపక్షాలు చేసినంత తీవ్ర విమర్శలు మరే పార్టీ అయిన చేసిందా? కాంగ్రెస్ ఆత్మవిమర్శ చేసుకోవాలి. గతంలో కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు గల్లీ నుండి ఢిల్లీ దాకా, పాతాళం నుండి ఆకాశం అంచుల వరకు కాంగ్రెస్ వివిధ స్థాయిల్లో చేసిన అవినీతి, అధికార దుర్వినియోగ చరిత్ర ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం గుప్పిటలో ఉంది. అందుకే బిజెపి కాంగ్రెస్ ను శాశ్వతంగా అడ్డు తొలగించుకోవాలని చూస్తున్నది. తన దర్యాప్తు సంస్థలను అందుకోసం కాంగ్రెస్ పైన, ఇతర విపక్షాలపైకి ఉసిగొల్పుతుంది. అయితే కాంగ్రెస్ గతంలో చేసిన అవినీతి, అధికార దుర్వినియోగం సిపిఎం చేయలేదు. కనుక బిజెపికి కక్ష తీర్చుకోవడానికి అవకాశం లేకపోయింది. అంతేకానీ బిజెపికి వామపక్షాలపై ప్రేమ ఉండి కాదు.

ఇంత వరకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలను వామపక్షాలు ఎప్పుడూ, ఎక్కడా, ఎన్నడూ సమర్థించలేదు. పైగా బిజెపి రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ప్రతి సందర్భంలోనూ ఘాటుగా విమర్శించింది కూడా. బిజెపితో పోరాడటానికి సర్వదా సిద్ధమైన వామపక్షాలతో మిత్రత్వం పెంచుకోవడానికి బదులుగా ఇలా రాజకీయంగా పతనమవుతూ రాహుల్ గాంధీ మాట్లాడటం పెద్ద తప్పు. ఆయన ఉపన్యాసం పరోక్షంగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పైన తప్పుడు కేసులు పెట్టమని మోడీని వేడుకున్నట్లుగా కనపడుతున్నది తప్ప మరొకటి కాదు. కాబోయే ప్రధానిగా రాహుల్ గాంధీని ఊహించుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, ఇతర అభిమానులు రాహుల్ గాంధీకి అంత పరిణతి ఉందా! అని ప్రశ్నించుకోవాలి. ఇంకా ఆ దశకు రాహుల్ చేరుకోలేదని ఆయన మాటలు, చేతలు దేశ ప్రజలకు తేటగా తెలుపుతున్నాయి. తనకు మిత్రులెవరో, శత్రువులెవరో గుర్తించలేని అస్పష్టత ఆయన మాటల్లో కనపడుతున్నది. ఈ అసంబద్ధ మాటలే 'ఇండియా' కూటమిని ఐక్యత లేకుండా బలహీనం చేస్తుంది. నేడు దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సామాజిక, ఆర్థిక, మత, రాజకీయ విషయాలపై కాంగ్రెస్ ఇతర భాగస్వామ్య పక్షాలతో కలసి ఐక్య అవగాహన, ఉమ్మడి ప్రణాళికను రూపొందించుకోలేదు. 'ఇండియా' కూటమి ఉమ్మడి ఏకీకృత కార్యాచరణ పై కూడా స్పష్టత లేదు. ఎవరికి తోచినది వారు మాట్లాడుతున్నారు.

ఎవరి దారి వారిదే. బిజెపి లాంటి బలమైన పార్టీతో పోరాడుతున్నామనే సోయి కాంగ్రెస్‌కు ఉన్నట్లు కనపడటం లేదు. ముఖ్యంగా సిఎఎ, ఉమ్మడి పౌరస్మృతి అంశాల మీద కాంగ్రెస్ తన అభిప్రాయాలు ఏమిటో ఎందుకు ఎన్నికల ప్రణాళికలో చేర్చలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సిఎఎ గురించి అమెరికా విమర్శించినా కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలో మాత్రం కనీస ప్రస్తావన కూడా లేకపోవటం శోచనీయం. ఈ ప్రధాన అంశాలపై పోరాడిన చరిత్ర కూడా కాంగ్రెసు శ్రేణులకు లేదు. పైగా సిఎఎకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలతో కలసి కేరళ ప్రభుత్వం నిరసన తలపెడితే చివరి క్షణంలో కాంగ్రెస్ మెల్లెగా వెనక్కు జారుకుంది. ఈ విషయంలో కాంగ్రెస్ తమ ఉద్దేశాలను ప్రజలకు చెప్పితీరాలి. అలాగే జమ్మూలోని కథువాలో 8 ఏళ్ళ బాలిక మీద అత్యాచారం, హత్య చేసిన ఉదంతం దేశంలో తీవ్ర సంచలనం కలిగించిన విషయంగా అందరికీ తెలిసిందే. ఈ కథువా ఉదంతంలో నిందితులకు మద్దతుగా ప్రదర్శనలు చేసిన వారిలో ఒకడైన బిజెపి నేత చౌదరి లాల్ సింగ్‌ను స్వయంగా రాహుల్ గాంధీ గత నెలలో కాంగ్రెస్‌లోకి ఆహ్వానించడం దేశ ప్రజలకు ఆశ్చర్యం, ఆందోళన కలిగించింది. ఇప్పుడు ఏకంగా ఆ నిందితుడు చౌదరీ లాల్ సింగ్‌ను ఉదంపూర్ లోక్‌సభ అభ్యర్థిగా కాంగ్రెస్ నిలిపడం దేశాన్ని షాక్‌కు గురిచేసింది. ఇదేనా దేశ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చే హామీ.

రాజకీయంగా బిజెపిని వ్యతిరేకించడం అంటే? ఎన్నికల బాండ్ల కుంభకోణంలో బిజెపి ప్రధానంగా లాభపడిన మాట నిజమే. అది దేశ సంపదను లూటీ చేసిందని రాహుల్ విమర్శించాడు. బాగానే ఉంది. కానీ, కాంగ్రెస్ కూడా అదే ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 1,952 కోట్లు లబ్ధి పొందిన రెండవ అతి పెద్ద పార్టీ. అది మాత్రం లూటీదారుడు ముద్ర పడకుండా తప్పించుకుంటుందా? కాంగ్రెస్ ఇప్పటికైనా తన ఎన్నికల ప్రచారంలో ఊహలు, భ్రమలు వీడాలి. తన పార్టీ ప్రణాళికలో ఆచరణ సాధ్యమైన విషయాలను మాత్రమే ప్రధానంగా ప్రస్తావించాలి. ఆచరణ సాధ్యం కాని వాటిని బహిరంగంగా ప్రకటించి వాటిని వదులుకోవాలి. ఇప్పటికే కర్నాటకా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అలవిగాని ఎన్నికల వాగ్దానాలు చేశాయి. వాటిని ఆచరణలో నెరవేర్చలేక నానాఅగచాట్లు పడుతున్నాయి. బిజెపి ఎన్నికల గ్యారెంటీలోని లోపాలను కూడా కాంగ్రెస్ సహేతుకంగా విమర్శించాలి. అంతేగానీ బలమైన బిజెపిని ఎదుర్కొనే భావసారూప్యం గల మిత్రపక్షాలలో చీలికలు తీసుకు రావడానికి రాహుల్ మాటలు, చేతలూ దోహదం చేయకుండా చూసుకోవాలి. చేసిన తప్పులు సరిదిద్దుకోలేకపోతే ముప్పును ఎదుర్కోక తప్పదు.

## ఇడుపులపాయ వైఎస్సార్ ఘాట్ వద్ద షర్మిల ప్రత్యేక ప్రార్థనలు








కడప ఏపీసీసీ ఛీఫ్, కడప కాంగ్రెస్ అభ్యర్ది షర్మిల శనివారం తన నామినేషన్ దాఖలు చేసారు. అంతకుముందు నామినేషన్ పత్రాలను ఇడుపులపాయ వైఎస్సార్ ఘాట్ వద్ద పెట్టి నివాళులు అర్పించారు. ప్రత్యేక ప్రార్థనల్లో బ్రదర్ అనిల్ కుమార్, డాక్టర్ సునీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ – కడప ఎంపీ అభ్యర్థిగా ఇవ్వాళ నామినేషన్ వేస్తున్నాం. నాన్న దగ్గర నామినేషన్ పత్రాలు పెట్టీ ఆశీర్వాదం తీసుకున్న. కడప ప్రజలు విజ్ఞత కలిగిన వాళ్ళు. అన్ని అర్థం చేసుకో గలిగిన వాళ్ళు. అన్ని అర్థం అవుతున్న వాళ్ళు. కడప ప్రజలు మంచి తీర్పు ఇస్తారని ఆశిస్తున్న. కడప ప్రజలు వైఎస్సార్, ,వివేకా ను ఇంకా మరిచి పోలేదు. నాకు సంపూర్ణ నమ్మకం ఉంది. అది నిరూపించుకునే సమయం ఆసన్నం అయ్యింది. ఈ యుద్ధం యాహోవా ది. భారీ మెజారిటీ తో గెలుస్తానని దృఢ నమ్మకం ఉందని అన్నారు.

## భువనేశ్వరి క్యాంపు సైట్ లో చంద్రబాబు జన్మదిన వేడుకలు

కుప్పం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు కుప్పం పి. ఈ. ఎస్ మెడికల్ కాలేజీ లోని నారా భువనేశ్వరి బస కేంద్రంలో ఘనంగా జరిగాయి. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమిని రవి నాయుడు, భువనేశ్వరి టీమ్ ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. రవి నాయుడు ఏర్పాటు చేసిన కేక్ ను చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కట్ చేసి టీమ్ సభ్యులకు పంచారు. చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, డాక్టర్ సురేష్, నారా భువనేశ్వరి టీమ్, కుప్పం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భ్రమరాంబికాదేవి వార్షిక కుంభోత్సవం అధికారుల సమీక్ష

శ్రీశైలం నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఈనెల 26 న శ్రీభ్రమరాంబికాదేవి అమ్మవారికి వార్షిక కుంభోత్సవం జరగనుంది. ఈ కుంభోత్సవ ఏర్పాట్లపై స్థానిక రెవిన్యూ,పోలీస్ అధికారులతో ఆలయ ఈవో పెద్దిరాజు సమన్వయ సమావేశం పరిపాలన భవనంలో నిర్వహించారు. ఈసమావేశంలో ఆలయ ఈవో పెద్దిరాజు మాట్లాడుతూ 26న జరిగే కుంభోత్సవం రోజు అమ్మవారికి సాత్విక బలిగా గుమ్మడి,కొబ్బరి,నిమ్మకాయలు సమరపిస్తామన్నారు.అలానే క్షేత్రంలో జీవహింస నిషిద్ధం కారణంగా జంతు,పక్షు బలులు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులకు సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు జంతుబలి నిషేధానికి పోలీస్,రెవెన్యూ సిబ్బంది కూడా వారి తనిఖీ బృందాలు ఏర్పాటు చేయాలని కోరారు అలానే దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది కూడా తనిఖీ కోసం ఏర్పాటు చేస్తామన్నారు.ముందు రోజు రాత్రి నుండే ఆలయ మాడవీధులు,అంకాళమ్మ,పంచమఠాలు,మహిషాసురమర్ధిని ఆలయం వద్ద సిబ్బందికి గస్తీకి ప్రత్యేక విధులు కేటాయిస్తామన్నారు. జంతుబలులు జరగకుండా దేవస్థానం టోల్ గేట్ వద్ద ప్రత్యేక తనిఖీ ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ,పోలీస్ అధికారులకు సూచనలు చేశారు జంతుబలి నిషేధాన్ని భక్తులలో అవగాహన కోసం క్షేత్ర పరిధిలో పలుచోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.అమ్మవారి కుంభోత్సవం క్షేత్ర పండుగ కారణంగా ఆరోజు అమ్మవారి దర్శనానికి స్థానిక భక్తులు పోట్టతే కారణంగా క్యూలైన్లలో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా తొక్కిసలాటలు లేకుండా చూడాలన్నారు.అలానే కుంభోత్సవం రోజు సుండిపెంటలో మద్యం దుకాణాలు కూడా నిలిపివేసేలా జిల్లా కలెక్టర్ ని కొరతమని దేవస్థానం ఈవో పెద్దిరాజు తెలిపారు.

## ఎన్ఎస్జీ డిజిగా నళిన్ ప్రభాత్ నియామకం ఉమ్మడి ఏపిలో సమర్థుడైన అధికారిగా గుర్తింపు

న్యూఢిల్లీ ఉగ్రవాదులపై పోరు కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్జీ) డిజీగా ఉమ్మడి ఎపి కేడర్కు చెందిన సీని యర్ ఐపిఎస్ అధికారి నలిన్ ప్రభాత్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్రం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.. 1992 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన నళిణ్ ప్ర బాత్ మొదట ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో ఏఎస్పీగా కొంతకాలం ఉద్యోగం చేసి అనంతరం కరీంనగర్, వరంగల్ కడప జిల్లాలకు ఎస్పీగా పనిచేశారు. క రీంనగర్ ఎసిపిగా ఆయన వున్న సమయంలోనే మావోయిస్టు అగ్ర నాయకులు నల్లా ఆదిరెడ్డి, శీలం నరేష్, సంతోష్ సహా పలువురి ఎన్ కౌంటర్ జరిగింది. అప్పట్లో పీ ఫుల్స్ వార్ వున్న సమయంలో నల్లా ఆదిరెడ్డి పీపుల్స్ రెబరేషన్ ఆర్మీ అనే సాయుధ బలగాన్ని స్థాపించి దానికి బాస్ గా వుండేవారు. దీంతో పాటు లోకల్ గెరిల్లా స్క్వాడ్స్ (ఎల్ఎస్కీను కూడా స్థాపించి, పోలీసులపై పోరాడినిక వాడేవాడు. నళిణ్ ప్రభాత్ కరీంనగర్ ఎస్పిగా వున్న సమయంలో నక్సలైట్లు హత్యాయత్నం చేయగా ఆయన తృటిలో తప్పించుకున్నారు. అప్పట్లో రామగుండంలో ఎపి ఎక్స్ ప్రెస్ రైలులో ఢిల్లీ వెళుతున్న నళిణ్ ప్రభాత్ ని నక్సలైట్లు టార్గెట్ చేసి, రైలు బయలుదేరే సమ యంలో కాల్పులు జరిపేందుకు పథకం రచించారర.అయితే, అనుకోకుండా. రైలు ఒక్క నిమిషం ముందుగానే బయలుదేరడంతో నక్సలైట్ల వ్యూహం ఫలించలేదు. ఆయన హయాం లోనే కరీంనగర్లో నక్సలైట్లకు భారీగా ఎదురుదెబ్బ తగిలింది. 2004లో డిఐజి కేడర్లో వుండగా. కేంద్ర సర్వీసులకు వెళ్లిన ఆయన మొదట జాతీయ విపత్తుల విభాగం డిఐజిగా బాధ్యతలు చేబట్టారు. ఆ తరువాత సిఆర్పిఎఫ్, ఐటిబిపిలో పనిచేసి ప్రస్తుతం సీఆర్పిఎఫ్ లో అదనపు డిజి హోదాలో వున్నారు. విధి నిర్వహణలో నిక్కచ్చి అధికారిగా పేరొందిన నళీణ్ ప్రభాత్కు పలు ఆవార్డులు, రివార్డులు దక్కాయి. కాగా ఎన్ఎస్జీ చీఫ్ గా నళిణ్ ప్రభాత్ ఆయన పదవీ విరమణ చేసే 2028 ఆగస్టు 31వ తేదీ వరకు కొనసాగుతారు..

## ఎస్పీ స్టేడియంలో నామా ప్రచారం

ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఓటును అభ్యర్థించారర. జిల్లా అభివృద్ధి కోసం తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## కంటోన్మెంట్ లో కాంగ్రెస్ ప్రచారం

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల ప్రచారం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ మొండా మార్కెట్ డివిజన్ పరిధిలోని లోహియా నగర్, వడ్డెర బస్తి ప్రాంతాలలో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు గ్యారెంటీలు పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని, కంటోన్మెంట్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.. పేద ప్రజల పక్షాన వారి అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ దోహదపడుతుందని అన్నారు.

## స్వీప్ సిబ్బంది తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందం సమన్వయంతో సాంస్కృతిక కార్యక్రమాలు




ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 20:జిల్లా ఎన్నికల అధికారి %ఙ% జిల్లా కలెక్టర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వారి ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పరిధిలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందాల సహాయంతో జిల్లాలో గల 5 అస్సెంబ్లీ నియోజకవర్గాలలో స్వీప్ సిబ్బంది సమన్వయంతో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం జరిగినది. స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని కళాజాత బృందాలు అన్ని అస్సెంబ్లీ నియోజకవర్గాల వారీగా గతంలో అత్యల్ప ఓటింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా ప్రదేశాలలో గల స్వయం సహాయక సిబ్బంది, జిహెచ్ఎంసి సిబ్బంది మరియు ఇతర అన్ని డిపార్ట్మెంట్ల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ తమ యొక్క సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా జిల్లాలో ఓటింగ్ శాతం పెంపుదల యొక్క ఆవశ్యకతను వివిధ రూపాలలో తెలియపరచినారు. ఇట్టి సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీ. దప్పు బాబు, సాంస్కృతిక సారధి కళాజాత బృందంచే కూకట్పల్లి అస్సెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల పర్వతా నగర్ కాలనీ మరియు కూకట్పల్లి రైతు బజార్ నందు నిర్వహించడం జరిగినది. అలాగే, ఉప్పల్ అస్సెంబ్లీ నియోజకవర్గానికి సంబందించి శ్రీ. దండెపెల్లి శ్రీనివాస్, సాంస్కృతిక సారధి కళాజాత బృందంచే కల్యాణ్ పురి కమ్యూనిటీ హాల్ నందు వోటింగ్ శాతం పెంపుదల కొరకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రజలను చైతన్యపరచడం జరిగినది. ఇదే విధంగా జిల్లాలోని కళాజాత బృందాలకు సంబందించిన కళాకారులతో స్వీప్ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ, తేదీ: 12.05.2024 వరకు జిల్లాలోని 5 అస్సెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రజలు అత్యధికంగా తమ ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను తెలుసుకుని, తదనుగుణంగా జిల్లా యొక్క ఓటింగ్ శాతాన్ని పెంచటానికి చర్యలు తీసుకోవడం జరిగినది.

## కొడుకు కోసం తల్లి

నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం ఆయన తల్లి కాకర్ల ప్రమిలమ్మ వింజమూరులో ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని మోటచింతల పాలెం, చిట్టేటిమిట్ట కాలనీలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ ను, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చేయాలంటే కాగల సురేష్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొంగటి రఘునాథరెడ్డి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ గూడా నర్సారెడ్డి బిజెపి జనసేన తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

# ఆ నెత్తుటి మరకలకు 43 ఏళ్లు

ఇంద్రవెల్లి గాయం ఆదివాసీల మనసులో నుండి ఇంకా చెరిగిపోలేదు. దోపిడీకి వ్యతిరేకంగా జంగ్ సైరన్ మోగించి కదిలి వచ్చిన అదివాసుల నెత్తుటి మరకలను వారు మరచిపోలేకపోతున్నారు. 1981 ఏప్రిల్ 20న ఆదివాసీ గూడేలు చిందరవందర అయిన రోజు అడవి తల్లి చెమర్చిన రోజు…43 ఏళ్ళు కావస్తున్నా ఆ గాయం ఇంకా మానలేదు, ఆ రోజు వచ్చిందంటే అక్కడ గంభీరమైన వాతావరణం నెలకొంటుంది. దోపిడీ, దౌర్జన్యాలతో, అడవి బిడ్డలు బుక్కెడు బువ్వ కోసం పడరాని కష్టాలు పడుతున్న రోజులవి. హద్దులు లేని దోపిడీతో అడవి తల్లి ఆగం అవుతున్న సందర్భం.. దళారుల దౌర్జన్యాలను ఎండగడుతూ తిరగబడ్డారు. తుడుం మోత వాళ్ళ చైతన్య శంఖారావంగా మారింది. ఆదివాసీలను పీడించుకుతింటున్న షావుకార్లు(వడ్డీ వ్యాపారులు), గిరిజనేతరుల వలసల వల్ల, ఆదివాసీ ప్రాంత భూములు, వనరులు అన్యాక్రాంతం జరుగుతుంటే, ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు చూసి చూడనట్టు ఉండడం గమనించిన ఆదివాసీలు, వారి హక్కులను కాపాడుకోవడం కోసం కార్యాచరణ రూపొందించారు. గిరిజన రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో 1981 ఏప్రిల్ 20న ఆదిలాబాద్ జిల్లా, ఇంద్రవెల్లి మండలంలో భారీ బహిరంగ సభను తలపెట్టారు గూడల్లో తుడుం మోగించి ప్రచారం చేశారు.

ఏజెన్సీ ఆదివాసి ప్రజలంతా, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రవాహంలా ఇంద్రవెల్లికి బయలుదేరారు. సమావేశానికి అదివాసులను రాకుండా ప్రభుత్వం విశ్వ ప్రయత్నం చేసింది. వాహనాలను రాకుండా ఎక్కడికి అక్కడ అడ్డుకున్నారు అయిన ఒక్కసారిగా ఆదివాసులు వేలాదిగా ఇంద్రవెల్లికి పోగయ్యారు. ఆ రోజు ఇంద్రవెల్లిలో వారసంత జనంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసింది. అది చూసి పోలీసులు విస్తుపోయారు. సభా స్థలం నుండి భారీ ఊరేగింపు ప్రారంభమైనది. అదివాసుల నినాదాలతో ఇంద్రవెల్లి మార్మోగింది. అయితే ఊరేగింపుగా వస్తున్న అదివాసులకు, పోలీసులకు మధ్య మాట మాట పెరిగి ఉద్రిక్తతకు దారితీసింది. అది జీర్ణించుకోలేని ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగంతో అమాయకపు అదివాసులపై ఫైరింగ్ చేయించింది. ఆ ఫైరింగ్‌కి కొంత మంది ఆదివాసులు అక్కడికి అక్కడే మృతి చెందితే, మరి కొందరు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని అడవి వెంట పరుగులు తీశారు. పచ్చని చెట్లకు ఎర్రని రక్తపు మరకలు అంటి అడవి అంతా అదివాసుల రక్తపు మరకలతో ఆ ప్రాంతమంత రణక్షేత్రంగా మారింది. నిసిగ్గుగా ప్రాణాలు హరించిన ప్రభుత్వమే ఆ రక్తపు ముద్దలను 13 మందిగా లెక్క కట్టింది. కానీ అదివాసుల కన్నీళ్లే చెబుతున్నాయి. 80 మందికి పైగా మారణహోమం అని. ఇంద్రవెల్లి ఘటన పచ్చని ఆకులపై ఎర్రని నెత్తుటి సాక్షిగా అదివాసులు తమ ప్రాణాలను కోల్పోయిన ఘటన యావత్ దేశాన్నే చలింపచేసింది.

ఇంద్రవెల్లి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమరుల గుర్తుగా, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆదివాసులు 1986 ఏప్రిల్ 19న ఇంద్రవెల్లిలో స్థూపం ఏర్పాటు చేశారు. ఇంద్రవెల్లి పోరాట చరిత్ర భవిష్యత్ తరాలకు తెలియద్దు అని, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దురుద్దేశ్యంతో డైనమెట్లతో స్థూపాన్ని పేల్చి వేసింది. మళ్ళీ ప్రజలు స్తూపాన్ని పునర్నిర్మించుకున్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 20 వచ్చింది అంటే అక్కడ భయానక వాతావరణం, స్తూపం వద్ద ఇనుప బూట్ల శబ్దం. ప్రజలకు భయాందోళన కలిగిస్తూ పోలీస్ బందోబస్తు, అంక్షలతో అతి కొద్ది మందికి మాత్రమే నివాళులు అర్పించడానికి అనుమతి ఇచ్చేది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆదివాసులు కూడా చాలా క్రియాశీలక పాత్ర పోషించారు. రాష్ట్రం ఏర్పడితే మాకు ఏజెన్సీ వనరుల పై పూర్తి స్వేచ్ఛ లభిస్తుంది, ఆదివాసీ చట్టాలు అమలు అవుతాయి అని ఆకాంక్షించారు, కానీ 10 ఏళ్ళ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా నాటి ఆంధ్ర పాలకులలాగే భూములను, వారి చట్టాలను తుంగలో తొక్కేసి, హక్కులను హరించింది. నేటితో ఇంద్రవెల్లి మారణహోమానికి 43 ఏళ్ళు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఇంద్రవెల్లిలో అసువులు భాసిన ఆదివాసీ అమరవీరులను స్వేచ్ఛగా స్మరించుకోడానికి ఎలాంటి అంక్షలు లేకుండా అనుమతి ఇచ్చి, స్తూపాన్ని స్మృతివనంగా తీర్చిదిద్దాలి. తమ రక్షణ కోసం పోరాటాలు చేసే దుస్థితి నుంచి తప్పించి జల్, జంగల్, జమీన్లపై పూర్తి స్వేచ్ఛా అధికారాలు అదివాసులకు లభింపచేసినప్పుడే ఇంద్రవెల్లి అమరుల త్యాగాలకు మనం అర్పించే ఘన నివాళి ఔతుంది. జోహార్ ఇంద్రవెల్లి అమరవీరులకు జోహార్.

# సాగు నేలలు బీడులుగా మారుతున్నాయా!

1960ల్లో నార్మన్ బోర్లాగ్ నాయకత్వంలో వచ్చిన హరిత విప్లవంతో వరి, గోధుమ లాంటి పొట్టి పంటలను ఏళ్ల తరబడి సాగుచేయడంతో నేలలు నిస్సారమై ఎడారీకరణకు బీజాలు పడ్డాయి. 1970ల్లో వచ్చిన స్వల్పకాలిక వరి వంగడాల సాగుతో దిగుబడులు పెరిగినా, నాణానికి మరో వైపున సారవంతమైన వ్యవసాయ నేలలు క్రమంగా నిస్సారమైన ఎడారులుగా మారే ప్రమాదపు అంచున ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యూపీ, పంజాబ్, బీహార్, పశ్చిమ బెంగాల్ లాంటి గంగా పరివాహక ప్రాంతాల్లో 5 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ క్షేత్రాలు ఎడారీకరణకు చేరువలో ఉన్నాయని శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు. భూవాతావరణంలో వస్తున్న ప్రతికూల మార్పులకు తోడుగా పర్యావరణ విచ్ఛిన్నతల నేపథ్యంలో భూగోళ నివాసయోగ్యత కాపాడడానికి 1970 నుంచి ప్రతి ఏట 22 ఏప్రిల్‌న ఐరాస సభ్యదేశాలు "ప్రపంచ ధరిత్రి దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది ప్రపంచ ధరిత్రి దినం-2024 నినాదంగా "ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్ (భూగ్రహానికి వ్యతిరేకంగా గరళ ప్లాస్టిక్)" అనే అంశాన్ని తీసుకొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నేలకు చేరి జీవ విచ్ఛిన్నం కాకుండా వందల ఏండ్లు మట్టిలోనే ఉంటూ నేల నాణ్యతను తగ్గించడం జరుగుతున్నది. పట్టణాలు, మహానగరాల పరిసరాలు ప్లాస్టిక్ వ్యర్థాల గుట్టలతో చుట్టుముట్టబడుతున్నాయి.

నేల ఎడారీకరణకు ఊతం ఇస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని కట్టడి చేస్తూ భూమాత ఒడిని కాలుష్య రహిత పవిత్ర క్షేత్రంగా మార్చడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలి. భూగోళంపై ఉన్న నేలలో 40 శాతం వరకు నీటి వసతులు లేని బీడు భూములే (డ్రై లాండ్స్) ఉన్నాయని, ఈ భూముల్లో 2 బిలియన్ల ప్రజలు జీవిస్తున్నారని అంచనా. ప్రపంచవ్యాప్తంగా 12 మిలియన్ ఘనపు కిలోమీటర్ల శుష్క భూములు (అరీడ్ లాండ్స్) ఎడారీకరణకు లోనైనాయని, దాదాపు 20 శాతం బీడు భూములు క్షీణత(డీగ్రెడేషన్)కు గురి అయ్యాయని గణాంకాలు వివరిస్తున్నాయి. భూగోళంపై ఉన్న 20 శాతం నేలల్లో సగం వరకు ఎడారీకరణ ప్రమాదపు అంచున ఉన్నాయని, ప్రతి ఏటా 12 మిలియన్ హెక్టార్ల సారవంతమైన నేల ఎడారీకరణ ఉచ్చులో పడుతున్నదని తేలింది. ఈ అవాంఛనీయ సంక్షోభ ఫలితంగా 3 బిలియన్ల ప్రజలు ఆహార కొరతతో పేదరికంలోకి నెట్టబడడం జరుగుతున్నది. ఈ దుష్పరిణామాల వల్ల ఒక బిలియన్ ప్రజల ఆకలి చావులు పెరుగుతాయని పేర్కొనబడింది. సహజ విపత్తులు లేదా మానవ కృత్రిమ కార్యాల వల్ల సారవంతమైన నేల నిర్వీర్యం, నిస్సారం కావడాన్ని ఎడారీకరణగా పేర్కొంటారు. ఈ నేలలకు పోషకాలను అందిస్తూ, వెంటనే సారాన్ని అందించని యెడల వ్యవసాయ యోగ్యతను కోల్పోయి, వ్యవసాయ వినియోగానికి పనికి రాకుండా శుష్క భూములుగా మారిపోతాయని గమనించాలి. సకాలంలో స్పందించని యెడల కొంత కాలానికి నేల నాణ్యత నశించి, క్రమంగా వ్యవసాయ దిగుబడులు పూర్తిగా తగ్గి, శాశ్వితంగా కోలుకోలేని దుస్థితికి చేరుతూ ఎడారులను తలపిస్తాయి.

నేలను అత్యాశతో సాగుకు వాడితే పర్యావరణ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, జీవ వైవిధ్య వినాశనం, అంటువ్యాధులు ప్రబలడం జరుగుతాయి. దీని పర్యవసానంగా నీటి కొరత, జీవన భృతి, ప్రకృతి విపత్తులు కూడా చూడవచ్చు. వెంటనే మానవ సమాజం మేల్కొని ఎడారీకరణకు అడ్డుకట్టవేయని యెడల రాబోయే 25 ఏండ్లలో 12 శాతం ఆహార ఉత్పత్తి పడిపోయి, 30 శాతం ఆహార ఉత్పత్తుల ధరలు పెరగడం, పేదరికం పెరగడం జరిగి, ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను అధిగమించడం వీలుకాని దుస్థితి వస్తుందని గమనించాలి. 2030 వరకు 350 మిలియన్ హెక్టార్ల నిస్సార ఎడారి భూముల నాణ్యతను పునర్ ప్రతిష్టాపన చేయడంతో దాదాపు 26 గిగా టన్నుల గ్రీన్‌హౌజ్ వాయువులు వాతావరణలోంచి తొలగించబడుతాయని అంచనా వేస్తున్నారు. ఎడారీరకణను కట్టడి చేయడంతో వ్యవసాయ ఉపాధులు, అనుబంధ పరిశ్రమలు, పోషకాహార లభ్యత, నీటి లభ్యత, జీవ వైవిధ్య పరిరక్షణ పెరిగి వాతావరణంలో సకారాత్మక మార్పులకు పుణాది పడుతుంది. కృత్రిమ ఎరువులు అధికంగా వాడడం , విచక్షణారహిత రసాయనాల వాడకం, అధిక నీటి వినియోగంతో దిగుబడులు పెరిగి ఆహార భద్రత సుసాధ్యమైనప్పటికీ ఏకకాలంలో ఎడారీకరణ కూడా పెరగడం విచారకరం. నేలలోని సారాన్ని అనేక ఏండ్లుగా దురాశతో లాగుతూ, దిగుబడులను పెంచుకునే ప్రయత్నాలలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడడంతో నేలలోని హిత సూక్ష్మజీవులు, ఇతర జీవులు నశించడంతో సారవంతమైన నేలలు క్రమంగా నిస్సారమై ఎడారీకరణకు చేరువ కావడం చూస్తుండగానే జరిగిపోయింది.

నేల ఎడారీకరణ, నేల కోత, నేల నాణ్యతలో క్షీణతలు కాలక్రమంలో జరగడం వాస్తవ అనుభవంగా గుర్తిస్తున్నాం.

అడవుల నరికి వేత, పచ్చిక బయళ్లు / చెట్టు చేమల్ని తొలగించడం, పశుగ్రాస వినియోగం, వ్యవసాయ క్షేత్రాల విస్తరణ, రోడ్ల నిర్మాణం, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ లాంటి మానవ ఆధునిక క్రియలు ఎడారీకరణను అనేక రెట్లు పెంచడం జరిగింది. అత్యాధునిక యంత్రాల వినియోగం, ఒకే రకమైన పంటలు వేయడం, నేల నాణ్యతను అతిగా పీల్చడం, నేల కాలుష్యం లాంటి కారణాలతో నాణ్యమైన నేలలు నిస్సారమై ఎడారులను తలపించుట ప్రారంభమైంది. ఆహార వ్యర్థాలను తగ్గించడంతో పాటు పంట మార్పిడి పద్ధతులు, పరిమిత పట్టణీకరణ, విచక్షణాయుత ఎరువులు/ పురుగు మందులు వాడకం లాంటి అనేక చర్యలు ఎడారీకరణను అడ్డుకుంటాయి. సారవంతమైన నేలలు మానవాళి ఉనికికి ప్రతిరూపాలని తెలుసుకొంటూ, గ్రీన్‌హౌజ్ వాయువులను నియంత్రిణ చేయడమే కాకుండా మొక్కలు, జంతువులు మరియు మానవాళిని సుసంపన్నం చేయడానికి ఎడారీకరణకు ఆనకట్ట వేయబడుతుంది. మానవ కనీస అవసరాలైన కూడు, గుడ్డ, గూడులను అందించుటలో సారవంతమైన నేలలు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయని, నేల సారాన్ని కాపాడడమంటే జీవన ప్రమాణాలను పెంచుకోవడమే అని భావిద్దాం. నాణ్యమైన మట్టి సువాసనను ఆశ్విదిస్తూ, పిడికిళ్లోకి తీసుకొని ముద్దాడుదాం.

# దోషాలను హరించే ప్రదోషవ్రతం

ప్రదోషమంటే అది ఒక కాల విశేషము. దోషాలను హరించే ప్రశస్తమైన కాలాన్ని ప్రదోషకాలం అంటారు. ప్రదోషమంటే పాప నిర్మూలన అని అర్థము. ప్రతిరోజూ సూర్యాస్తమయ సమయములో చంద్రుడి కదలికల వలన ఏర్పడునది ప్రదోషము."ప్రదోషో రజనీ ముఖం" అంటారు. అంటే ప్రదోషకాలం రాత్రికి ప్రారంభం వంటిది. ఈ సమయం లో పరమశివుడు పార్వతీదేవితో కలిసి అర్ధనారీశ్వర రూపంగా దర్శనమిస్తాడు. చంద్రుడి గతి వలన, ఏర్పడే తిథుల సంధులలో సూర్యాస్తమయము అయితే, అప్పుడు ప్రదోషము అంటారు. త్రయోదశినాడు కలిగే ప్రదోషాన్ని 'మహా ప్రదోషం' అంటారు. ప్రదోష సమయం రోజు వస్తున్న త్రయోదశి నాడు వచ్చే ప్రదోష సమయం చాలా పవిత్రమైనది. త్రయోదశి వ్రతం శివుడు ప్రధాన దేవునిగా ఆచరించే వ్రతం. త్రయోదశి నాడు చేస్తారు కనుక త్రయోదశి వ్రతం అని, శివపూజ, రాత్రి భోజనం చేయడం వల్ల ప్రదోష వ్రతం అని అంటారు. త్రయోదశి వ్రతం ఆచరించడం వల్ల మహాశివుడు ప్రసన్నం అవుతాడు. సకల సుఖాలు, సర్వ సంపదల కోసం ఈ వ్రతం చేస్తారు. ప్రదోషం అంటే దోషాలను తొలగించేది అని అర్థం.

ప్రతి రోజూ సూర్యాస్తమయ కాలంలో దాదాపు ఆరు ఘడియల అంటే రెండు గంటల 24 నిమిషాల సమయాన్ని ప్రదోష కాలంగా పరిగణిస్తారు. ప్రదోష కాలములో త్రయోదశి తిథి ఉంటే దానిని మహా ప్రదోషం అంటారు. మహా ప్రదోషం రోజున శివ భక్తులు ప్రదోష వ్రతాన్ని ఆచరిస్తారుస్కంద పురాణంలో ప్రదోష మహత్య కథ కూడా వివరింప బడింది. రెండు త్రయోదశి తిథులలో (శుక్ల పక్షము/ కృష్ణ పక్షము) ప్రదోష వ్రతాన్ని ఆచరిస్తారు. కొన్ని ప్రాంతాలలో మాత్రం కేవలం కృష్ణ పక్ష ప్రదోషం రోజును మాత్రమే పాటిస్తారు. అన్ని పూజలు, వ్రతాల వలె త్రయోదశి వ్రతాన్ని ఉదయం వేళ కాకుండా, సూర్యాస్తమయం నుండి రాత్రి రెండు ఘడియల లోపు ఈ పూజ చేస్తారు. ఏ నెలలో అయినా త్రయోదశి నాడు ఈ వ్రతం చేసుకోవచ్చు. అయితే ఇది సుదీర్ఘకాలంపాటు చేయాల్సిన వ్రతం. ప్రతినెలలో వచ్చే రెండు త్రయోదశుల్లోనూ త్రయోదశి వ్రతం చేయాలి. అలా 11 సంవత్సరాల పాటు ఆచరించాలి. ఏదయినా ఆటంకం వచ్చి మధ్యలో చేయలేకపోతే ఉద్యాపన చేసి ప్రతిమను విసర్జించవచ్చు. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు ఏకకాలంలో రెండు రూపాల్ని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతి రెండవ భాగమున పరమేశ్వర రూపంగా "అర్థనారీశ్వరుడుగా" దర్శనమిచ్చేకాలం.

ప్రదోష సమయంలో శివుడు అర్ధనారీశ్వర రూపంలో ఆనంద తాండవ నృత్యం చేస్తాడని నృత్యరత్నావళి లో చెప్పబడింది. ప్రదోష సమయంలో సమస్త దేవతలందరూ శివుడిని అర్చిస్తారని భావిస్తారు. ప్రదోష సమయంలో చేసే శివారాధన ఉత్తమమని చెప్పబడుతుంది. ఈ సమయంలో శివారాధన చేయటాన్ని సమస్త దేవతలను పూజించటంతో సమానంగా భావిస్తారు. మహాశివుడు అభిషేక ప్రియుడు కనుక మంత్రోక్తంగా పంచామృతాలతో ఆయనను అభిషేకించాలి. వీలు పడని వారు ఆలయానికి వెళ్ళి ప్రదోష సమయం లో అభిషేకం చేయించవచ్చు. ప్రదోషకాలం లో శివప్రదోష స్తోత్రాన్ని పఠించడం వలన విశేష ఫలితాలు పొందవచ్చు. ప్రదోష సమయంలో శివాలయాలలో జరిగే అభిషేకాలను దర్శించే వారికి సకల సంపదలు సిద్ధిస్తాయని భావిస్తారు. ఈ సమయంలో శివుడితో పాటు నందీశ్వరుడిని కూడా ఆరాధిస్తారు. నందీశ్వరుడు నాలుగు వేదాలు, 64 కళలను అభ్యసించిన నిష్ణాతుడైనప్పటికీ, వినయంతో వుండి, శివునికి ఏర్పడిన అనుమానాలను కూడా నివృత్తి చేస్తాడని విశ్వసిస్తారు. అందువల్ల నందీశ్వరుడిని ఆరాధించడం వలన బుద్ధికుశలత, మానసిక ఉల్లాసం లభిస్తాయి. త్రయోదశి తిథి ఆదివారం రోజు వస్తే దానిని రవి ప్రదోషం అని, సోమవారం రోజు వస్తే దానిని సోమ ప్రదోషమనీ, మంగళవారం రోజు వస్తే దానిని భౌమ ప్రదోషమని, బుధవారం రోజు వస్తే దానిని బుధ ప్రదోషమని, గురువారం రోజు వస్తే దానిని గురు ప్రదోషమని, శుక్రవారం రోజు వస్తే దానిని శుక్ర ప్రదోషమని, శనివారం రోజు వస్తే దానిని శని త్రయోదశి అనీ, శని ప్రదోషమని పిలుస్తారు.

దేవ దానవులు క్షీర సాగరాన్ని మథించినప్పుడు వెలువడిన హాలాహలం నుండి శివుడు ప్రపంచాన్ని రక్షించిన రోజుగా శనిప్రదోషం రోజును చెబుతారు. శని కర్మకారకుడు, శివుడు సంహార కారకుడు కావున శని ప్రదోష సమయాన శివారాధన చేయడం ఉత్తమంగా పరిగణిస్తారు. సోమవారం శివుడికి ప్రీతికరమైనది. కాబట్టి ఆ రోజున వచ్చే సోమ ప్రదోషమును ప్రశస్తమైనదిగా భావిస్తారు. ఈ రోజున ప్రదోష వ్రతము ఆచరించటం వలన మనసులోని మలినాలన్నీ తొలగిపోతాయి. త్రయోదశీ ప్రదోషము గురువారం వస్తే ఆ రోజును గురు త్రయోదశిగా భావిస్తారు. గురు ప్రదోష పూజ వలన విద్యాబుద్ధులు, సంపదలు కలుగుతాయని చెబుతారు. జాతకములో ఉండే గురు దోషములకు రుద్రారాధన విరుగుడుగా భావిస్తారు. ప్రదోషం రోజు ఉదయమే స్నానం చేసి తెల్లని వస్త్రాలను ధరించి, శరీరంపై విభూతిని, రుద్రాక్షమాలను కూడా ధరించటం మంచిది. ఆ రోజులో వీలైనప్పుడల్లా పంచాక్షరి మంత్రాన్ని (ఓ నమ:శివాయ) జపం చేయాలి. ప్రదోషం రోజున నిశ్శబ్దంగా ఆరాధించటాన్ని శివుడు ఇష్టపడతాడని చెబుతారు. కఠిన ఉపవాసం చేయలేనివారు పండ్లు, పాలు లాంటివి తీసుకోవచ్చు.

ఉడికించిన పదార్థాలను తీసుకోకూడదు. సాయంకాలం ప్రదోష సమయంలో స్నానమాచరించి శివ షోడశోపచార పూజ జరపాలి. ప్రదోషం రోజు ఆ పరమ శివుడికి నేతి దీపారాధన, ఆవుపాలతో అభిషేకం అభిషేకం చేయటం, బిల్వ పత్రాలు మరియు శంఖుపూలతో అర్చించటం శ్రేయస్కరం. మహా మృత్యుంజయ మంత్రాన్ని …ఓం త్రయంబకం యజామహే, సుగంధిం పుష్టి వర్ధనం, ఊర్వారుకమివ బంధనాత్, మృత్యోర్ముక్షీయ మామృతాత్….మహా మృత్యుంజయ మంత్రము పఠించాలి…. 108 సార్లు జపించి ప్రదోష కథను వినటంగానీ చదవటం గానీ చేయాలి. ఇంటిలో పూజ ముగించిన అనంతరం శివాలయాన్ని దర్శించాలి. వీలైనవారు ప్రదోష స్తోత్రం, శివ స్తోత్రములను కూడా పఠించాలి.

# సత్యాహింసల మార్గదర్శి

వేద యుగంలో పెరిగిన జీవహింస, ఖర్చుతో కూడిన యజ్ఞ యాగాలు, క్రతువులు, సమాజంలో పేరుకు పోయిన వర్ణ వివక్ష, మత వైషమ్యాలు, ఆర్థిక అసమానతలు ఆలోచనా పరులైన కొద్దిమందిలో జిజ్ఞాసను రేకెత్తించాయి. వీటిని అధిగమించడానికి అజీవకులు, చార్వాకులు, జైన, బౌద్ధ మత కర్తలైన… మహావీరుడు, బుద్ధుడు వంటివారు క్రీ.పూ 6వ శతాబ్దంలో భావవికాసానికి నాంది పలికారు. జైన మతాన్ని అనుసరించేవారు జైనులు. జినులు అంటే కోరికలను జయించి వారు అని అర్థం. జైన మతాన్ని వృషభ నాథుడు స్థాపించగా, ఇది 'జిన' (విజేత) అనే పదం నుంచి వచ్చింది. జైన మత గురువులను తీర్థంకరులని పిలుస్తారు. తీర్థంకరులంటే పూర్ణ పురుషులు. జీవన ప్రవాహాన్ని దాటడానికి వారధి నిర్మించినవారు. జైనమతంలో తొలి తీర్థంకరుడు వృషభ నాథుడు కాగా, ఆయన గురించి ఋగ్వేదంలో పేర్కొన బడింది. అంతే కాదు విష్ణు పురాణం, భాగవత పురాణంలో నారాయణావతారంగా కీర్తించ బడ్డాడు. దీనిని బట్టి జైన మతం ఋగ్వేద మతం అంతటి ప్రాచీనమైంది. ఇక, చిట్ట చివరి ఇరవై నాలుగో తీర్థంకరుడు వర్ధమాన మహావీరుడని జైనుల విశ్వాసం. బీహార్ లో వైశాలికి సమీపములో కుంద గ్రామంలో క్రీ.పూ. 599 లో (అధిక సంఖ్యాకుల విశ్వాసం) క్షత్రియ కుటుంబములో సిద్దార్ధ మహారాజుకు, రాణి త్రిషలకు జన్మించిన మహావీరుడికి తల్లి దండ్రులు పెట్టిన పేరు వర్ధ మానుడు. కొందరు జైనులు మాత్రం మహావీరుడు క్రీస్తు పూర్వం 599లో జన్మించాడని నమ్ముతుండగా, మరి కొందరు క్రీస్తు పూర్వం 615లో జన్మించాడని భావిస్తున్నారు. అయితే ఇందులో దేనికీ స్పష్టమైన ఆధారాలు లేవు.

హిందూ క్యాలెండర్ ప్రకారం చైత్ర మాసం 13వ రోజున అంటే చైత్ర శుక్ల త్రయోదశి రోజున మహావీరుడు జన్మించారు. అల్లారు ముద్దుగా పెరిగిన మహావీరుడు తల్లి దండ్రులు 28 వ ఏట మరణిం చారు. యశోధరను వివాహమాడి, ఓ కుమార్తెకు జన్మనిచ్చిన తరువాత తన రాజ్యాన్ని 30 సంవత్సరాల పాటు పరిపాలించిన మహావీరుడు అకస్మాత్తుగా తన సింహాసనాన్ని, కుటుంబాన్ని విడిచి పెట్టి సత్యాన్వేషణ కోసం స్వయం గా బయలు దేరాడు. తన 30వ ఏట గృహస్థాన్ని త్యజించి, ఆరు సంవత్సరాలు మక్కలి గోశాలుని శిష్యునిగా ఉన్నాడు. 36 వ ఏట సన్యాసాన్ని స్వీకరించి, వర్ధమాను డు ఆ తరువాత రిజుపాలిక నదీ తీరంలోని జృంబిక గ్రామం దగ్గర కఠోర తపస్సు చేశాడు. తన 43వ ఏట సాలవృక్షం కింద వైశాఖ మాసం పదమూడో రోజున జృంభిక గ్రామంలో జ్ఞానోదయం కలిగింది. తద్వారా తపోసిద్దిని పొందాడు. తదనంతరం… వర్ధమానుడు అంగ, మిథిల, కోసల, మగధదేశాలలో తన తత్వాన్ని ప్రచారం చేశాడు. అప్పటి కే జైన మతానికి 23 మంది తీర్థంకరులుగా ఉన్నప్పటికీ మహా వీరుడు బాధ్యతలు చేపట్టిన తర్వాతే ఆ మతానికి సంబంధిం చిన వివరాలు వెలుగు చూశాయి. 32ఏళ్ళ పాటు అహింసా ధర్మము తో ప్రచారం జరిపిన మహావీరుడు తన 72వ ఏట క్రీ.పూ.527లో పావాపురిలో దేహాన్ని త్యజించాడు. మహావీరుని బోధనలు: 1. వైదిక కర్మలు చేయడం, దేవుణ్ని వేడు కోవడం వల్ల మనిషికి ఉపయోగం లేదు. 2. చెడు చేయకుండా మంచి జీవితాన్ని గడపడమే మోక్ష మార్గం. 3. జైనమత ప్రకారం 'ఆత్మ' ప్రాణులకే కాదు, ప్రతి వస్తువులోను ఉంటుంది. దేవుడితో నిమిత్తం లేదు. 4. సమ్యక్ దర్శనం, సమ్యక్ జ్ఞానం, సమ్యక్ చరిత్ర- మోక్ష మార్గాలు. వీటిని 'త్రిరత్నాలు' అంటారు. (సరైన విశ్వాసం, సరైన జ్ఞానం, సరైన నడవడి) 5. పార్శ్వ నాథుడు ప్రతిపాదించిన సత్య, అహింస, అపరిగ్రహ, అనస్తేయ అనే నాలుగు మూల సూత్రాలకు మహావీరుడు బ్రహ్మచర్య సూత్రాన్ని అదనంగా జోడించాడు. వీటిని 'పంచానువ్రత' అని పిలుస్తారు. పార్శ్వనాథుడు శ్వేతాంబర వాదాన్ని, మహావీరుడు దిగంబర వాదాన్ని సమర్థించారు. మహావీరుని అనుచరులను నిగ్రంథులు అంటారు (బంధాల నుంచి విముక్తి పొందిన వారు). జైనులు పూజించే స్త్రీ దేవతను 'విద్యాదేవి' అని పిలుస్తారు. జైన మతంలో సల్లేఖనం (శరీరాన్ని క్షీణించుకొని మరణించడం) ద్వారా పరమపదం చేరుకోవడం ఆచారం. చంద్రగుప్త మౌర్యుడు సల్లేఖనం ద్వారా పరమపదించాడు. భారతీయ వాస్తు – శిల్ప కళాభివృద్ధికి జైనమతం గొప్ప సేవ చేసింది. మహావీరుడు సాధారణంగా కూర్చొని లేదా నిలబడి ధ్యాన భంగిమలో, అతని క్రింద ఉన్న సింహం చిహ్నంగా చిత్రీకరించ బడింది. ఉత్తర భారతదేశం లోని మధురలోని పురావస్తు ప్రాంతాల నుండి అతని మొట్టమొదటి విగ్రహాన్ని క్రీ.పూ 1వ శతాబ్దం నుండి క్రీ. శ. 2వ శతాబ్దంకి చెందినది. అయన పుట్టిన రోజును మహావీర్ జయంతిగా జరుపు కుంటారు. ఆయన మోక్షంను జైనులు దీపావళిగా గుర్తించారు. చిన్న వయసులోనే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు సత్యం, అహింస, ప్రేమ మార్గాన్ని చూపించిన మహావీరుని జయంతి సందర్భంగా జైన మతానికి చెందిన వారు వివిధ కార్యకలాపాల్లో పాల్గొంటారు. మహావీరుని ఊరేగింపు కూడా నిర్వహిస్తారు. దీని ద్వారా మహావీరుని సందేశాన్ని తెలియ జేయడానికి ప్రయత్నిస్తారు.

# సలహాదారుల రాజీనామాలేనా

విజయవాడ, ఏప్రిల్ 20, ఏపీలో సలహాదారులకు కూడా కోడ్ వర్తిస్తుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. ప్రభుత్వ జీతభత్యాలు పొందుతున్న 40 మందికి ఎన్నికల నియమావళి వర్తిస్తుందని ఈసీ వివరించింది. ఈ మేరకు ఈసీ నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. నిర్దేశించిన విధులకు బదులుగా రాజకీయ జోక్యం చేసుకుంటున్నట్టు ప్రభుత్వ సలహాదారులపై ఈసీకి ఫిర్యాదులు అందాయి. ప్రతిపక్షాలను విమర్శిస్తూ మీడియా సమావేశాలు నిర్వహిస్తున్నట్టు ఆ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కేంద్ర ఎన్నికల సంఘం... కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. మామూలుగా అయితే ఈ ఉత్తర్వులు పెద్ద సమస్య అయ్యేది కాదు కానీ.. వైసీపీలో, ప్రభుత్వంలో కీలకంగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి కూడా సలహాదారే. ఆయన రాజీనామా చేస్తే రాజకీయాలు చేయలేరు. కానీ రాజీనామా చేస్తే.. ఆయనకు ప్రభుత్వంలో పట్టు పోతుంది. ఆయన మాట వినరు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రభుత్వ సలహాదారు రాజకీయ వ్యవహారాలు మాట్లాడేందుకు వీలు లేకుండా ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులను జీతాలుగా తీసుకుంటూ కొందరు ప్రభుత్వ సలహాదారులు రాజకీయ సభలు, సమావేశాలకు హాజరు కావడమే కాకుండా ఒక పార్టీ తరపున వకాల్తా పుచ్చుకుని మాట్లాడడాన్ని సవాల్ చేస్తూ ప్రతిపక్ష కూటమి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదును పరిశీలించిన ఎన్నికల కమిషనర్ ఎన్నికల నిబంధలన మేరకు ప్రభుత్వ సొమ్మును జీతాలుగా తీసుకొంటూ సలహాదారులుగా వ్యహరిస్తున్న వారు రాజకీయాలను మాట్లాడేందుకు వీల్లేదని ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉన్న సలహాదారులు కానీ, నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న నాయకులు కానీ మాట్లాడేందుకు అవకాశం లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఎవరు ఎలాంటి విమర్శలు చేసినా వాటిని తిప్పి కొట్టేందుకు సజ్జల రామకృష్ణారెడ్డి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు. సీఎం సూచన, సలహా మేరకు ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఉంటారు. సీఎం జగన్ ఎప్పుడూ మీడియా ముందుకు రారు. ఆయన బదులు ప్రభుత్వ ముఖ్య సలహాదారే మాట్లాడుతూ ఉంటారు. ముఖ్యమంత్రి ఏమి చెప్పాలనుకుంటున్నారో, ఏ విషయంపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నారో ఆ విషయాలను మీడియా ద్వారా నేరుగా సజ్జల రామకృష్ణారెడ్డి వివరించే వారు. ఎన్నికల కమిషన్ నిబంధనలతో ప్రతిపక్షాలను విమర్శించే అవకాశం సజ్జల రామకృష్ణారెడ్డికి లేకుండా పోయింది. ఇప్పుడు ఆయన మాట్లాడాలంటే రాజీనామా చేయాల్సి ఉంది. మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ తన పదవికి రాజీనామా చేశారు. ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసేందుకు వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. అదే బాటలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కూడా రాజీనామా రాజకీయం చేస్తారని నఅనుకుంటున్నారు. పార్టీలోనే కాదు ప్రభుత్వంలోనూ సజ్జల రామకృష్ణారెడ్డి అత్యంత కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయననుషాడో సీఎం అని విపక్షాలు విమర్శిస్తూ ఉంటాయి. ప్రస్తుతం సీఎం జగన్ బస్సు యాత్రలో ఉంటే.. వ్యవహారాలన్నీ ఆయనే చక్క బెడుతున్నారని చెబుతున్నారు. సీఎం జగన్ పై జరిగిన రాయి దాడి కేసులో రాజకీయ వ్యూహాలు ఆయన చేస్తున్నారు. ఆయన ముఖ్య సలహాదారుగా ఉండబట్టే.. ప్రభుత్వంలోని కీలక విభాగాల అధికారులు ఆయన ఆదేశాలను పాటిస్తున్నారని చెబుతన్నారు. ఇలాంటి సమయంలో ఆయన తన పదవికి రాజీనామా చేస్తే.. అధికార యంత్రాంగంపై గ్రిప్ పోతుందన్న ఆందోళనలో వైసీపీ ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. చిట్ చాట్ ద్వారా మీడియాతో మాట్లాడి.. సలహాదారుగా మాత్రం కొనసాగాలని సజ్జల రామకృష్ణారెడ్డి అనుకుంటున్నారు. తాను చేసే రాజకీయం అంతా తెర వెనుకే ఉంటుంది కాబట్టి తెర ముందుకు రావాల్సిన అవసరం లేదనుకుంటున్నారు. రాజీనామా చేసినా తెర వెనుక రాజకీయం.. కొన్ని ప్రెస్మీట్లు తప్ప చేసేదేమీ ఉండదని చెబుతున్నారు. అందుకే సలహాదారుగా కొనసాగుతూ.. మీడియాకు దూరంగా ఉండాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది.

అయితే ఆయన వ్యవహారాలపై ప్రతిపక్షాలు మరోసారి ఫిర్యాదు చేసే అవకాశం ఉంది.

# చింతమనేనికి చింత తప్పదా...

ఏలూరు, ఏప్రిల్ 20 ఏపీలో కూటమి రాజకీయం కాకరేపుతోంది. సీట్ల సర్దుబాటులో ఒకటి రెండు మార్పులు ఉంటాయనే ప్రచారం అగ్గి రాజేస్తోంది. ముఖ్యంగా టీడీపీ ఫైర్‌బ్రాండ్ నేత సీటు కిందకు నీళ్లు వచ్చేలా పరిస్థితి కనిపిస్తుండటం.. పొలిటికల్ హైటెన్షన్‌గా మారింది.

బీజేపీలోని కీలక నేత కోసం ఆ పార్టీ హైకమాండ్ ఏలూరు జిల్లాలో ఓ సీటు కేటాయించాల్సిందిగా టీడీపీ అధినేత చంద్రబాబుపై ఒత్తిడి తెస్తోందట. మరి బీజేపీ పెద్దల ఒత్తిడికి చంద్రబాబు తలొగ్గుతారా? తన మాటే శాసనంగా భావించే నేతను సైడ్ చేస్తారా? ఇంతకీ బీజేపీ అడుగుతున్న నియోజకవర్గమేది? సీటు త్యాగం చేయాల్సిన నేత ఎవరు?ఏపీలో ఎన్‌డీఏ కూటమి సీట్లలో మళ్లీ మార్పులు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం హీట్‌పుట్టిస్తోంది. సీట్లు సర్దుబాటు.. అభ్యర్థుల ప్రకటన పూర్తయిన తర్వాత వచ్చిన కొన్ని అభ్యంతరాలపై ఇప్పటికే మూడు పార్టీల మధ్య చర్చలు జరిగాయి. ఒకటి రెండు చోట్ల మార్పులు ఉండే అవకాశం ఉందని ప్రధాన పార్టీల నేతల నుంచి క్యాడర్‌కు సంకేతాలు అందాయి. కానీ, ఇప్పుడు అనూహ్యంగా ఏలూరు జిల్లా దెందులూరు సీటులోనూ మార్పు జరగనుందనే ప్రచారం కలకలం రేపుతోంది. ముఖ్యంగా ఆ నియోజకవర్గం నుంచి టీడీపీ ఫైర్‌బ్రాండ్ చింతమనేని ప్రభాకర్ పోటీ చేస్తుండటం, రాష్ట్రవ్యాప్తంగా ఆ నియోజకవర్గంపై ఫోకస్ ఉండటంతో ఏం జరుగుతుందనే ఉత్కంఠ ఎక్కువవుతోంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీలో చింతమనేని కీలక నేత. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన చింతమనేని టీడీపీలో దూకుడుగా వ్యవహరిస్తుంటారు. ఆయన వ్యవహారశైలితో ఎన్నో వివాదాలకు కేంద్ర బిందువుగా మారారు. కానీ, అవే వివాదాలు ఆయనకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చాయి. గత ఎన్నికల్లో తొలిసారి ఓడిన చింతమనేని.. ఈ ఎన్నికల్లో మళ్లీ పోటీకి సిద్ధమయ్యారు. తొలి జాబితాలోనే ఆయన టికెట్‌ను కన్ఫార్మ్ చేసింది టీడీపీ.. ఐతే ఇప్పుడు ఆ సీటు నుంచి బీజేపీ నేత గారపాటి సీతారామాంజనేయ చౌదరి అలియాస్ తపనా చౌదరిని బరిలోకి దింపాలని కమలం పెద్దలు ప్రతిపాదిస్తున్నట్లు తెలుస్తోంది. సంఘ్ పరివార్ నేపథ్యం ఉన్న తపనా చౌదరి ఏలూరు పార్లమెంట్ టికెట్ ఆశించారు. ఐతే జిల్లాలో నరసాపురం పార్లమెంట్‌ను బీజేపీకి కేటాయించింది టీడీపీ. దీంతో తపన చౌదరికి అవకాశం లేకపోయింది.

ఐతే బీజేపీ టికెట్లు పొందిన వారిలో సంఘ్ నేపథ్యం ఉన్నవారు తక్కువగా ఉన్నారనే అభిప్రాయంతోపాటు వలస నేతలకు టికెట్లు ఎక్కువ ఇచ్చారనే ప్రచారం నేపథ్యంలో.. ఆ అపవాదను తొలగించుకోడానికి దెందులూరును తీసుకుని తపన చౌదరిని పోటీకి పెట్టాలని భావిస్తోంది బీజేపీ.ఇప్పటికే ఈ ప్రతిపాదనను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. దెందులూరును బీజేపీకి కేటాయిస్తే.. దానికి ప్రతిగా తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తిని టీడీపీకి వదిలేస్తామని బీజేపీ పెద్దలు ఆఫర్ చేసినట్లు చెబుతున్నారు. ఈ ప్రతిపాదనపై టీడీపీ తర్జనభర్జన పడుతున్నట్లు చెబుతున్నారు. అనపర్తిలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నుంచి తీవ్ర ఒత్తిడి ఉండటం.. ఆయన ఎలాగైనా పోటీ చేస్తానని చెబుతుండటం వల్ల టీడీపీ అధిష్టానం ఆలోచనలో పడినట్లు చెబుతున్నారు. ముఖ్యంగా నల్లమిల్లి పోటీలో ఉంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి అనుకూలంగా ఉంటుందని, ఆయన తిరుగుబాటు చేస్తే ఫలితం తేడాగా ఉంటుందనే ఆందోళన రెండు పార్టీల్లో కనిపిస్తోంది. దీంతో దెందులూరు సీటు విషయమై చింతమనేనితో మాట్లాడాలని పార్టీ నేతలను చంద్రబాబు పంపినట్లు చెబుతున్నారు.వివాదాస్పద వ్యాఖ్యలు, దూకుడు స్వభావంతో టీడీపీలో ఫైర్‌బ్రాండ్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు చింతమనేని.. ఆయన తీరుతో కొన్నిసార్లు టీడీపీ చిక్కుల్లో పడింది. కానీ, కొన్నిసార్లు అదే పార్టీకి అడ్వాంటేజ్ అయిందనే వాదన కూడా ఉంది. దీంతో పోటీ నుంచి తప్పించడం టీడీపీకి అంత ఈజీ కాదనే ప్రచారం ఉంది. పార్టీ ప్రతిపాదనను చింతమనేని అంగీకరించే పరిస్థితి ఉందా? అన్న సందేహాలు ఎక్కువున్నాయి. ఐతే ఇదే సమయంలో దెందులూరును బీజేపీకి కేటాయించే విషయంలో టీడీపీలో కొన్ని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికే ఏలూరు పార్లమెంట్ పరిధిలో మూడు సీట్లను బీజేపీ, జనసేనకు కేటాయించారు. ఇక నాలుగో సీటు ఇవ్వడం అసాధ్యమన్న వాదన వినిపిస్తోంది. తపన చౌదరిని పోటీకి పెట్టాలంటే కైకలూరు నుంచి బరిలోకి దింపాలని బీజేపీకి సూచిస్తున్నారు టీడీపీ నేతలు. కైకలూరులో బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌కు 76 ఏళ్లు కావడం వల్ల ఆయనను తప్పించి తపనా చౌదరికి టికెట్ ఇస్తే.. ఈ సమస్య అధిగమించొచ్చని సలహా ఇస్తున్నట్లు చెబుతున్నారు. మొత్తానికి దెందులూరుపై గాలం వేయాలని బీజేపీ చూస్తుందనే ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీస్తోంది. దీనిపై రెండు పార్టీల నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన లేనప్పటికీ.. రాజకీయ పరిణామాలు పరిశీలిస్తే ఏమైనా జరగొచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది

# నలుగురు అభ్యర్థుల మార్పు..?

విజయవాడ, ఏప్రిల్ 20 తెలుగుదేశం పార్టీ నలుగురు అభ్యర్థులను మార్చాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు ఇప్పటికే ఖరారు చేసిన అభ్యర్థులకు సమాచారం ఇచ్చినట్లుగాచెబుతున్నారు. నరసాపురం సిట్టింగ్ ఎంపీ అయిన కనుమూరు రఘురామకృష్ణరాజు ఉండి అసెంబ్లీ నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దింపడం దాదాపు ఖాయమే. ఆయన నర్సాపురం ఎంపీ సీటు నుంచి పోటీ చేయాలనుకున్నారు. కానీ కూటమి సీట్ల పంపకాల్లో భాగంగా.. ఎంపీ స్థానం బీజేపీకి వెళ్లింది. బీజేపీలో ఆయనకు టిక్కెట్ లభించలేదు. దీంతో ఆయన టీడీపీలో చేరారు. ఉండి సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజును ఉండి అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించిన టీడీపీ.. రఘురామ కోసం ఆయనకు నచ్చజెప్పి పోటీ నుంచి తప్పించింది. ఆయనకు పార్టీ పదవి ఇచ్చి బుజ్జగిస్తోంది. మరోవైపు అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గ అభ్యర్థిని కూడా మార్చింది. మొదట పైలా ప్రసాదరావుకు టికెట్ కేటాయించింది. కానీ.. సర్వేలో ఆయన వెనకబడ్డారని తెలియడంతో.. ఆ టికెట్ ను మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తికి కేటాయించింది. బండారు సత్యనారాయణ మూర్తిని ప్రచారం చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. బండారు సత్యనారాయణమూర్తి పెందుర్తి మాజీ ఎమ్మెల్యే. అక్కడ్నుంచే పోటీ చేయాలనుకున్నారు. కానీ ఆ సీటు జనసేనకు కేటాయించారు. దీంతో ఆయన అసంతృప్తికి గురయ్యారు. అనూహ్యంగా ఇప్పుడు మాడుగుల సీటు లభించింది. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర లోనూ అభ్యర్థిని మార్చాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి వర్గం.. ప్రస్తుత అభ్యర్థి అయిన అనిల్ కుమార్ ను మార్చాలని డిమాండ్ చేస్తుంది. దాంతో ఆ టికెట్ ను దళిత విభాగ రాష్ట్ర అధ్యక్షుడైన ఎంఎస్ రాజును బరిలోకి నిలపాలనుకుంటున్నారు. ఎంఎస్ రాజుకు బాపట్ల ఎంపీ టిక్కెట్ ఇవ్వాలనుకున్నారు. కానీ చివరి క్షణంలో ఆ టిక్కెట్ ను మాజీ పోలీస్ అధికారి అయిన కృష్ణ ప్రసాద్ కు ఇవ్వాల్సి వచ్చింది. ఇప్పుడు ఎంఎస్ రాజు సొంత జిల్లా అయిన అనంతపురం నుంచే సీటు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె అభ్యర్థి జయచంద్రారెడ్డిని కూడా టీడీపీ మార్చే యోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రచారంలో వెనుకబడటంతో పాటు.. ప్రత్యర్థితో వ్యాపార లావాదేవీలున్నాయన్న ప్రచారం జరుగుతోంది. ఈ కారణాలతోనే జయచంద్రారెడ్డికి ప్రత్యామ్నాయంగా మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మాలపాటి రమేశ్ భార్య సరళారెడ్డి లేదా మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, కొండా నరేంద్ర పేర్లు పరిశీలిస్తున్నారు. ఈ మార్పులపై టీడీపీ ఏ క్షణమైనా ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# బొత్సకు తప్పని గట్టిపోటీ

విజయనగరం, ఏప్రిల్ 20 మంత్రి బొత్స సత్యనారాయణకు సొంత నియోజకవర్గంలో ఎదురుగాలి వీస్తున్నది. వైసీపీ సీనియర్ నాయకుడైన బొత్స ఇదే చీపురుపల్లి నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకూ మూడు సార్లు విజయం సాధించారు. 2004లో ఒకసారి, 2009 ఒకసారి ఆయన చీపురుపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే రాష్ట్ర విభజన తరువాత జరిగిన ఎన్నికలలో ఆయన పరాజయం పాలయ్యారు. ఆ తరువాత వైసీపీలో చేరిన బొత్స 2019 ఎన్నికలలో విజయం సాధించి జగన్ కేబినెట్ లో మంత్రి అయ్యారు.

ఇప్పుడు మళ్లీ అదే నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. చీపురుపల్లిలో బొత్స పరాజయం లక్ష్యంగా తెలుగుదేశం వ్యూహాత్మకంగా ఆలోచించింది. బొత్సకు దీటైన ప్రత్యర్థి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అని భావించి ఆయనను అక్కడ నుంచి పోటీలోకి దింపాలని భావించింది. గంటా ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఏ నియోజకవర్గం నుంచైనా విజయం సాధిస్తారని ప్రతీతి. అయితే చీపురుపల్లి నుంచి బరిలోకి దిగడానికి విముఖత చూపిన గంటా తాను ప్రాతినిథ్యం వహిస్తున్న భీమిలి నుంచే పోటీ చేయడానికి ఇష్టపడ్డారు. బొత్సాపై పోటీకి గంటా నిరాకరించడం తెలుగుదేశం పార్టీకి ప్రతికూల సంకేతాలు పంపిందని అప్పట్లో పరిశీలకులు విశ్లేషించారు. అయితే చీపురుపల్లిలో తెలుగుదేశం కష్టాలు అక్కడితో తీరిపోలేదు. గంటా పోటీకి నిరాకరించడంతో తెలుగుదేశం అధినేత చివరి నిముషంలో చీపురుపల్లి నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా కళా వెంకటరావును నిలిపారు. అయితే ఆ ఎంపిక పార్టీలో సీనియర్ నాయకుడికి టికెట్ నిరాకరించకుండా అకామిడేట్ చేసినట్లుగానే కనిపించింది. దీంతో చీపురుపల్లిలో తెలుగుదేశం క్యాడర్ కూడా నిరుత్సాహపడింది. అక్కడ నాగార్జున గత కొంత కాలంగా పని చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో మంచి పట్టు సాధించారు. అయితే చంద్రబాబు రాజాం నుంచి తీసుకువచ్చి కళా వెంటకరావుకు పార్టీ టికెట్ ఇవ్వడంతో ఆయన ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పరిస్థితులన్నీ చీపురుపల్లిలో గంటా గెలుపు నల్లేరు మీద బండికగా మార్చేశాయని అప్పట్లో పరిశీలకులు సైతం విశ్లేషించారు. అయితే అనూహ్యంగా చీపురుపల్లిలో పరిస్థితి రోజురోజుకూ మారిపోతోంది. తీవ్ర మైన ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా నియోజకవర్గంలో బొత్సకు ఎదురు గాలి వీస్తున్నది. నియోజకవర్గంలో అత్యంత కీలకమైన మెరకమూడిదాం మండలంలో తెలుగుదేశం పార్టీకి గట్టి మద్దతు లభించింది. అక్కడ కళా వెంకట్ రావు సమక్షంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి చేరికలు జరిగాయి. అలాగే నియోజకవర్గంలోని పలు ఇతర మండలాల్లో కూడా తెలుగుదేశం పార్టీలోకి చేరికలు పెరిగాయి. ఈ పరిస్థితులను చూస్తుంటే బొత్సకు చీపురుపల్లిలో విజయం అంత వీజీ కాదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# పూతలపట్టులో డాక్టర్ల పట్టు

తిరుపతి, ఏప్రిల్ 20 పూతలపట్టు... చిత్తూరు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి కొలువైన నియోజకవర్గం. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం కూడా. అక్కడ ఆధిపత్యం కోసం వైఎస్ఆర్‌సీపీ ఆరాటపడుతుంటే... ఉనికి కోసం టీడీపీ పోరాడుతోంది. ఈ రెండు పార్టీల నుంచి డాక్టర్లనే అభ్యర్థులుగా ఎన్నికల బరిలో దింపారు. అందులో ఒకరు... రోగుల నాడిని పరీక్షించే డాక్టర్. మరొకరు... ప్రజల పల్స్ తెలిసిన పీహెచ్‌డీ డాక్టర్. వీరిద్దరిలో గెలుపు ఎవరిది అన్నది ఆసక్తికరంగా మారింది. రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన తర్వాత పూతలపట్టు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం ఏర్పడింది. పూతలపట్టు నియోజకవర్గం ఏర్పడ్డాక ఇప్పుడు జరుగుతున్నవి నాలుగో ఎన్నికలు. ఈ నాలుగు ఎన్నికల్లోనూ డాక్టర్లకే పట్టంకట్టారు పూతలపట్టు ఓటర్లు. దీంతో... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, టీడీపీ కూడా ఈసారి.. డాక్టర్లనే బరిలోకి దింపాయి. వైఎస్ఆర్‌సీపీ నుంచి డాక్టర్ సునీల్ కుమార్ బరిలో ఉన్నారు. ఆయన వృత్తి రీత్యా వైద్యుడు. రోగులు నాడి పట్టి... వైద్యం చేస్తాడు. ఇక... టీడీపీ నుంచి పోటీ చేస్తున్న డాక్టర్ కలికిరి మురళీమోహన్... వృత్తి రిత్యా జర్నలిస్టు. ఆయన పీహెచ్‌డీ చేసి డాక్టర్ పట్టా పొందారు. ప్రజల నాడి, ప్రజా సమస్యలపై బాగా తెలిసిన వ్యక్తి. ఈ ఎన్నికల్లో ఈ ఇద్దరు డాక్టర్ల మధ్యే సమరం జరుగుతోంది. పూతలపట్టు నియోజకవర్గం ఏర్పడ్డాక 2009లో మొదటి ఎన్నికలు జరిగాయి. అప్పుడు... కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పి.రవి గెలిచారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన 2014 ఎన్నికల్లో డాక్టర్.సునీల్ కుమార్.. వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అయితే... ఆయనపై పలు ఆరోపణలు రావడంతో.. వైసీపీ కేడర్ నుంచి సహకారం లభించలేదు. దీంతో... 2019 ఎన్నికల్లో డాక్టర్.సునీల్ కుమార్‌ను పక్కన పెట్టి... ఎంఎస్ బాబుకు అవకాశం ఇచ్చింది వైసీపీ. ఆ ఎన్నికల్లో ఎంఎస్ బాబును గెలిపించి వైసీపీకి మరోసారి అవకాశం ఇచ్చారు పూతలపట్టు ప్రజలు. ఈసారి... పాత ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్‌కు అవకాశం ఇచ్చింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కాంగ్రెస్ పార్టీలో చేరి... ఎన్నికల బరిలో దిగారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మూడు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలతో పోలిస్తే... పూతలపట్టులోనే ఓటర్ల సంఖ్య ఎక్కువ. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో లక్షా 99వేల 405 మంది ఓటర్లు ఉన్నారు. సత్యవేడు నియోజకవర్గంలో 2లక్షల 2వేల 771 మంది ఓటర్లు ఉన్నారు. పూతలపట్టులో ఐదు మండలాలు ఉన్నాయి. 2లక్షల 15వేల 183 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది దళిత ఓటర్లే. 50 నుంచి 55 శాతం దళిత ఓటర్లు ఉంటారు. వీరిలో కూడా... అరవ మాల సామాజిక వర్గానికి చెందిన వారిదే కీలకపాత్ర. వారి సంఖ్య 30 నుంచి 35 శాతం ఉంటుందని అంచనా. పది నుంచి 15 శాతం తెలుగు మాల సామాజిక వర్గం ఓటర్లు ఉంటారు. వీరే నియోజకవర్గంలో అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేస్తారు2004 ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన లలిత కుమారి.. 2009 ఎన్నికల్లో పూతలపట్టు నుంచి పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రవికుమార్‌పై 950 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రవికుమార్‌కు 64,484 ఓట్లు వచ్చాయి. ఇక... 2014 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీల్ కుమార్‌కు 83,200 రాగా... లలిత కుమారి 902 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి ఎంఎస్ బాబు గెలిచారు. ఆయనకు లక్షా 3వేల 265 ఓట్లు రాగా... టీడీపీ అభ్యర్థి లలిత కుమారికి 74,102 ఓట్లు మాత్రమే వచ్చాయి.రాష్ట్ర విభజన ముందు జరిగిన చివరి ఎన్నికల్లో పూతలపట్టు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. విభజన తర్వాత జరిగిన 2014, 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ జెండానే ఎగిరింది. గత మూడు ఎన్నికల్లోనూ... టీడీపీ పార్టీ ప్రతిపక్ష పాత్రకే పరిమితమైంది. నాలుగోసారి అయిన టీడీపీ విజయం సాధిస్తుందా... లేక గత ఫలితాలే రిపీటై వైఆర్‌ఎస్‌సీపీకే మళ్లీ అధికారం లభిస్తుందా.. అన్నది అక్కడి ప్రజలే నిర్ణయించాలి.

# ఆమంచి ఎఫెక్ట్....ఎంతవరుకో..

ఒంగోలు, ఏప్రిల్ 20,ఈ ఎన్నికల్లో ఆమంచి సోదరుల ఎఫెక్ట్ బాగానే పడనుంది. ముఖ్యంగా చీరాల నియోజకవర్గంలో ఆమంచి కృష్ణమోహన్ పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన కాంగ్రెస్ నుంచి పోటీ చేసే అవకాశాలున్నాయి. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలను కలసిన ఆమంచి షర్మిలతో రాజకీయ అంశాలపై చర్చించి వచ్చారు. ఆమంచి కృష్ణమోహన్ రానున్న ఎన్నికల్లో చీరాల నుంచి పోటీ చేయడానికి రెడీ అయిపోయారు. వైసీపీ నుంచి టిక్కెట్ ను ఆశించిన ఆయనకు పార్టీ అధినాయకత్వం హ్యాండ్ ఇవ్వడంతో అదే హ్యాండ్ గుర్తుపై పోటీ చేసి వైసీపీకి ఝలక్ ఇవ్వడానికి ఆమంచి కృష్ణమోహన్ సిద్ధమయ్యారు.,బలమైన నేత కావడంతో... ఆమంచి కృష్ణమోహన్ బలమైన సామాజికవర్గం నేతగా చీరాల నియోజకవర్గంలో గుర్తింపు పొందారు. రెండుసార్లు గెలిచారు. ఒకసారి కాంగ్రెస్ మరోసారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఆయన విజయం సాధించారు. 2014లో గెలిచిన తర్వాత ఆయన టీడీపీకి చేరువయ్యారు. అయితే మళ్లీ 2019 ఎన్నికలకు వచ్చేసరికి ఆయన వైసీపీ పంచన చేరిపోయారు. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసి ఇక్కడి నుంచి ఓటమి పాలయ్యారు. ఈసారి టిక్కెట్ రాకపోవడంతో పాటు పర్చూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నియమించారు. కొంతకాలం అక్కడ పనిచేసి తనకు చీరాల సీటును ఇవ్వాలని ఆయన అధినాయకత్వాన్ని కోరారు. కానీ వైసీపీ హైకమాండ్ ఇవ్వకపోవడంతో ఆయన వైసీపీకి రాజీనామా చేశారు.చీరాల నియోజకవర్గంలో ఆయన వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేశ్ ను ఓడించే లక్ష్యంతో ఆయన పోటీకి దిగుతున్నారు. ఇక్కడ టీడీపీ అభ్యర్థి బలహీనంగా ఉండటంతో తనకు కలసి వస్తుందన్న నమ్మకంతో ఆమంచి కృష్ణమోహన్ ఉన్నారు. తనకు పట్టున్న నియోజకవర్గంలో తనను కాదని కరణం కుటుంబానికి టిక్కెట్ ఇవ్వడాన్ని ఆమంచి కృష్ణమోహన్ జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే ఆయన తొలుత స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని భావించినా కాంగ్రెస్ లో చేరి పోటీ చేయాలని కొందరు చేసిన సూచనతో ఆయన పార్టీ చీఫ్ వైఎస్ షర్మిలను కలసి చర్చించారు. అంతా ఒకే అయితే ఆయన చీరాల ఎన్నికల బరిలోకి దిగే అవకాశాలున్నాయి. అదే జరిగితే ఆమంచి కృష్ణమోహన్ కారణంగా వైసీపీ అభ్యర్థికి నష్టం వాటిల్లే అవకాశముందని అంటున్నారు. మరోవైపు ఆమంచి కారణంగా ఒక సామాజికవర్గం ఓట్లు చీలిపోతే అది టీడీపీకి కూడా నష?టమేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి ఇక్కడ కరణం బలరామకృష్ణమూర్తి గెలిచి తర్వాత వైసీపీలో చేరిపోయారు. ఆమంచి కృష్ణమోహన్ సోదరుడు ఆమంచి సాములు కూడా వైసీపీ నుంచి జనసేనలో చేరి గిద్దలూరు టిక్కెట్ ను ఆశించారు. అక్కడ సీటు దక్కకపోవడంతో గిద్దలూరు నుంచి పోటీ చేయాలని ఆమంచి సాములు ప్రయత్నిస్తున్నారు. దీంతో ఆమంచి బ్రదర్స్ పోటీ కారణంగా చీరాలలో వైసీపీకి, గిద్దలూరులో టీడీపీకి నష్టం వాటిల్లే అవకాశముందని చెబుతున్నారు. మరి ఆమంచి సోదరుల ఎఫెక్ట్ ఎవరిపై పడుతుందన్నది మాత్రం ఎన్నికల ఫలితాల తర్వాత మాత్రమే తెలియనుంది.

## రామవరప్పాడులో యార్లగడ్డ ప్రచారం

గన్నవరం రామవరప్పాడులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. అభివృద్ధి సంక్షేమం కావాలి అంటే తెలుగుదేశం పార్టీ రావాలి. రోడ్లు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కోసం ఎదురు చూస్తున్నాయి. పోలవరం అమరావతి చంద్రబాబు కోసం ఎదురుచూస్తోంది. జగన్మోహన్ రెడ్డి గన్నవరంలో నా గురించి విమర్శించలేదు కాబట్టి నా మంచితనం అర్థం చేసుకున్నాడు. వైయస్సార్ కార్యకర్తలకు కూడా మంచే చేస్తాను గానీ చెడు చెయ్యను. రామరపాడు ఫ్లైఓవర్ నిర్మించి తీరుతా. ఎనికెపాడు వంతెన కూడా నిర్మించి తీరుతానని అన్నారు.దొంగ ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి సిద్ధపడ్డారు. మేము 15 వేల ఇళ్ల పట్టాలు చంద్రబాబు వచ్చిన ఆరు నెలల్లోపు ఇస్తాం. వైసిపి నాయకులు పంచిన పట్టాలు దొంగ పట్టాలు మీడియా సోదరులు కూడా గమనించాలని అన్నారు.

## పిల్లలతో తల్లి ఆత్మహత్య

అన్నమయ్య గాలివీడు టౌన్ పరిధిలోని చిలకలూరిపేటలో విషాదం నెలకొంది. తల్లి ముగ్గురు పిల్లలతో కలిసి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు నాగరాణి, భర్త విక్రమం కు నిత్యం గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో పిల్లలతో పాటు గండిమడుగులో నాగరాణి దూకింది. ఆమెతో పాటు పిల్లలు నవ్య శ్రీ (10)దినేష్(6) జాహ్నవి(3) మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# వైసీపీ హామీల సునామీయేనా

## 24న మ్యానిఫెస్టో విడుదల

విజయవాడ, ఏప్రిల్ 20, వైసీపీ అధినేత జగన్ మ్యానిఫెస్టో పై ఇంకా కసరత్తులు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలుపును సాధించడం కోసం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. బస్సు యాత్ర పూర్తయిన తర్వాత కీలకమైన నియోజకవర్గాలలో పర్యటించేందుకు ఆయన మళ్లీ సిద్ధమవుతున్నారు. ఈ నెల 24వ తేదీన నామినేషన్ వేసిన అనంతరం తర్వాత మళ్లీ జనంలోకి వెళ్లడంపై రూట్ మ్యాప్ ను కూడా రెడీ చేస్తున్నారు. అయితే మ్యానిఫేస్టో ను విడుదల చేయడం గురించి సుదీర్ఘంగా సీనియర్ నేతలతో చర్చిస్తున్నారు. బస్సు యాత్ర చేస్తూనే ఏ రకమైన అంశాలు మ్యానిఫేస్టోలో ఉండాలన్న దానిపై ఆయన ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చినట్లు చెబుతున్నారు ఇప్పటికే గత ఎన్నికల్లో రూపొందించిన మ్యానిఫేస్టో కేవలం పది నుంచి పదిహేను అంశాలతోనే రూపొందించారు. ఒక్క కాగితంతోనే మ్యానిఫేస్టోను రూపొందించారు. అది సూపర్ సక్సెస్ అయింది. దీంతో పాటు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటి రెండు అంశాలు మినహా అన్నింటినీ అమలు చేశామని వైసీపీ చెప్పుకుంటుంది. సంక్షేమంపై ఇచ్చిన హామీలకు క్యాలండర్ ప్రకారం ఖచ్చితంగా ఆ తేదీకి డబ్బులను లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో వేయడం కూడా కొంత కలసి వచ్చిందని భావిస్తున్నారు. క్లిష?టమైన కరోనా సమయంలోనూ లబ్దిదారులకు ఇచ్చే నగదును ఆపకుండా లక్షల సంఖ్యలో లబ్దిదారుల్లో మాత్రం జగన్ నమ్మకం సంపాదించుకున్నారు. ఆ నమ్మకాన్నే ఇప్పుడు పునాదిగా చేసుకుని మ్యానిఫేస్టోను రూపొందించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం ఉన్న పథకాలను కొనసాగించడమే కాకుండా వాటికి ఇచ్చే మొత్తాన్ని పెంచే ఆలోచనలో జగన్ ఉన్నారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం బట్టి తెలుస్తోంది. అమ్మఒడి కింద ప్రస్తుతం ఏటా ఇచ్చే పదిహేను వేల రూపాయలను పెంచే ఆలోచనను చేస్తున్నట్లు తెలిసింది. వైఎస్సార్ రైతు భరోసా కింద ప్రస్తుతం ఏటా 13, 500 రైతులకు ఇస్తున్నారు. ఇందులో ఆరువేలు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తుండగా దానికి మరో 7,500 కలిపి చెల్లిస్తున్నారు. అయితే ఈమొత్తాన్ని కూడా పెంచాలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు తెలిసింది. దీంతో పాటు వసతి దీవెన నిధులను కూడా పెంచే యోచనలో జగన్ ఉన్నారని తెలిసింది.. పింఛను మొత్తాన్ని ఐదు వేల రూపాయలకు పెంచుకంటూ వెళతామన్న హామీ కూడా ఇందులో ఉంటుందన్నది పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. ప్రస్తుతం మూడు వేల రూపాయలు మాత్రమే పింఛను ఇస్తున్నారు. దీనికి అదనంగా రానున్న ఐదేళ్లలో రెండు వేలకు పెంచుతామన్న హామీ ప్రధానంగా ఉంటుందని చెబుతున్నారు. మరో కీలకమైన హామీ రైతు రుణమాఫీ. దీనిపై కూడా కసరత్తు చేస్తున్నారని తెలిసింది. రైతులకు లక్షన్నర రూపాయల వరకూ రుణాన్ని మాఫీ చేసేలా మ్యానిఫేస్టోలో హామీ రూపంలో ఉంచడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ఇందుకు జగన్ కొంత ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే రైతులను పార్టీకి మరింత చేరువ చేసుకోవాలన్నా, రెండోసారి విజయం దక్కాలన్నా ఈ హామీ ఉండాలని కొందరు పట్టుబడు తున్నారు. మొత్తం మీద ఉన్న పథకాలకు మొత్తాన్ని పెంచుకుంటూ కొత్త పథకాలను కూడా ప్రకటిస్తారన్న టాక్ మాత్రం పార్టీలో జోరుగా నడుస్తుంది. మరి మ్యానిఫేస్టో ఎలా ఉండబోతుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# జెండా మార్చారు... జై కొడతారా...

కర్నూలు, ఏప్రిల్ 20,తెలుగుదేశం పార్టీ ఈసారి వైసీ?పీ నుంచి వచ్చి చేరిన ముగ్గురు కీలక నేతలకు మళ్లీ టిక్కెట్ ఇచ్చింది. అయితే ఈ ముగ్గురూ గెలిస్తే వాళ్లు వ్యక్తిగత బలంతోనే గెలిచినట్లు భావిస్తారు. తమకు వైసీపీ టిక్కెట్ ఇవ్వకపోయినా పార్టీ మారి పట్టుబట్టి టిక్కెట్లు తెచ్చుకున్నారంటే ఆషామాషీ విషయం కాదు. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన వీరు ముగ్గురు నేతలు తమకు ఈసారి ఆ పార్టీ సీటు ఇవ్వదని భావించి కొందరు.. ఇవ్వకపోవడంతో మరికొందరు పార్టీని వీడారు. నేరుగా పసుపు కండువాను కప్పేసుకున్నారు. అయితే అనేక కోణాల్లో పరిశీలించిన అనంతరమే వారిని పార్టీలోకి తీసుకుని మరీ టీడీపీ అధినాయకత్వం ఈ ఎన్నికల్లో టిక్కెట్ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే వ్యక్తిగత బలం ఉండబట్టే తమ నేతలకు సులువుగా టిక్కెట్ దక్కిందని వారి అనుచరులు చెప్పుకుంటున్నారు.. ముందుగా పెనమలూరు నుంచి పార్థసారధి విషయాన్ని తీసుకుంటే .. ఆయన బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత. బలమైన యాదవ కులానికి ప్రతీకగా ఉన్నారు. ఆయన మరోసారి పెనమలూరు నుంచి వైసీపీ తరుపున పోటీ చేయాలనుకున్నారు. కానీ జగన్ ఐదేళ్లలో రెండుసార్లు మంత్రివర్గ విస్తరణ జరిపినా పార్థసారధికి చోటు కల్పించలేదు. దీంతో కొంత అసంతృప్తితో ఉన్న పార్థసారధి సర్దుకుపోదామని అనుకున్నా, ఆయన సీటుకే ఎసరు వచ్చేలా కనపడింది. పెనమలూరు సీటు ఇచ్చే పరిస్థితి లేదని గ్రహించిన పార్థసారధి టీడీపీలో చేరిపోయారు. అయితే టీడీపీలో ఆయనకు పెనమలూరు సీటు లభించలేదు. నూజివీడు నుంచి బరిలోకి దింపారు. నూజివీడులో సరైన అభ్యర్థి లేకపోవడంతో పార్థసారధిని నూజివీడుకు పార్టీ అధినాయకత్వం పంపింది. నూజివీడులో గెలిచి పార్థసారధి సత్తా చాటాలని చూస్తున్నారు.మరొక కీలక నేత వసంత కృష్ణ ప్రసాద్. ఈయన తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. అదీ మైలవరం నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి విజయం సాధించారు. మాజీ మంత్రి దేవినేని ఉమను ఓడించారు. జెయింట్ కిల్లర్ గా పేరొందారు. కానీ ఈసారి వైసీపీ వసంతకు టిక్కెట్ ఇవ్వదన్న సంకేతాలు బలంగా వినిపించాయి. మరోవైపు మైలవరంలో మంత్రి జోగి రమేష్ జోక్యాన్ని కూడా ఆయన సహించలేకపోయారు. అధినాయకత్వానికి చెప్పినా ప్రయోజనం లేకపోవడంతో ఆయన పార్టీ నాయకత్వంపై తిరగబడ్డారు. పార్టీకి రాజీనామా చేశారు. టీడీపీ కండువా కప్పేసుకున్నారు. కానీ అనూహ్యంగా మైలవరం నుంచి దేవినేని ఉమను పక్కన పెట్టి మైలవరం టిక్కెట్ వసంత కృష్ణప్రసాద్ కు ఇచ్చారు. మొన్నటి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపైనా, రేపు జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై పోటీ చేసి తన లక్ ను ఆయన పరీక్షించుకుంటున్నారు. ఇక వివాదాస్పదమైన నేత, మంత్రిగా ఉన్న గుమ్మనూరు జయరాం కూడా అంతే. ఆయనకు ఆలూరు టిక్కెట్ వైసీపీ హైకమాండ్ ఇవ్వలేదు. కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయమని చెప్పారు. దీంతో ఆయన అలిగారు. చివరి మంత్రి వర్గ సమావేశానికి కూడా ఆయన హాజరయ్యారు. అయితే అనూహ్యంగా ఆయన టీడీపీ పంచన చేరిపోయారు. కానీ ఆలూరు టిక్కెట్ గుమ్మనూరి జయరాంకు టీడీపీ ఇవ్వకుండా గుత్తి నుంచి పోటీ చేయాలని ఆదేశించింది. గుత్తిలో టీడీపీ క్యాడర్ ఆయన రాకను వ్యతిరేకిస్తున్నా జయరాంను అభ్యర్థిగా ప్రకటించింది. జగన్ హయాంలో పూర్తి కాలం మంత్రిగా పనిచేసిన గుమ్మనూరి ఆలూరు నుంచి తన మకాంను గుత్తికి మార్చి అదృష్టాన్ని వెతుక్కుంటున్నారు. ఇలా ముగ్గురు నేతలు పార్టీలు మారి వివిధ నియోజకవర్గాల్లో వారు గెలుపు కోసం శ్రమిస్తున్నారు. మిగిలిన పార్టీ మారి వచ్చిన యార్లగడ్డ వెంకట్రావు, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిలకు కూడా టిక్కెట్ ఇచ్చినా ఈ మూడు నియోజకవర్గాలపైనే చర్చ ఎక్కువగా నడుస్తుంది.

# పెద్దిరెడ్డి... కాళ్లు పట్టుకున్న కథ

తిరుపతి, ఏప్రిల్ 20, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సీనియర్ మోస్ట్ లీడర్. రాయలసీమ రాజకీయాలని ప్రస్తుతం శాసిస్తున్నారు. గత ఎన్నికల్లో వైసిపి గెలవడంతో ఆయన ప్రాముఖ్యత పెరిగింది. జగన్ సైతం ఆయన సీనియారిటీని, సిన్సియార్టీని వాడుకుంటున్నారు. అయితే ఈసారి ఎన్నికల్లో వైసీపీ ఓడితే జగన్కు మించి పెద్దిరెడ్డి కష్టాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆయనను ఇద్దరు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి టార్గెట్ చేసే ఛాన్స్ కనిపిస్తోంది. ఆ ఇద్దరితోనూ పెద్దిరెడ్డికి వైరం నడుస్తోంది. గత ఐదు సంవత్సరాలుగా వారిద్దరిని ఎంత ఇబ్బంది పెట్టాలో అంతలా పెట్టారు పెద్దిరెడ్డి. అందుకే అధికారానికి పెద్దిరెడ్డి దూరమైన మరుక్షణం.. ఆ ఇద్దరు నేతలు పట్టు బిగించే అవకాశం ఉంది.చిత్తూరులో నల్లారి, పెద్దిరెడ్డి కుటుంబాల మధ్య ఆధిపత్యం ఈనాటిది కాదు. వారి మధ్య దశాబ్దాల వైరం నడుస్తోంది. రెండు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో ఉన్న.. కలిసి పనిచేసింది చాలా తక్కువ. రాజశేఖర్ రెడ్డి బతికున్న సమయంలో సైతం ఈ రెండు కుటుంబాలను సమన్వయం చేయలేకపోయారు. మధ్యలో చంద్రబాబు మంత్రి కావడం,తరువాత టిడిపిలోకి వెళ్లి సీఎం కావడం, రాష్ట్రస్థాయిలో కీలక నేతగా ఎదగడం వంటివి జరిగిపోయాయి. ఈ క్రమంలో ఈ మూడు కుటుంబాల మధ్య రాజకీయ ఆధిపత్యం నడిచేది. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి గూటికి చేరారు. ఆయన తమ్ముడు గత ఎన్నికలకు ముందే టిడిపిలో చేరారు. ప్రస్తుతం టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డి పోటీ చేస్తుండడంతో.. చంద్రబాబుతో చేతులు కలపాల్సిన అనివార్య పరిస్థితి ఎదురైంది. దీంతో ఇప్పుడు ఈ ఇద్దరి నేతల ఉమ్మడి శత్రువుగా పెద్దిరెడ్డి నిలిచారు.పొత్తులో భాగంగా రాజంపేట ఎంపీ సీటును బిజెపికి కేటాయించారు. బిజెపి కిరణ్ కుమార్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. ఇదే స్థానం నుంచి పెద్దిరెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి పోటీ చేస్తున్నారు. దీంతో పెద్దిరెడ్డి కుటుంబంతో కిరణ్ ముఖాముఖిగా తలపడాల్సి వచ్చింది. ఇప్పుడు చంద్రబాబు సైతం కిరణ్ తో చేతులు కలపడంతో.. పెద్దిరెడ్డికి రాజంపేట లోక్ సభ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది. అయితే ఇప్పుడు ముఖాముఖిగా తలపడడంతో.. కిరణ్ కుమార్ రెడ్డి, పెద్దిరెడ్డిల మధ్య విమర్శలు కొనసాగుతున్నాయి. ఈ తరుణంలో పెద్దిరెడ్డిని ఉద్దేశించి.. కిరణ్ హాట్ కామెంట్స్ చేశారు. గతంలో కాంగ్రెస్ లో ఉన్నప్పుడు.. చిత్తూరు డిసిసి అధ్యక్ష స్థానం కోసం తన కాళ్లు పట్టుకున్నారు పెద్దిరెడ్డి అంటూ.. కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఇప్పుడు ఇవే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## దర్శిలో పురుడు పోసిన టీడీపీ అభ్యర్థి

ఒంగోలు, ఏప్రిల్ 20,ఎన్నికల్లో ప్రచారం చేయడం మాత్రమే కాదు, అవసరమైతే పురుడు సైతం పోసి ప్రాణాల్ని కాపాడతా అంటున్నారు టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తీరిక లేకుండా ఉన్నారు. ఈ కుమంలో కురిచేడు మండలం అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన వెంకటరమణ అనే మహిళకు సిజేరియన్ చేసి తల్లీబిడ్డలను కాపాడారు. రాజకీయాల్లోకి వచ్చినా డాక్టర్ గా ప్రజల ప్రాణాలు కాపాడితే చాలా సంతోషంగా ఉంటుందన్నారు. తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉండటంతో అంతా హర్షం వ్యక్తం చేశారుఅబ్బాయి పాలెం గ్రామానికి చెందిన వెంకటరమణి పురిటి నొప్పులతో బాధపడుతోంది. కుటుంబసభ్యులు ఆమెను దర్శి లోని ఓ ప్రైవేటు హాస్పిటల్కు తీసుకెళ్లారు. ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో, స్థానికులు వెంటనే దర్శి టీడీపీ అభ్యర్థి, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి సమాచారం అందించారు. ఎన్నికల ప్రచారానికి బయలుదేరుతున్న సమయంలో విషయం తెలియగానే దర్శిలోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లారు. పేషెంట్ ను పరీక్షించారు. నార్మల్ డెలివరీ కాక తీవ్ర నొప్పులతో బాధపడుతున్న మహిళకు సిజేరియన్ చేశారు గొట్టిపాటి లక్ష్మి. గర్భిణీ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. సమయానికి వచ్చి దేవతలా తల్లి, బిడ్డను కాపాడారంటూ కుటుంబసభ్యులు టీడీపీ దర్శి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిని కొనియాడారు. గర్భిణీ తరఫున ఆమె కుటుంబసభ్యులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ మహిళా అభ్యర్థి లక్ష్మి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం కన్నా ఓ ప్రాణాన్ని కాపాడటమే తనకు ముఖ్యమన్నారు. ఎన్నికల ప్రచారం లాంటి కీలక సమయంలో తల్లీబిడ్డను కాపాడినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే అక్కడ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించి సేవలు అందిస్తామని చెప్పారు.

# బండారు సత్యనారాయణమూర్తికి టిక్కెట్ ఫిక్స్

విశాఖపట్టణం, ఏప్రిల్ 20, తెలుగుదేశం పార్టీలో చాలామంది సీనియర్లకు టికెట్లు దక్కలేదు. అందులో మాజీ మంత్రులు కూడా ఉన్నారు. దేవినేని ఉమా, ఆలపాటి రాజా, బండారు సత్యనారాయణమూర్తి, దాడి వీరభద్రరావు, గుండ అప్పల సూర్యనారాయణ వంటి నేతలు ఉన్నారు. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో టిక్కెట్ ఇవ్వలేకపోయానని చంద్రబాబు వారికి సర్ది చెప్పారు. అందరూ విన్నా ఒక్క బండారు సత్యనారాయణమూర్తి మాత్రం అలకపాన్పు ఎక్కారు. పార్టీ పుట్టిన నాటి నుంచి సేవ చేస్తున్నానని.. తనకు టికెట్ ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆ మనస్థాపంతో మంచం పట్టారు. విశాఖ వచ్చిన చంద్రబాబుతో నిట్టూర్పు మాటలు అనేశారు. దీంతో చంద్రబాబుకు ఇదో తలనొప్పి వ్యవహారంగా మారింది. బండారు విషయంలో సీరియస్ గా ఆలోచించడం అనివార్యంగా మారింది. ఆయనకు మాడుగుల అసెంబ్లీ సీటును కేటాయించాల్సి వచ్చింది.తెలుగుదేశం పార్టీలో బండారు సత్యనారాయణమూర్తి సీనియర్. పూర్వపు పరవాడ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందుతూ వచ్చారు. ఓసారి మంత్రి పదవి కూడా పొందారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనతో పరవాడ కనుమరుగయ్యింది. పెందుర్తి తెరపైకి వచ్చింది. 2009లో తొలి ఎన్నికల్లో పెందుర్తి నుంచి పోటీ చేసిన బండారు సత్యనారాయణమూర్తికి..ప్రజారాజ్యం అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు చేతిలో ఓటమి తప్పలేదు. 2014లో టిడిపి అభ్యర్థిగా బరిలో దిగిన బండారు సత్యనారాయణమూర్తి గెలుపొందారు. 2019లో మాత్రం ఓడిపోయారు. ఎన్నికల్లో గెలిచి కుమారుడు అప్పలనాయుడుకు బాధ్యతలు అప్పగించాలని చూశారు. కానీ పొత్తులో భాగంగా పెందుర్తి సీటు జనసేనకు వెళ్ళింది. గతంలో తనపై పోటీ చేసి గెలిచిన పంచకర్ల రమేష్ బాబు జనసేన అభ్యర్థి కావడాన్ని బండారు జీర్ణించుకోలేకపోయారు. తనకే టికెట్ కావాలని పట్టుబట్టారు. అల్లుడు, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ద్వారా ఎంతలా ప్రయత్నించాలో అంతలా చేశారు.కానీ టికెట్ మాత్రం దక్కించుకోలేకపోయారు. బండారు సత్యనారాయణమూర్తి పెడుతున్న చికాకు చంద్రబాబు లొంగిపోయారు. ఆయనకు మాడుగుల టిక్కెట్ కేటాయించారు. ఇప్పటికే ఎన్నారై పైలా ప్రసాద్ కు అభ్యర్థిగా ప్రకటించారు. కానీ ఆయన ప్రచారంలో వెనుకబడ్డారన్న నివేదికలు వచ్చాయి. దీంతో అక్కడ అభ్యర్థి మార్పు అనివార్యంగా మారింది. ఆ నియోజకవర్గంలో వెలమ సామాజిక వర్గం కూడా అధికం. బండారు సత్యనారాయణమూర్తి అదే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో.. చంద్రబాబు ఆయన అభ్యర్థిగా డిసైడ్ చేశారు. అయితే మాడుగుల వెళ్ళేందుకు బండారు సత్యనారాయణమూర్తి తటపటాయిస్తున్నారు. సన్నిహితులు మాత్రం అక్కడికి వెళ్లడమే ఉత్తమం అని సూచిస్తున్నారు. అయితే చంద్రబాబు ఇచ్చిన ఆఫర్ ను బండారు సత్యనారాయణమూర్తి స్వీకరిస్తారా? లేదా? అన్నది చూడాలి.

# నేడు జాతీయ పౌర సేవల దినోత్సవం




జాతీయ పౌర సేవల దినోత్సవాన్ని ఏప్రిల్ 21న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. భారతదేశంలోని ప్రజలందరికి ఇల్లు, ఆహారం, ఆరోగ్యం, విద్య అందించే ముఖ్య లక్ష్యంతో ఈ దినోత్సవం జరుపబడుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా ప్రజలు వారివారి ప్రాథమిక హక్కులను పొందేలా చూడాలన్న ఉద్దేశ్యంతో జాతీయ పౌర సేవల సంస్థ 2016, ఏప్రిల్ 21 ఈ పౌర సేవల దినోత్సవాన్ని ప్రారంభించింది. చరిత్రలోకి వెళితే బ్రిటిష్ పాలనలో ఉన్న ఇండియన్ సివిల్ సర్వీస్ భారతస్వతంత్ర అనంతరం ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ గా మారింది. ఏప్రిల్ 21, 1947న స్వదేశీ పార్లమెంటు సభ్యుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అఖిల భారత సేవలను ప్రారంభించారు. ఢిల్లీలోని మెట్ కాల్ఫ్ హౌస్లో ఉన్న ఆల్ ఇండియా అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ట్రైనింగ్ స్కూల్లో పటేల్ ప్రసంగించారు. తన ప్రసంగంలో పౌర సేవకులను స్టీల్ ఫ్రేమ్ ఆఫ్ ఇండియా అని పేర్కొన్నారు. జాతీయ పౌర సేవల దినోత్సవం రోజున భారత ప్రధాన మంత్రి ప్రజా పరిపాలన రంగంలో అసాధారణ సేవలు అందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అవార్డులను ప్రదానం చేస్తారు. జాతీయ పౌర సేవల దినోత్సవం రోజున పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లో అత్యుత్తమ సేవలను అందించిన వారికి "ప్రధాన మంత్రి "అవార్డును ఇస్తారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రధానమంత్రి పేరిట అవార్డులను ఇవ్వడం జరుగుతుంది. 2006లో ప్రారంభించబడిన అవార్డుల ప్రకారం, వ్యక్తిగతంగా లేదా సమూహంగా లేదా సంస్థగా ఉన్న ప్రతినిధులందరు ఈ పథకానికి అర్హులు. వ్యక్తిగత బహుమతి లక్ష, సంస్థ బహుమతి ఐదు లక్షలు ఉంటుంది.పౌర సేవల విషయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవటానికి భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలోనన్న అంశంపై పౌర సేవల ఉద్యోగులకు శిక్షణా కార్యాక్రమాలు నిర్వహించబడుతాయి.పౌర సేవల గురించి, పౌరుల హక్కుల గురించి గ్రామస్థాయిలో గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కలిపిస్తారు.

# ఓటింగ్ కుహాజరుకాని 4 లక్షలమంది.. 20 మంది ఎమ్మెల్యేలు

## ఓట్లను బహిష్కరణపై చర్చోపచర్చలు

కోహిమా, ఏప్రిల్ 20, (న్యూస్ పల్స్)సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా దేశవ్యాప్తంగా తొలి దశ పోలింగ్ ముగిసింది. 102 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. పశ్చిమ బెంగాల్, మణిపూర్ రాష్ట్రాల్లో కొన్నిచోట్ల స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మిగతా ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అయితే ఈ ఎన్నికల్లో నాగాలాండ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తలదించుకునే సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలోని నాగాలాండ్ పార్లమెంట్ స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఆరు జిల్లాల్లో 0% పోలింగ్ నమోదయింది. సామాన్య ప్రజలు మాత్రమే కాదు ఎమ్మెల్యేలు కూడా ఓటింగ్ ప్రక్రియకు దూరంగా ఉన్నారు. వారు వచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటారేమోనని తొమ్మిది గంటల సేపు ఎదురు చూసి ఎన్నికల సిబ్బంది వెళ్లిపోయారు.నాగాలాండ్ ఈశాన్య రాష్ట్రం. ఈ రాష్ట్రంలోని ఆరు జిల్లాల పరిధిలో నాగాలాండ్ పార్లమెంట్ స్థానం విస్తరించి ఉంది. ఇక్కడ నాగ జాతికి చెందినవారు ఎక్కువగా ఉంటారు. ఈ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కేంద్ర ఎన్నికల సంఘం 738 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. నాగాలాండ్ రాష్ట్రంలో మొత్తం 13.25 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఆరు జిల్లాల పరిధిలో 4,00,632 మంది ఓటర్లు ఉన్నారు. ఈ రాష్ట్రంలో 20 శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రం కావడంతో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ సమయాన్ని ఎన్నికల సంఘం కేటాయించింది. ఒక్కరు కూడా ఓటు వేసేందుకు రాకపోవడంతో.. సాయంత్రం పోలింగ్ సిబ్బంది వెళ్లిపోయారు. కేవలం సామాన్య ప్రజలు మాత్రమే కాదు 20 మంది ఎమ్మెల్యేలు కూడా తమ ఓటు హక్కు వినియోగించుకోలేదు. ఈ విషయం వెలుగులోకి రావడంతో సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఓటు వేసేందుకు ఇంత బద్ధకమా అంటూ విమర్శిస్తున్నారు. ఇలాంటి వాళ్లను దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ఈ పరిణామంతో నాగాలాండ్ రాష్ట్రం పరువు పోయింది. ఫలితంగా ముఖ్యమంత్రి నెయిఫియా రియో స్పందించక తప్పలేదు. "ఎన్నికలవేళ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. సిబ్బందిని కూడా నియమించింది. ఈ విషయంలో ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బందీ లేదు. మా రాష్ట్రానికి సంబంధించి ఫ్రంటియర్ నాగాలాండ్ టెరిటరీ కి స్వయం ప్రతిపత్తి కల్పించాలని అడిగాం. దీనికి సంబంధించి సిఫారసు కూడా చేశామని" ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఓటు వేయని ఆ 20 మంది ఎమ్మెల్యేలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారని విలేకరులు ముఖ్యమంత్రిని ప్రశ్నించగా.. ప్రశాంతమైన తమ రాష్ట్రంలో ఘర్షణలకు తావు లేదని.. తాను అలాంటి వాటిని కోరుకోవడం లేదని ఆయన అన్నారు. మరోవైపు ఎన్నికలవేళ బంద్ కు పిలుపునివ్వడం పట్ల అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగాలాండ్ ఈఎన్పీవో కు షోకాజ్ నోటీస్ జారీ చేసినట్టు ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి వయసన్ విలేకరులతో పేర్కొన్నారు.. దీనిపై ఈఎన్పీవో సపికియు స్పందిస్తూ.. షోకాజ్ నోటీస్ జారీ చేశారనే విషయం తెలిసిందని.. కాకపోతే ఈ సందర్భంలో అది వర్తించదని ఆయన పేర్కొన్నారు.

# ఎలక్ట్రిక్ కార్ల కోసం గూగుల్ ఫీచర్

బెంగళూరు ఏప్రిల్ 20, (న్యూస్ పల్స్) దేశంలో ఇప్పుడిప్పుడే విద్యుత్ వాహనాల డిమాండ్ పెరుగుతోంది.ఇప్పటికే ఢిల్లీ,కర్ణాటక రాష్ట్రాల్లో వీటి వినియోగం అధికమైంది. ప్రజలు కూడా వాహనాల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. పర్యావరణ హితం కావటంతో చాలా మంది విద్యుత్ కార్లపై ఎక్కువ మొగ్గు చూపిస్తున్నారు. అయితే సాధారణ వాహనాలకు పెట్రోల్ బంకుల మాదిరిగానే వీటికి ఛార్జింగ్ స్టేషన్లు అధికమవుతున్నాయి. అయితే దూర ప్రయాణాలకు వెళ్తున్న వినియోగదారులకు ఛార్జింగా స్టేషన్లు ఎక్కడ ఉన్నాయని వెతకటం ప్రధాన సమస్యగా మారింది. ఇప్పుడు గూగుల్ మ్యాప్స్ ఈ సమస్యను పరిష్కరించేందుకు ఒక కొత్త ఫీచర్ ను తీసుకువచ్చింది. ఎప్పటికప్పుడు యూసర్ల అవసరాల దృష్ట్యా కొత్త ఫీచర్లను గూగుల్ మ్యాప్స్ తీసుకువస్తుంది.ఇప్పుడు అలాంటిదే విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్లను వెతకటం కోసం న్యూ ఫీచర్ ను తీసుకువచ్చింది.

# ఈ వీఎంల ట్యాంపరింగ్ సాధ్యమేనా

ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఈవీఎంలు చర్చకి వస్తున్నాయి. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ గెలుపునకు ఈవీఎంల ట్యాంపరింగ్ కారణమని ఆరోపణలు ఉన్నాయి. అయితే బిజెపి గెలిచినప్పుడు మాత్రమే ఈ ఆరోపణ బలంగా వినిపిస్తోంది. విపక్షాలు విజయం సాధించినప్పుడు మాత్రం ఇది వినిపించకపోవడం విశేషం. తాజాగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంల పనితీరుపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. టెక్నాలజీకి ప్రాధాన్యం ఇచ్చే దేశాల్లో సైతం ఈవీఎంలను పక్కన పెట్టారు. ఇండియాలో మాత్రం ఈవీఎంలను కొనసాగించడం పై అనేక రకాల అనుమానాలు ఉన్నాయి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయడం పెద్ద కష్టం కాదని సైబర్ నిపుణులు స్పష్టం చేయడంతో.. అనుమానాలకు బలం చేకూరుతోంది. కానీ ఎన్నికల కమిషన్ అధికారులు మాత్రం పెద్దగా స్పందించకపోవడం విశేషం.అయితే తాజాగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈవీఎంలపై ఆరోపణ చేయడం.. మరోసారి చర్చకు దారితీసింది.ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈవీఎంలను చాలా దేశాలు పక్కన పెట్టాయి. ఇందులో అగ్రదేశాలు సైతం ఉన్నాయి. కేవలం ట్యాంపరింగ్, హ్యాకింగ్ అనుమానాలతోనే ఈవీఎంలను పక్కన పెట్టినట్లు తెలుస్తోంది.

ఇండియాలో ఈవీఎంలను అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు వచ్చేలా రూపొందించారన్నది ఒక ఆరోపణ.అయినా సరే భారత ఎన్నికల సంఘం పెద్దగా పట్టించుకోలేదు. ఇటువంటి ఆరోపణలే రావడంతో ఫ్రాన్స్,జర్మనీ,జపాన్, యూకే, ఐర్లాండ్, కెనడా, సింగపూర్, బంగ్లాదేశ్, ఫిన్లాండ్లలో ఈవీఎంలకు గుడ్ బై చెప్పారు. కానీ మనదేశంలో పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నా ఈవీఎంలను మార్చడం లేదు.మొన్న ఆ మధ్యన ఈవీఎంల పనితీరును బయటపెట్టారని హ్యాకింగ్ ఎక్స్పర్ట్ హరిప్రసాద్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అమెరికాకు చెందిన సైబర్ నిపుణుడు అలెక్స్, నెదర్లాండ్ కు చెందిన రోప్ తో కలిసి ప్రయోగాలు చేశారు. ఓటింగ్ మిషన్ ను ఎలా ట్యాంపరింగ్ చేయొచ్చు వీడియో తీసి చూపించారు. అయితే ఇలా చూపిన పాపానికి ప్రసాదు ను అరెస్టు చేశారు. కనీసం ఈవీఎంలపై చర్చ లేకుండా చేశారు. మధ్యప్రదేశ్లో అయితే ఓటరు అవగాహన కార్యక్రమంలో ఒక వింత ఘటన బయటపడింది. ఈవీఎంలలో నోటాకు ఓటు వేస్తే.. బిజెపికి ఓటు పడినట్లు స్లిప్పులు వచ్చాయి. దీంతో ఈవీఎంలపై అనుమానాలు మరింత పెరిగాయి.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈవీఎంలపై, వాటి పనితీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు జరిగే ప్రతిసారి మోడీ ఎందుకు అధికారంలోకి వస్తున్నారని.. కారణం ఈవీఎం లేనని ఆరోపించారు. బ్యాలెట్ పేపర్ పై ఎన్నికలు నిర్వహించకుండా ఎందుకు ఈవీఎంలతో నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు.

దీంతో సోషల్ మీడియాలో తెలంగాణ సీఎం కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. మరోసారి ఈవీఎంల పనితీరుపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. మరో వైపు ఈవీఎంల పనితీరుపై ప్రతిపక్షాల ఆరోపణలపై జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు రాజీవ్ కుమార్ బదులిస్తూ,"ఈ ప్రశ్నలు చాలాసార్లు వచ్చాయి. ట్యాంపరింగ్, కంప్యూటర్తో హ్యాకింగ్, ఫలితాల మార్పు వంటి పిటీషన్లను పలు రాష్ట్రాల్లోని హైకోర్టులు, సుప్రీం కోర్టులు పలు పిటీషన్లను విచారించి, అన్నింటినీ తిరస్కరించాయి" అన్నారు."అంతేకాదు, ఈవీఎంల ద్వారా నిర్వహించిన పోలింగ్లో అధికార పార్టీలు ఓటమిపాలైన సందర్భాలూ ఉన్నాయి" అంటూ ఈవీఎంలపై ప్రచురించిన పుస్తకాన్ని మీడియాకు చూపి, "ఇందులో ఈవీఎంలకు సంబంధించి 40కు పైగా కేసులను విచారించిన రాజ్యాంగ ధర్మాసనాల తీర్పులు సవివరంగా ఉన్నాయి. నిపుణులు కూడా చదవాలి" అన్నారు.ఇప్పటివరకు ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్ లను 31 దేశాలు పాక్షికంగా, పూర్తిగా పక్కనపెట్టేశాయి. ట్యాంపరింగ్ , హ్యాకింగ్ అనుమానాలతో ఈవీఎంలకు స్వస్తి పలికారు. ఇండియాలో రూపొందించిన ఈవీఎంలను బోట్స్ వానాలో వినియోగించగా అధికార పార్టీకి అనుకూల ఫలితాలు వచ్చేలా వీటిని తయారు చేశారనే విమర్శలు పెద్ద ఎత్తున వచ్చాయి. ఫ్రాన్స్, జర్మనీ , జపాన్, యూకే, ఐర్లాండ్, కెనడా, సింగపూర్,బంగ్లాదేశ్ ఫిన్లాండ్ వంటి దేశాల్లో ఈవీఎంలకు స్వస్తి పలికారు. కానీ, మన దేశంలో మాత్రం పెద్దఎత్తున ఆరోపణలు వస్తోన్న ఈవీఎంలతోనే ఎన్నికల నిర్వహణకు సిద్ధ పడుతుండటం గమనార్హం. ఈవీఎంలపై అనుమానంతో హ్యాకింగ్ ఎక్స్పర్ట్ హరిప్రసాద్ , అమెరికాకు చెందిన సైబర్ నిపుణుడు అలెక్స్, నెదర్లాండ్ కు చెందిన రోప్ తో కలిసి ప్రయోగాలు చేశారు. ఈ ఓటింగ్ మిషన్ ను ఎలా ట్యాంపరింగ్ చేయవచ్చో వీడియో తీసి చూపించారు. ఇలా ఈజీగా ఈవీఎంలు ట్యాంపరింగ్ గురి కావడంపై చర్యలు చేపట్టకుండా ప్రసాద్ అరెస్ట్ కు ఆదేశాలు అందటం చర్చనీయాంశం అయింది. అలాగే, మధ్యప్రదేశ్ లో ఓటర్ల అవహగన సదస్సులో ఈవీఎంలో ఏ మీటా మీద నొక్కినా బీజేపీకి ఓటు పడేలా స్లిప్పులు రావడం సంచలనం అయింది. దీంతో ఈవీఎంల పనితీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈవీఎంలపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికలు జరిగే ప్రతిసారి మోడీ ఎందుకు అధికారంలోకి వస్తున్నారని.. కారణం ఈవీఎంలేనని ఆరోపించారు. బ్యాలెట్ పేపర్ పై ఎన్నికలు నిర్వహించకుండా ఎందుకు ఈవీఎంలతో నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈవీఎంల పనితీరుపై సందేహాలు వస్తున్నా ఎన్నికల అధికారులు మాత్రం కిమ్మనకుండా ఉండటం చర్చనీయాంశం అవుతోంది.

# భారత్ వీటో పవర్....

# ఎలన్ మస్క్ కొత్త డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20, "ఐక్యరాజ్యసమితిలో భారతదేశానికి శాశ్వత సభ్యత్వం.." ఈ డిమాండ్ ఈనాటిది కాదు. ఈ కోరిక ఈరోజు పుట్టింది కాదు. నెహ్రూ పరిపాలన కాలం నుంచి మొదలుపెడితే నరేంద్ర మోడీ ఏలుబడి వరకు ప్రతిసారి చర్చకు వస్తూనే ఉంది. ఐక్యరాజ్య సమితిలో ప్రతిపాదన జరగడం.. కొన్నిసార్లు దానికి చైనా అడ్డు చెప్పడం.. మరి కొన్నిసార్లు అమెరికా మోకాలడ్డడం.. ఇంకొన్నిసార్లు బ్రిటన్ కుంటి సాకులు చెప్పడం.. కొన్ని సందర్భాల్లో ఫ్రాన్స్ అడ్డు పుల్ల వేయడం.. ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. అయితే త్వరలో మన దేశంలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో భారతదేశానికి ఐక్యరాజ్యసమితిలో వీటో అధికారం తెరపైకి వచ్చింది. అయితే దీనిని ప్రసిద్ధ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ వెలుగులోకి విశేషం. త్వరలో మనదేశంలో టెస్లా ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది, ఎలన్ మస్క్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ కాబోతున్నారనే వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో.. మస్క్ చేసిన వీటో వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి.ఐక్యరాజ్యసమితిలో భారతదేశానికి శాశ్వత వీటో అధికారం ఉండాలని ఎలన్ మస్క్ ప్రతిపాదించిన నేపథ్యంలో.. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అడ్మినిస్ట్రేషన్ అధికారి స్పందించారు. " ఐక్యరాజ్యసమితిలో, దాని అనుబంధ సంస్థల్లో చేపట్టే సంస్కరణలకు అమెరికా అనుకూలం. గతంలో ఇదే విషయంపై సర్వ ప్రతినిధి సభలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడారు. విదేశాంగ శాఖ మంత్రి కూడా ఆయనకు మద్దతు ఇచ్చారు. భద్రతామండలి సహా ఐక్యరాజ్యసమితి సంస్థల్లో సంస్కరణలకు మేము ఎప్పుడూ అనుకూలమే. ఐక్యరాజ్య సమితిలో ప్రాతినిధ్యం 21వ శతాబ్దపు ప్రపంచాన్ని ప్రస్ఫుటించేలా ఉండాలని" బైడెన్ అడ్మినిస్ట్రేషన్ అధికారి వేదాంత్ పటేల్ ప్రకటించారు.ఐక్యరాజ్యసమితిలో భారత్ లాంటి దేశానికి శాశ్వత సభ్యత్వం లేకపోవడం సరైంది కాదని జనవరిలో జరిగిన ఓ సమావేశంలో మస్క్ వ్యాఖ్యానించాడు. ఈ ప్రపంచంలో అత్యధిక జనాభా కు ప్రాతినిధ్యం వహిస్తున్న దేశానికి ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వం లేకపోవడాన్ని మస్క్ తప్పు పట్టారు. భారత్ మాత్రమే కాదు, ఆఫ్రికాలోని అన్ని దేశాలకు ఐక్యరాజ్యసమితిలో బలమైన ప్రాతినిధ్యం ఉండాలని ఆయన కోరారు. వర్తమాన దేశాల ప్రయోజనాలు కాపాడేందుకు సెక్యూరిటీ కౌన్సిల్ లో శాశ్వత సభ్యత్వం ఉండాల్సిన అవసరం ఉందని మస్క్ ఆ సందర్భంగా ప్రకటించారు. అయితే ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ ఎప్పటినుంచో డిమాండ్ చేస్తోంది. దీనికి అంతర్జాతీయ సమాజం కూడా మద్దతు ఇస్తోంది.ఐక్యరాజ్యసమితిలో మొత్తం 15 దేశాలకు సభ్యత్వం ఉంటుంది. వీటిలో చైనా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, రష్యా, అమెరికాకు శాశ్వత సభ్యత్వం పేరుతో వీటో అధికారం ఉంది. మరో 10 దేశాలు రెండేళ్ల కాల పరిమితితో తాత్కాలిక సభ్య దేశాలుగా ఎన్నికవుతుంటాయి. ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వం కోసం చర్యలు తీసుకుంటామని ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోలో భారతీయ జనతా పార్టీ హామీ ఇవ్వడం విశేషం.

# ఆ 20 మంది ఎమ్మెల్యేల కథేంటీ

హైదరాబాద్, ఏప్రిల్ 20 తెలంగాణ భవన్ లో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో సెన్సేషనల్ కామెంట్స్ కొన్ని చేశారు కేసీఆర్. కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎవరు సంతోషంగా లేరని, కాంగ్రెస్ పార్టీలో చేరితే అక్కడ అంతా బిజెపి హవా నడుస్తుందని తనకు చెప్పుకున్నారంటూ సమావేశంలో వివరించారు. అంతేకాదు 20 మంది ఎమ్మెల్యేలతో ఒక సీనియర్ నేత బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని.. తనను సంప్రదిస్తే ఇప్పుడే తొందరపడకు అని వారించానని చెప్పుకొచ్చారు. మరో రెండు మూడేళ్లలో ఎన్నికలు వస్తాయి ఆ తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది మనమే అన్నారు కేసీఆర్. కాంగ్రెస్ పార్టీని బిజెపి బతకనివ్వదనికి కామెంట్ కూడా చేశారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలో ఎవరు చేసినా రాజకీయ ప్రాధాన్యం కోసం చేశారని భావించేవారు. కానీ రాష్ట్రానికి పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి, రాజకీయాల్లో చక్రం తిప్పిన కేసీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో కొంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఎలాంటి సోర్స్ లేకుండా కెసిఆర్ ఈ స్థాయి వ్యాఖ్యలు చేయరనే అంతా భావిస్తున్నారు.అయితే కెసిఆర్ మాటలు పక్కనపెడితే ఇంతకు 20 మంది ఎమ్మెల్యేలతో భారత రాష్ట్ర సమితిలో చేరుతా అన్న ఆ నేత ఎవరు అనేది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పొలిటికల్ సర్కిల్స్?లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. బిఆర్ఎస్ నేతలు చాలా రోజులుగా కాంగ్రెస్?లో రేవంత్ రెడ్డికి నల్లగొండ, ఖమ్మం నేతల నుంచి ప్రమాదం పొంచి ఉందంటూ అనేక ప్రసంగాలలో చెప్తూ ఉన్నారు. ప్రభుత్వాన్ని తాము కూల్చమని ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఆ రెండు జిల్లాల నేతలే పక్కన బాంబుల్లా ఉన్నారని కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పుడు కెసిఆర్?ను సంప్రదించింది ఆయనతో టచ్?లో ఉన్నది కూడా ఆ రెండు జిల్లాల్లో ఉన్న ఒక నేత అనే చర్చ మొదలైంది. గతంలో బీఆర్ఎస్ పార్టీలో పనిచేసి వెళ్లిన నాయకుడా.. లేక కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కేసిఆర్?తో సన్నిహిత సంబంధాలు ఉన్న నాయకుడా అని పార్టీలో చర్చించుకుంటున్నారు. 20 మంది ఎమ్మెల్యేలతో వస్తాను అంటున్నారంటే ఆయనకు 20 మంది ఎమ్మెల్యేల బలం ఉండి ఉండాలి. ఆ స్థాయి కాంగ్రెస్ నేత ఎవరనేది బలమైన డిస్కషన్ జరుగుతుంది.మరోవైపు ఇటు కాంగ్రెస్ పార్టీలోనూ దీనిపైన చర్చ మొదలైంది. కెసిఆర్ క్యాడర్ను కాపాడుకోవడానికి కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి ఇలాంటి కామెంట్ చేశారని కొట్టి పడేస్తున్నారు. 39 మంది ఎమ్మెల్యేలు ఉన్న బిఆర్ఎస్ అధినేత.. మరో 20 మంది ఎమ్మెల్యేలు పార్టీలకు వస్తారంటే ఎందుకు కాదంటారు. మరోవైపు ఎంఐఎం సపోర్ట్ చేస్తే ఆయనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం కూడా ఉంది. ఇలాంటి అవకాశాన్ని కేసీఆర్ లాంటి లీడర్ వదులుకుంటారా అని కాంగ్రెస్ లీడర్లు ఆఫ్ ది రికార్డ్ చెప్తున్నారు. ఇదంతా కావాలని ఎన్నికల ముందు చేస్తున్న ప్రచారం. కెసిఆర్ లాంటి వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే పార్టీ నుంచి బయటకు వెళ్లాలనుకునే లీడర్లు కాస్త ఆలోచించి కొంతకాలమైనా ఆగుతారనేది కేసీఆర్ ఆలోచన అని కాంగ్రెస్ కొట్టి పడేస్తుంది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు చూస్తుంటే ఏదైనా, ఎప్పుడైనా జరగొచ్చు అనేది స్పష్టంగా అర్థం అవుతుంది. ఎవరు ఏ పార్టీ నుంచి ఏ పార్టీకి వెళ్తున్నారు అర్థం కాని పరిస్థితి. దీంతో పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగాణలో రసవత్తర రాజకీయ పరిస్థితులను చూడబోతున్నాం

## తుమ్మలపై హత్యాయత్నం


## పోలీసులకు పిర్యాదు



ఖమ్మం గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద హత్యాయత్నం కుట్రపై తుమ్మల అనుచరులు పోలీసులకు పిర్యాదు చేసారు. తుమ్మల ఎన్నికల ప్రచారంలో హతమార్చేందుకు కుట్ర పన్నిన వారిపై సమగ్ర విచారణ జరిపించి,దోషులను కఠినంగా శిక్షించాలని ఖమ్మం అసిస్టెంట్ కమీషనర్ ను కలిసి పిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మిక్కిలినేని నరేందర్,పత్తి శ్రీనివాస్,చంద్ర రాంబాబు,నల్లమల ఆనంద్,నల్లమల వేణు చౌదరి, కార్యకర్తలు వున్నారు.

## నలుగురు బీజేపీ,ఇద్దరు కాంగ్రెస్ నేతలకు మరణశిక్ష

## మావోయిస్ట్ కరపత్రంలో ప్రకటన



నారాయణ్ పూర్ ఛత్తీస్ గడ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో మవోయిస్టులు కరపత్రాలు విడుదల చేసారు. ఖోర్గావ్ గని సమీపంలో కరపత్రాలు విసిరారు. లోక్సభ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటన విడుదల చేసారు. నాయకులకు మరణ ఆదేశాలు ఇచ్చామంటూ ప్రకటనలో పేర్కొన్నారు. నారాయణపూర్ జిల్లాలో 6గురు నాయకులపై నక్సలైట్లు మరణ ఉత్తర్వులు జారీ చేసారు. వీరిలో నలుగురు బీజేపీ,ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకులు వున్నారు. ఇనుము రవాణా పనులు నిలిపివేయాలని హెచ్చరించారు. గని గ్రామ కమిటీ అధికారిని చంపేస్తానని బెదిరించారు. దాంతో ఆ ప్రాంతంలో భయాందోళన వాతావరణం నెలకొంది. క్యాపిటలిస్ట్ వడ్గావ్ మైన్స్ బేరర్ మరియు రవాణా కోసం ప్రయత్నించిన ప్రకాష్ శర్మ, సజం తివారీ, అజ్రేల్ గనుల బ్రోకర్లు గులాబ్ బఘెల్, షాను దుగ్గా, విసెల్ నాగ్, అమిల్ భద్ర వంటి సాగర్ సాహు, రతన్ దూబేలకు మరణశిక్ష విధించాలనీ ప్రజా కోర్టు ప్రకటించిది. పరిబహన్ సంఘ్ నారాయణపూర్, అంజరేల్ కమిటీ మరియు ఛోటే హోగర్ కమిటీ అధికారులకు మరణశిక్ష వేస్తున్నట్లు ప్రకటనలో పేర్కోంది. లారీ యజమానులు, డ్రైవర్లు పనులు నిలిపివేయాలని సీపీఐ(ఎం) ఆఖరి పిలుపునిచ్చింది.

# కండకావరంతో మాట్లాడుతున్న పేర్ని నాని

## నువ్వా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల గురించి మాట్లాడేది..

## నువ్వెంత.. నీ బతుకెంతా..!?

## మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఎమ్మెల్యే పేర్ని నానిపై మండిపడ్డారు. మచిలీపట్నంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ప్రజాగళం సభ గ్రాండ్ సక్సెస్ అయింది. ప్రజాగళం సభకు వచ్చిన జనప్రభంజనానికి పేర్ని నానికి మతిభ్రమించింది. పేర్ని నాని ఏం మాట్లాడుతున్నాడో అతనికే తెలియడం లేదు. కిందా పైనా తెలియకుండా చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నాడని అన్నారు.

చంద్రబాబుని విమర్శించే స్థాయి పేర్ని నానికి లేదు. కొడుకును ప్రమోట్ చేసుకోవడమే తప్పా చేసిన తప్పులకు పశ్చాతాపం పడాలనే ఆలోచన పేర్ని నానికి లేదు. నీ బట్టలు ఊడదీసే చిట్టా రెండు రోజుల్లో రాబోతోందని అన్నారు.

పెయిడ్ ఉద్యమం అని ప్రజా ఉద్యమాన్ని ఎగతాళి చేయలేదా..!? "అమ్మ తోడు పెదపట్నంలోనే పోర్టు" అన్నది నువ్వు కాదా..!? ఈ రోజు పోర్టు గురించే మాట్లాడే అర్హత నీకు ఉందా..!? 2014లో బందరుకు పోర్టు తీసుకురాకపోతే కోనేరుసెంటరులో ముక్కు నేలకు రాసి రాజకీయ సన్యాసం చేస్తా అన్న మాటలు ఏమైపోయాయని అన్నారు.

2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత మేం రైతులకు పెద్ద ఎత్తున పరిహారం ఇచ్చి పోర్టు నిర్మాణ పనులు ప్రారంభించాం. అప్పుడు కూడా రైతుల్ని రెచ్చగొట్టి పోర్టు నిర్మాణాన్ని అడ్డంకులు సృష్టించిన వ్యక్తి పేర్ని నాని. మీరొచ్చిన తర్వాత పోర్టు నిర్మాణానికి సహకరించామే గానీ ఏ రోజు కూడా నీలా రైతుల్ని రెచ్చగొట్టలేదు. పోర్టు శంకుస్థాపనకు మేం రూ.8కోట్లు ఖర్చు పెట్టామని తప్పుడు మాటలు మాట్లాడుతున్నావ్. దమ్ముంటే రా లెక్కలు తీద్దామని అన్నారు.

బందర్ కు మెడికల్ కాలేజ్ వచ్చిన తర్వాత నువ్వేం చేశావ్.. స్టేట్ గవర్నమెంట్ నుంచి ఒక్క రూపాయి తెచ్చావా..!? మెడికల్ కాలేజ్ భూముల కేటాయింపు 8 కోట్లు అవినీతి జరిగిందని కాగ్ చెప్పింది. దీనిపై ఎప్పుడైనా సమాధానం చెప్పావా..!? బందరుకు కరోనాను పరిచయం చేసింది నువ్వు, నీ కొడుకు కాదా..!? మీ కార్పొరేటర్, నీ కారు డ్రైవర్ మరణానికి కారణమైంది నువ్వు కాదా..? తిరుపతి బై ఎలక్షన్ ప్రచారానికి వెళ్లి వచ్చి బందరులో కరోనా వ్యాప్తికి కారకులైంది నువ్వు, నీ కొడుకు కాదా..!? నీ కొడుకు కరోనాలో పొడిచేశాడు అని చెబుతున్నావ్ కాదా. నీ కొడుకు కరోనాలో సర్వీస్ చేస్తే ప్రభుత్వాస్పత్రిలో ఆక్సిజన్ లేక ఆరుగురు కరోనా పేషెంట్స్ ఎందుకు చనిపోయారు..!? బెడ్లు లేక వందల మంది ఎందుకు చనిపోయారు..!? కరోనా పేరు చెప్పుకుని అవినీతికి పాల్పడిన చరిత్ర నీది, నీ కొడుకుది. నీ కొడుకు నువ్వు రెమిడైజ్ ఇంజక్షన్లు అమ్ముకున్నది వాస్తవం కాదా..? నీ కొడుకు ఫోటో ఫోజుల కోసం హాస్పిటల్ లో కరోనా జాగ్రత్తలు తీసుకోకుండా వెళ్లి ఎంతో మందికి కరోనా అంటించింది వాస్తవం కాదా..? కరోనా సంయంలో నేను ఇంట్లో పొడుకున్నానా..!? నేను ఇంట్లో పొడుకుంటే నాపై కరోనా కేసులు ఎందుకు పెట్టించావో చెప్పు..!? చిలకలపూడిలో రెడ్ జోన్లు పెట్టి ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు రానివ్వకుండా నిర్భందించావ్. కోవిడ్ తో చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి నేను వెళితే పోలీసులతో నన్ను అడ్డుకున్నావనిఅన్నారు.

కరోనా సమయంలో నువ్వు, నీ కొడుకు చేసింది షో తప్ప ఇంకేమిలేదు. కోవిడ్ నిబంధనలు అతిక్రమించి వందల మంది చావుకు కారకులయ్యారు. బందరును ఒక గంజాయి కేంద్రంగా మార్చారు. మచిలీపట్నంలో అడుగడుగున జరుగుతున్న దాడులకు మీరు పెంచిపోషించిన గంజాయి బ్యాచ్ కాదా..!? పోలీస్ స్టేషన్ పై దాడి చేసింది వాస్తవం కాదా..!? జనసేన నేతకు చెందిన బార్ పై దాడి చేసింది వాస్తవం కాదా..!? పోతేపల్లిలో యశ్వంత్ అనే యువకుడిపై దాడి చేసింది వాస్తవం కాదా..!? ఓ పెళ్లిలో తోట యశ్వంత్ అనే జనసేన కార్యకర్త భోజనం చేస్తుంటే దాడి చేసింది వాస్తవం కాదా..!? మొన్నటికి మొన్న ఉల్లిపాలెంలో ఇద్దరు అన్నదమ్ములపై దాడి చేసింది మీరు పెంచిపోషించిన గంజాయి బ్యాచ్ కాదా..!? ఈ ఐదేళ్లలో నాపై ఎన్ని అక్రమ కేసులు పెట్టావ్..!? చేయని నేరానికి 54 రోజులు నన్ను జైలు పెట్టించలేదా..!? నీ అరాచకాలకు, బెదిరింపులకు మేం ఎవ్వరం భయపడం. పేర్ని నాని అరాచకాల నుండి బందరును కాపాడుకుంటాం. రేపు అధికారంలోకి వచ్చేది మేమే. పోర్టు నిర్మాణం, అగిపోయిన అభివృద్ధిని పూర్తి చేసిది కూడా మేమేనని అన్నారు.

# బీఆర్ఎస్ నుంచి మరో ఇద్దరు జంప్

హైదరాబాద్, ఏప్రిల్ 20,ఎన్నికల వేళ బీఆర్ఎస్ కు వరుస షాక్ లు తగులుతున్నాయి. బీఆర్ఎస్ కు చెందిన మరో ఎమ్మెల్యే ఆ పార్టీని వీడనున్నట్లు తెలుస్తోంది. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తాను త్వరలో కాంగ్రెస్ లో చేరనున్నట్లు సీఎంకు ఆయన చెప్పినట్లు సమాచారం. మరో 2 రోజుల్లో అనుచరులతో కలిసి తాను హస్తంలో చేరనున్నట్లు చెప్పారని తెలుస్తోంది. కాగా, ఇప్పటికే బీఆర్ఎస్ కీలక నేతలు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పుడు ప్రకాష్ గౌడ్ సైతం వారి బాటలోనే హస్తం గూటికి చేరనున్నట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితమే ఆయన సీఎం రేవంత్ ను కలిశారు.మరోవైపు, వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ బీఆర్ఎస్ కు శుక్రవారం రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధినేత కేసీఆర్ కు తన రాజీనామా లేఖను పంపారు. 'ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలోని బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికీ టికెట్లు ఇచ్చారు. నాకు టికెట్ ఇవ్వకుండా నాపై ఓడిపోయిన వ్యక్తికి సీటు ఇచ్చి అధిష్టానం నన్ను అవమానించింది. మళ్లీ ఓడిపోయిన వ్యక్తికే నియోజకవర్గ బాధ్యతలు అప్పగించింది. అందుకే అసంతృప్తితో బీఆర్ఎస్ కు రాజీనామా చేస్తున్నా.' అని తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

# కేసీఆర్ రాజకీయ వేగం అందుకోగలరా...




హైదరాబాద్, ఏప్రిల్ 20, తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ మార్క్ ఇంకా చూపిస్తూనే ఉన్నారు. ఆయన రాజకీయంతో రెండు ప్రధానపార్టీలు పోటీ పడలేకపోతున్నాయి. ఆ పార్టీలు జాతీయ పార్టీలు కావడం నిర్ణయాలు ఢిల్లీలో జరగాల్సి ఉండటంతో గందరగోళం ఏర్పడుతోంది. కానీ కేసీఆర్ మాత్రం తమ పార్టీ నేతల్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పంచుకున్నప్పటికీ ఏ మాత్రం ఒత్తిడికి గురి కాకుండా అభ్యర్థులను ఖరారు చేసి బీఫామ్స్ కూడా ఇచ్చేశారు. ప్రచారానికి రంగంలోకి దిగాలని నిర్ణయించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి దాదాపు మూణ్నెల్ల ముందే అభ్యర్థులను ప్రకటించారు కేసీఆర్. నిజానికి అప్పుడు టిక్కెట్ల కోసం పార్టీ నేతల నుంచి తీవ్ర ఒత్తిడి ఉంది. అప్పుడు అధికార పార్టీ . మూడో సారి అధికారంలోకి వస్తామన్న గట్టి నమ్మకంతో ఉన్నారు. అయినా అసంతృప్తిని లెక్క చేయకుండా ఉండే వారు ఉంటారు.. పోయేవారు పోతారు అని.. అన్ని పార్టీల కంటే ముందే బీఫాంలను అందజేశారు. ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని ప్రచారం జరిగినా ఆయన చేసిన ప్రకటనకే కట్టుబడి ఉన్నారు. ఈ కారణంగా చాలా మంది కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరిపోయారు. అయినా పట్టించుకోలేదు. లోక్ సభ ఎన్నికలకు వచ్చే సరికి.. టిక్కెట్ ఇస్తామన్నా కూడా నేతలు వేరే పార్టీలకు వెళ్లిపోయారు. అయినా కేసీఆర్ పోయిన వారి స్థానంలో వెంటనే ప్రత్యామ్నాయాల్ని చూసుకున్నారు. అభ్యర్థుల్ని ఎంపిక చేసి బీఫామ్స్ మాత్రమే కాదు.. వారికి ఎన్నికల ఖర్చుల కోసం రూ. 95 లక్షలు కూడా ఇచ్చారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకంటే ఒకడుగు ముందుకేసి అందరికంటే ముందుగానే బీఫాంలను అందచేశారు కేసీఆర్. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయినా అధికార కాంగ్రెస్ అభ్యర్థుల విషయంలో డైలమాలో ఉంది. ఇంకా మూడు స్థానాలకు ఆ పార్టీ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. రాష్ట్రంలోని 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ? ఒకట్రెండు స్థానాల్లో వారిని మార్చేందుకు నానా తంటాలూ పడుతోంది. ఈ రెండు పార్టీల పరిస్థితి ఈ విధంగా ఉంటే? కేసీఆర్ మాత్రం గురువారం తన పార్టీ అభ్యర్థులకు ఏకంగా బీఫాంలనే అందజేశారు. వాటితోపాటు ఎన్నికల ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.95 లక్షల చెక్కును పార్టీ తరపున ఆయన ఇచ్చారు. ఇదే సమయంలో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొనేందుకు వీలుగా తన రాష్ట్రవ్యాప్త పర్యటనల నిమిత్తం బస్సు యాత్రకు సంబంధించిన రూట్‌మ్యాప్‌ను, సంబంధిత ప్రణాళికను ఖరారు చేసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల టిక్కెట్లు ఇచ్చిన తర్వాత కూడా పలువురు నేతలు బీఆర్ఎస్‌కు హ్యాండిచ్చారు. వీరిలో కడియం శ్రీహరి, గడ్డం రంజిత్ రెడ్డి, కే.కేశవరావు తదితర సీనియర్లు కూడా ఉన్నారు. ఖైరతాబాద్, భద్రాచలం ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు కూడా పార్టీని వీడారు. హైదరాబాద్ నగరంలో కీలక నాయకుడైన మాజీ మంత్రి మల్లారెడ్డి , తలసాని శ్రీనివాస్ యాదవ్ లాంటి వారు సైతం సైలెంటయిపోయారు. ఇలాంటి సమయంలో పార్టీలో నైరాశ్యం పోగొట్టి, క్యాడర్‌లో నూతనోత్సాహాన్ని నింపేందుకు కేసీఆర్ పలు వ్యూహాలు రచించారు. కాను మరోసారి ఉద్యమ నాయకుడ్ని అవుతానని కేసీఆర్ చెబుతున్నారు. అధికార కాంగ్రెస్ మాత్రం మూడు స్థానాల విషయంలో ఇంకా ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఖమ్మంకు పొంగులేటి ప్రసాదరెడ్డి, కరీంనగర్‌కు వెల్చాల రాజేందర్‌రావు, హైదరాబాద్‌కు సమీర్ వలీవుల్లా లను అభ్యర్థులుగా నిర్ణయించారని కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. కానీ అధికారిక ప్రకటన మాత్రం రావడం లేదు. కరీంనగర్ టికెట్ ఎవరికన్న విషయంలో పార్టీ హైకమాండ్ ఆది నుంచి సామాజిక కోణంలోనే ఆలోచిస్తోంది. ఇక్కడ మొదటి నుంచీ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డితోపాటు వెలమ సామాజిక వర్గానికి చెందిన వెల్చాల రాజేందర్‌రావు పేరు మాత్రమే పరిశీలించారు. హైదరాబాద్‌లో నుంచి పోటీ చేయడానికి హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సమీర్ వలీవుల్లాను ఖరారు చేసినట్టు తెలుస్తోంది. అలీ మస్కతి పేరును చివరి వరకు పరిశీలనలోకి తీసుకున్నా మజ్లిస్ పెద్దల అభ్యంతరంతో ఖరారు చేయలేదని చెబుతున్నారు. మరో వైపు ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి అంశం పీట ముడిపడిపోయింది. అక్కడ కూడా రెడ్డి సామాజికవర్గ అభ్యర్థికి ఖరారు చేస్తే.. ఇతర వర్గాల మద్దతు లభించడం కష్టమన్న వాదన వినిపిస్తోంది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సోదరుడి కోంస తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పార్టీలో చేరినప్పుడు ఆయనకు ఇచ్చిన హామీ మేరకు.. ఆయన సోదరుడికే టిక్కెట్ ఇస్తున్నారని చెబుతున్నారు. మరో వైపు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికిన ప్రధాన వర్గం... ఈ సారి కాంగ్రెస్ కు మద్దతు పలికే అవకాశాలు ఉండవని అంచనా వేస్తున్నారు. ఇరప్పటికే మాదిగ వర్గం కాంగ్రెస్ కు దూరమయింది. అన్నీ రెడ్డి వర్గానికే కేటాయించడం వల్ల మిగతా అన్ని వర్గాలు దూరమవుతాయని భావిస్తున్నారు. ఈ క్రమంలో మూడు టిక్కెట్ల ఖరారు తర్వాత కాంగ్రెస్ లో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. ఎలా చూసినా కాంగ్రెస్ అభ్యర్థుల కసరత్తు దారి తప్పిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. బీజేపీ ఎంపీ అభ్యర్థుల మార్పు అంశం మరోమారు చర్చనీయాంశమవుతున్నది. పెద్దపల్లిలో గోమాస శ్రీనివాస్ స్థానంలో సిట్టింగ్ ఎంపీ నేతకాని వెంకటేశ్‌ను బరిలోకి దింపాలని యత్నిస్తోంది. ఆ దిశగా ఢిల్లీ నాయకత్వం వడివడిగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. అభ్యర్థుల ప్రచారంపై నిఘా పెట్టిన నాయకత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు ప్రచారం జరుగుతున్నది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కూడా తన నియోజకవర్గాన్ని, హైదరాబాద్‌ను విడిచి ఎక్కడకు వెళ్లడం లేదు. పెద్దపల్లి నుంచి ఆ పార్టీ తరపున బరిలో దిగిన శ్రీనివాస్ బలమైన అభ్యర్థి కాదనీ, ప్రచారంలోనూ వెనుకబడుతున్నాడని అమిత్‌షా టీమ్ గుర్తించిందని చెబుతున్నారు. ఆ నియోజకవర్గంలో సొంత పార్టీ నుంచి వివేక్ పోయిన తర్వాత బీజేపీకి పెద్దపల్లిపై పెద్దగా పట్టు లేకుండా పోయింది. వివేక్ కాంగ్రెస్‌కుపోయి ఎమ్మెల్యేగా గెలుపొందాడు. ఆయన కొడుకు గడ్డం వంశీ పెద్దపల్లి ఎంపీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మారాడు. గులాబీ పార్టీలో సీటు దక్కదనే నిర్ధారణకు వచ్చిన సిట్టింగ్ ఎంపీ నేతకాని వెంకటేశ్ కాంగ్రెస్‌లో చేరాడు. నేతకాని వెంకటేశ్‌కు కాంగ్రెస్‌లోనూ నిరాశే ఎదురైంది. నేతకాని వెంకటేశ్‌ను బీజేపీ దగ్గరకు తీసుకుంటున్నది. ఆ నియోజకవర్గం నుంచి ఆయన్ను అభ్యర్థిగా ప్రకటించే అవకాశముందనే చర్చ పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తున్నది. పెద్దపల్లి అభ్యర్థి మార్పుపై రెండు, మూడు రోజుల్లో మరింత క్లారిటీ వచ్చే అవకాశముంది. నల్లగొండ పార్లమెంట్ స్థానం నుంచి బరిలో నిలిచిన సైదిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఆ జిల్లా యంత్రాంగం అంగీకరించే పరిస్థితిలో లేదు. రాష్ట్ర నాయకత్వంలోని కొందరు కీలక నేతలు కూడా ఆయన అభ్యర్థిత్వాన్ని నేటికీ బలంగా వ్యతికిస్తున్నారనే ప్రచారముంది. ఆర్థిక అంగుఅర్భాటాలున్న తేరా చిన్నపురెడ్డినిగానీ, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బలమైన ఓటుబ్యాంకు ఉన్న బీసీ సామాజిక తరగతికి చెందిన రామరాజు యాదవ్‌ను గానీ బరిలో దింపాలనే ఒత్తిడి రాష్ట్ర నాయకత్వంపై ఉంది. ఈ డైలమాలు ఇలా కొనసాగుతున్నాయి. ఫలితం ఎలా ఉన్నా..కేసీఆర్ మాత్రం కన్ ఫ్యూజన్ లేకుండా రాజకీయాలు చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నిస్థానాలు వస్తాయన్న సంగతిని పక్కన పెడితే.. రాజకీయ వ్యూహాల్లో మాత్రం కేసీఆర్ అందరి కంటే ముందున్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజం. గెలిచినప్పుడు అపర చాణక్యుడంటారు.. ఓడిపోతే ఇదేం వ్యూహం అంటారు. అందుకే.. ఫలితాలతో సంబంధం లేకుండా చూస్తే. కేసీఆర్ చాలా వేగంగా ఉన్నట్లే లెక్క.

## ఆదిలాబాద్ లో భానుడి భగ భగ... అల్లాడిపోతున్న ప్రజలు

అదిలాబాద్, ఏప్రిల్ 20 తెలంగాణలో కొద్ది రోజులుగా ఎండలు ముదురడంతో మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్ లలో ప్రజలు తల్లడిల్లి పోతున్నారు. మంచిర్యాల జిల్లా ఓసీపీల్లో కార్మికులు వేడికి అల్లాడుతున్నారు.బెల్లంపల్లి రీజియన్ లోని బెల్లంపల్లి, మందమర్రి , శ్రీరాంపూర్ ఏరియాల్లో ఉన్న ఐదు ఓసీపీల్లో 20 రోజుల క్రితం 38 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తరువాత ఒక్కసారిగా పెరిగాయి.ప్రస్తుతం రీజియన్లోని ఓసీపీల్లో సరాసరిగా 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదువుతోంది. దీంతో కార్మికులు పని చేయడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వేడిగాలులు, తీవ్ర ఉక్కపోతతో అల్లాడుతున్నారు. సాధారణ ప్రాంతాలతో పోల్చితే కోలైమైనింగ్ ఉన్న చోట ఉష్ణోగ్రత రెండు మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతుంది.భూగర్భ గనుల్లో పనిచేసే కార్మికులకు డ్యూటీకి వచ్చి పోయేటప్పుడే తప్ప లోపలికి వెళ్లిన తరువాత ఏమాత్రం బయటి వాతావరణంతో సంబంధం ఉండదు. కానీ ఓసీపీల్లో కార్మికులంతా ఆరు బయట ఉండి పని చేయాల్సి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో వీరు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ఉదయం 11 గంటలకే భానుడు ప్రతాపం చూపెడుతున్నాడని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.. ప్రతీ వేసవిలో కంపెనీ ఉపశమన చర్యలు చేపడుతుంది. ఈసారి ముందే ఎండలు మండుతున్నందున యాజమాన్యం వేసవి ఉపశమన చర్యలు మరిన్ని చేపట్టాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఎండల తీవ్రతకు కార్మికుల హాజరు శాతం కూడా పడిపోతుంది.ఉమ్మడిదల బజ్జీలలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణము కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి.గత వారంలో నాలుగు డిగ్రీలు సెల్సియస్ అధికంగా నమోదుకోవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ లో 45.2 డిగ్రీల గరిష్ట ఉషనోగ్రత నమోదైంది. ద్రోని ప్రభావం అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కూడా పడ్డాయి . మంచిర్యాల జిల్లాలో కొలబెల్ట్ ప్రాంతం నిప్పుకుండంలా మారాయి. మండల ప్రజలు ఇప్పటికీ ఇద్దరు వ్యక్తులు ఎండ దెబ్బ బారినపడి చనిపోయారు.జిల్లాలోని పలు 45 డిగ్రీల దాటిన ప్రాంతాల్లో వృద్ధులు, చిన్నారులు,రోగులకు ముప్పు పొంచి ఉందని జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా ఉన్నతాది కారులు సూచిస్తున్నారు.ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రాంతాలను అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ వడగాలు ముప్పునకు సంబంధించి ఆరేంజ్ హెచ్చరికలు జారీ చేసింది.పలు ప్రాంతాల్లో ఉరుములు,మెరుపులు ఈదురుగాలుల్లతో కూడిన మోస్తార్ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# విద్య పేరుతో నకిలీ సర్టిఫికెట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 20 ఫేక్? డిగ్రీలు, ఫేక్? సర్టిఫికేట్లు, ఫేక్ డాక్టరేట్ల వ్యవహారం ఈ మధ్య కాలంలో నిత్యం వార్తల్లో నిలుస్తోంది. 'విద్య' పేరుతో కొందరు చేస్తున్న పనులకు.. చాలా మంది ప్రజలు మోసపోతున్నారు. హైదరాబాద్?లో తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి వెలుగులోకి వచ్చింది.హైదరాబాద్?కు చెందిన పరంజిత్? కౌర్?కు గత నెల 31న ఒక ఫోన్? కాల్? వచ్చింది. హైదరాబాద్?లో ఒక ఈవెంట్? జరుగుతోందని, అందులో ప్రముఖులకు, విద్యావేత్తలకు 'డాక్టర్? ఆఫ్? ఎమినెన్స్?' టైటిల్?తో సత్కరిస్తున్నామని ఓ వ్యక్తి ఫోన్?లో చెప్పాడు. ఈ ఈవెంట్?.. ఈ ఏడాది మే 20-25 మధ్యలో ఉంటుందని, ఆమె కూడా జాయిన్? అవ్వాలని సూచించి, ఒక గూగుల్? ఫార్మ్? పంపించారు. ఆ గూగుల్? ఫార్మ్?లో రిజిస్ట్రేషన్? చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఫోన్? చేసిన వారు.. ఒక? కమ్యూనిటీ (సోషల్ మీడియా) యాప్?ని ఇన్?స్టాల్? చేసుకోవాలని కూడా చెప్పారు. ఆమె సదరు? యాప్?ని ఇన్?స్టాల్? చేసుకుని, తన బేసిక్? వివరాలను అందించారు. వారు చెప్పినట్టే.. ఒక ఇంట్రడక్షన్? లెటర్? క్రియేట్? చేసుకున్నారు. లింక్? చివర్లో.. రూ. 500 కట్టాలని ఉండటంతో, ఆమె ఆ డబ్బులను కట్టారు.అలా.. గూగుల్? ఫార్మ్?ని ఫిల్? చేసిన తర్వాత.. పరంజిత్? కౌర్?ని ఒక వాట్సాప్? గ్రూప్?లో యాడ్? చేశారు. ఆ గ్రూప్?ని.. సునీల్? దుబే అనే వ్యక్తి.. 2024 మార్చ్? 23న క్రియేట్? చేసినట్టు తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా.. చాలా మంది ఆ గ్రూప్?లో సభ్యులుగా ఉండటాన్ని గుర్తించారు. గ్రూప్?లో జాయిన్? అయితే.. సర్టిఫికేట్లు ఇస్తామని.. సభ్యులకు ఆ గ్రూప్? నడుపుతున్నవారు చెప్పారు. ఇక ఈ గ్రూప్?లో జాయిన్? అయిన మొదటి 100 మందికి 'డాక్టర్? ఆఫ్? ఎమినెన్స్?' బహుకరిస్తామని అన్నారు. పరంజిత్? కౌర్?ని కూడా ఎంపిక చేశారు.ఆ మరుసటి రోజు.. విక్రమ్?శిల యూనివర్సిటీ సెలక్షన్స్? అంటూ.. వాట్సాప్? గ్రూప్?లో హడావుడి మొదలైంది. కానీ.. అడ్మిన్? వైఖరిని పరిశీలించి పరంజిత్? కౌర్?కు అనుమానాలు మొదలయ్యాయి. అసలు.. ఈ విక్రమ్?శిల యూనివర్సిటీ ఎక్కడుంది? అని వెతికే ప్రయత్నం చేశారు. కానీ.. అసలు ఆ యూనివర్సిటీయే లేదని తెలుసుకుని షాక్? అయ్యారు. ఇలా.. గుర్తింపు పత్రాలు, సర్టిఫికేట్లు ఇస్తామని కొందరు ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె అర్థం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా చాలా మంది దీనికి మోసపోతున్నారని ఆమెకు అర్థమైంది.ఈ విక్రమ్?శిల యూనివర్సిటీపై ఇప్పటికే చాలా కేసులు ఉన్నట్టు తెలుస్తోంది. సాక్షాత్తూ రాష్ట్రపతి పేరు వాడుకుని మోసాలకు దిగడంతో కేసులు కూడా నమోదయ్యాయి. అలాగే యూజీసీ కూడా ఈ ఫేక్ యూనివర్శిటీకి నోటీసులు జారీచేసింది. ఇదొక 100 పర్సెంట్? డిజిటల్? యూనివర్సిటీ అని కొందరు ప్రమోట్? చేస్తున్నారు. కానీ ఇదొక ఫేక్? వర్సిటీ అని గతంలో కేసులు కూడా నమోదయ్యాయి. ఇందుకు సంబంధించి.. కొన్నేళ్ల క్రితం హరియాణా, దిల్లీలో పలువురిని అరెస్ట్? కూడా చేశారు. కానీ వారి కార్యకలాపాలకు ముగింపు పడలేదనడానికి.. హైదరాబాద్?లో జరిగిన తాజా ఘటన ఒక ఉదాహరణ.ఇలాంటి ఫేక్? వర్సిటీల గురించి సునిల్? దూబేని నిలదీశారు పరంజిత్? కౌర్?. ఫలితంగా.. ఆమెను వెంటనే గ్రూప్?లో నుంచి తొలగించారు.ఇలాంటి స్కామ్?లతో ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలి. వీటిని అరికట్టేందుకు పోలీసులు ఎంతో ప్రయత్నిస్తున్నారు. కానీ ప్రజలు సైతం చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎవరికైనా డబ్బులిస్తున్నా లేదా ఎవరైనా సమాచారం ఇస్తున్నా.. ఒకటికి రెండుసార్లు అన్ని వివరాలను పరిశీలించాలి. ఉన్న సమాచారంపై నమ్మకం ఉంటే, అప్పుడే.. ముందడుగు వేయాలి. లేకపోతే.. ఇలాంటి ఆన్?లైన్? ఎడ్యుకేషన్? స్కామ్?లకు బలైపోతారు!

# వరంగల్ లో మళ్లీ డైలాగ్ వార్ రాజయ్య వర్సెస్ శ్రీహరి

వరంగల్, ఏప్రిల్ 20 : చిరకాల రాజకీయ ప్రత్యర్థుల మధ్య మళ్లీ మాటల యుద్ధం మొదలైంది. రెండు దశాబ్దాలకు పైగా ఒకే నియోజకవర్గంలో శత్రువులుగా ఉన్న ఆ ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. వారే ఉమ్మడి వరంగల్ జిల్లా కు చెందిన ఇద్దరు మాజీ ఉపముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య. పార్లమెంటు ఎన్నికల వేల ఇద్దరు మాజీ ఉపముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య లు విమర్శల దాడి మొదలుపెట్టారు. ఎన్నికల ప్రచార వేదికలపై ఒకరిపై ఒకరు మాటల దాడులకు దిగుతున్నారు. కబడ్డీ ఆడుతా అని రాజయ్య అంటే... దళిత బంధులో అవినీతి పరుడివి నీ అంతూ చూస్తానంటూ కడియం అంటున్నారు.కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య లు స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో 25 సంవత్సరాలుగా రాజకీయ ప్రత్యర్థులుగా కొనసాగుతూ వస్తున్నారు. ఇద్దరి నేతలు స్టేషన్ ఘన్ పూర్ నుండే రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. కడియం శ్రీహరి టిడిపి నుండి ప్రారంభించగా. తాటికొండ రాజయ్య కాంగ్రెస్ పార్టీ నుండి తన రాజకీయాన్ని ప్రారంభించారు. ఇద్దరిది ఒకటే నియోజకవర్గం కావడంతో రాజకీయ ప్రత్యర్థులుగా మారుతూ వచ్చారు. అయితే ఇద్దరు 2010 వరకు వేరు వేరు పార్టీల్లో ఉన్న శ్రీహరి, రాజయ్య లు రాజకీయ విమర్శల వరకే పరిమితమయ్యారు.కడియం శ్రీహరి చేతిలో పరాజయం పాలవుతూ వచ్చిన తాటికొండ రాజయ్య మొట్టమొదటిసారిగా 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా స్టేషన్ ఘన్పూర్ నుండి విజయం సాధించారు. 2011లో తెలంగాణ ఉద్యమం, అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో రాజయ్య కాంగ్రెస్ ను వీడి టీ ఆర్ ఎస్ లో చేరారు. కొద్ది రోజులకే తెలంగాణ లో టీడిపి తుడిచి పెట్టుకుపోవడంతో కడియం శ్రీహరి సైతం అప్పటి టీ అర్ ఎస్ లో చేరారు. దీంతో ఇద్దరు ప్రత్యర్థులు ఒకే పార్టీ నేతలు అయ్యారు.తాటికొండ రాజయ్య 2009, 2012 ఉపఎన్నిక, 2014 2018 ఎన్నికల్లో వరుసగా ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 లో రాజయ్య తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి అయ్యారు. ఏడాది లోగా రాజయ్యను పదవి నుండి తప్పించి కడియం ను ఉపముఖ్యమంత్రి చేయడంతో అప్పటి నుండి ఇద్దరి మధ్య మళ్లీ వార్ మొదలైంది. నివురు గప్పిన నిప్పులా కోపం ఉన్న అధినేత కేసీఆర్ భయంతో విమర్శలు చేసుకోకపోయిన ఎడముఖం... పెడముఖం లా ఉంటూ వచ్చారు ఇద్దరు నేతలు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ అధినేత తాటికొండ రాజయ్యను కాదని కడియం శ్రీహరికి స్టేషన్గన్పూర్ టికెట్ కేటాయించారు దీంతో ఇద్దరి మధ్య మళ్లీ వార్ మొదలైంది ఉపముఖ్యమంత్రి పోవడానికి ఎమ్మెల్యే టికెట్ రాకపోవడానికి కడియం శ్రీహరి కారణమని రాజయ్య మాటల దాడి చేశారు నా దాడి కాస్త వ్యక్తిగత విమర్శలు వరకు వెళ్లి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. పార్టీకి నష్టం జరుగుతుందని కేసీఆర్ ఇద్దరి మధ్య సయోధ్య కుదుర్చి రాజయ్య కు ఎంపీ టిక్కెట్ హామీ ఇచ్చారు. బీ అర్ ఎస్ అధికారాన్ని కోల్పోవడం, ఎంపీ టిక్కెట్ రాదని భావించిన రాజయ్య రెండు నెలల క్రితం బీ ఆర్ ఎస్ ను వీడారు. కొద్దిరోజుల క్రితం కడియం శ్రీహరి సైతం బీ ఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. కే సీ ఆర్ రాజయ్య ను పార్టీ లోకి ఆహ్వానించడం తిరిగి పార్టీలో చేరి నియోజకవర్గానికి వచ్చిన రాజయ్య ప్రత్యర్ధి కడియం పై విమర్శలు మొదలు పెట్టారు. బ్లాక్ మెయిల్, వెన్నుపోటు రాజకీయాల్లో కడియం శ్రీహరి దిట్ట అని రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన ఎన్టీఆర్, కేసీఆర్ లకు మోసం చేశారని రాజయ్య విమర్శించారు. నిన్నటికి నిన్న కబడ్డీ ఆడిస్తానని డైపర్లు వేసుకోవాలని రాజయ్య కడియం శ్రీహరిపై విరుచుకుపడ్డారు. కడియం శ్రీహరి సైతం దళిత బందు అక్రమార్కుడని ఇక చూసుకుందామని కడియం శ్రీహరి సైతం ఎదురుదాడి మొదలుపెట్టారు. ఎన్నికలవేళ కడియం తాటికొండల మాటల దాడి తారాస్థాయికి చేరనుంది.

# రేవంత్ పరువు నిలబడుతుందా

హైదరాబాద్, ఏప్రిల్ 20, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీలో కుదురుకున్నారు. ఆయనకు ప్రస్తుతం పార్టీలో మరో నేత పోటీలో లేనే లేరు. ఎన్నికలకు ముందు బాహాటంగా విమర్శించిన నేతలు సయితం ఇప్పుడు రేవంత్ పై పదే పదే ప్రశంసలు కురిపిస్తున్నారు. హైకమాండ్ వద్ద మంచి మార్కులే కొట్టేశారు. రేవంత్ సారధ్యంలోనే పార్టీ పదేళ్ల తర్వాత అధికారంలోకి రావడంతో సహజంగా హైకమాండ్ కూడా ఆయన మాటకు విలువిస్తుంది. అందుకే ఆయన చెప్పిన వాళ్లకే లోక్ సభ టిక్కెట్లు కూడా ఇచ్చారంటారు. పట్టుబట్టి కొన్ని స్థానాలకు ఆయన తాను ప్రతిపాదించిన వారి పేర్లను రేవంత్ రెడ్డి రెడ్డి ఒకే చేయించుకుని వచ్చారంటే నమ్మకం ఆయన అలా సంపాదించుకున్నట్లే లెక్క. అయితే ఇప్పుడే పూర్తి కాలేదు. పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలను సాధించపెట్టడం కూడా ఆయన భుజస్కంధాలపైనే ఉంది. నేతలందరితో కలుపుకుని పోతూ వారి సహకారంతో అత్యధిక స్థానాల్లో విజయం సాధించాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మంత్రి పదవులు ఇంకా భర్తీ చేయాల్సి ఉంది. లోక్ సభ ఎన్నికల తర్వాత వాటిని భర్తీ చేస్తామని, అందరూ కష్టించి పనిచేయాలని నేతలకు ఎవరికి వారిని ఉత్సాహపరుస్తున్నారు. తెలంగాణ శాసనభ ఎన్నికలు జరిగిన వందరోజుల్లోనే పార్లమెంటు ఎన్నికలు జరుగుతుండటంతో ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఎక్కువ స్థానాలు సాధిస్తుందని టెన్ జన్ పథ్ కూడా లెక్కలు వేసుకుంటుందట. కానీ ఏమాత్రం తేడా వచ్చినా సరే.. రేవంత్ పదవికి ఎసరు వచ్చినా ఆశ్చర్యం లేదన్న ప్రచారాన్ని ఆయన ప్రత్యర్థులు జోరుగా చేస్తున్నారు. అయితే ప్రస్తుతమున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడపాలన్నా, ఇతర పార్టీలలోకినేతలు వెళ్లకుండా చూడాలన్నా రేవంత్ రెడ్డి వంటి లీడర్ అవసరమని పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తుంది. ఏమాత్రం తప్పుడు నిర్ణయం ఢిల్లీ పెద్దలు తీసుకుంటే తెలంగాణలో ప్రభుత్వంపై ప్రభావం చూపే అవకాశముందని కూడా చెబుతున్నారు. ప్రభుత్వాన్ని కూల్చేయడానికి కాచుక్కూర్చున్న వారికి కాంగ్రెస్ అధినాయకత్వం ఆ అవకాశం ఇవ్వదని గట్టిగా రేవంత్ సన్నిహితులు నమ్ముతున్నారు. అందుకే రేవంత్ రెడ్డికి ఫలితాలతో పెద్దగా ఆందోళన చేయాల్సిన అవసరం లేదన్న వాదన కూడా వినిపిస్తుంది. ఎందుకంటే రేవంత్ ను కదిలిస్తే మరొక సమర్థమైన నేత వచ్చి కుదురుకోవడానికి ఇబ్బంది పడతారన్నది అంతే వాస్తవం. ఈ పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి పదవికి ముప్పు వచ్చే అవకాశం మాత్రం ఇంచుకూడా లేదన్నది ఆయన సన్నిహితుల వాదనగా వినిపిస్తుంది. కానీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ కు తక్కువ స్థానాలు వస్తే మాత్రం రేవంత్ పరపతి ఢిల్లీ స్థాయిలో తగ్గే అవకాశాలున్నాయని, అప్పుడు ఏ విషయంలోనైనా రేవంత్ చెప్పే మాటలకు విలువఉండదన్న అభిప్రాయం మాత్రం ఉంది. అందుకే రేవంత్ రెడ్డి కనీసం పది నుంచి పన్నెండు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేలా వ్యూహరచన చేస్తున్నారు. అందుకోసం ఆయన ప్రతి నియోజకవర్గానికి తనకు అత్యంత నమ్మకమైన నేతలను నియమించుకుని ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరి ఏం జరుగుతుందన్నది జూన్ 4వ తేదీన మాత్రమే చూడాల్సి ఉంటుంది.

## రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 20,గ్రేటర్ హైదరాబాద్?లో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ కొనసాగుతోంది. శుక్రవారం మధ్నాహ్నం 4053 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ మైలురాయిని అధిగమించిది. 2023 ఏప్రిల్ 18న గరిష్ట డిమాండ్ 3471 మెగావాట్లు మాత్రమే ఉండేది. గత ఏడాదితో పోల్చితే ప్రస్తుతం 582 మెగవాట్ల విద్యుత్తు డిమాండ్ పెరిగినప్పటికీ విద్యుత్తు అధికారులు ఏలాంటి అంతరాయం లేకుండ నిరంతరం సరఫరా చేశారు. అన్ని కేటగిరీల విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరాను అందిస్తున్న విద్యుత్ శాఖకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. రాబోవు మే నెలలో విద్యుత్ డిమాండ్ మరింతగా పెరిగే అవకాశమున్నందున, విద్యుత్ సిబ్బంది, అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ, ఇదే విధంగా సేవలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని సూచించారు

# సినిమా



## పారిజాత పర్వం రిపోర్ట్



కంటెంట్ తప్ప ఇంక దేన్నీ నమ్ముకోవడానికి వీల్లేని చిన్న సినిమాలకు ఓపెనింగ్స్ తెచ్చుకోవడమే గండంగా మారిన తరుణంలో పారిజాత పర్వం అంతో ఇంతో ఒక వర్గం ప్రేక్షకుల్లో ఆసక్తి రేపింది. సునీల్, హర్ష చెముడు లాంటి తెలిసిన క్యాస్టింగ్ తో పాటు యూట్యూబ్ నుంచి సిల్వర్ స్క్రీన్ కు వచ్చిన చైతన్య రావు హీరోగా సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో రూపొందింది. ఖచ్చితంగా మెప్పిస్తుందనే నమ్మకంతో ముందు రోజు రాత్రే ప్రీమియర్లు వేశారు. నిన్న బాక్సాఫీస్ వద్ద చెప్పుకోదగ్గ పోటీ ఉన్నప్పటికీ కాస్త దృష్టిలో ఉన్నది ఈ మూవీనే. వెరైటీ టైటిల్ తో వచ్చిన పారిజాత పర్వం ఎలా ఉందంటే. డైరెక్టర్ కావాలనే లక్ష్యంతో హైదరాబాద్ లో కాళ్లరిగేలా తిరుగుతున్న చైతన్య(చైతన్య రావు)కు అవమానాలు తప్ప అవకాశాలు రావు. ఎందరు ఎగతాళి చేసినా స్నేహితుడు హర్ష(హర్ష చెముడు)నే హీరోగా పెట్టి తీయాలని కంకణం కట్టుకుంటాడు. భీమవరం నుంచి వచ్చి గ్యాంగ్ స్టర్ గా ఎదిగిన బార్ శీను(సునీల్) బయోపిక్ ని ఎంచుకుంటాడు. డబ్బు కోసం ఓ నిర్మాత(శ్రీకాంత్ అయ్యంగార్)భార్యను కిడ్నాప్ చేయాలని నిర్ణయించుకుంటాడు. ఈలోగా శీనుతో పాటు ఇతర గ్యాంగులు రంగంలోకి దిగుతాయి. అయోమయం మొదలవుతుంది. చివరికి చైతన్య అనుకున్నది సాధించాడా లేదా అనేది స్టోరీ. ఫస్ట్ హాఫ్ నుంచే విపరీతమైన సాగతీతతో పాటు అక్కర్లేని సన్నివేశాలతో దర్శకుడు సంతోష్ సహనానికి పెద్ద పరీక్ష పెడతాడు. ఆసక్తికరంగా ఉండాల్సిన స్క్రీన్ ప్లే నవ్వించని కామెడీతో విసిగిస్తుంది. పాత్రల తీరుతెన్నులు లాజిక్ కి దూరంగా చాలా సిల్లీగా అనిపిస్తాయి. దానికి తోడు అక్కడక్కడా నవ్వించిన హర్ష ఒకదశ దాటాక ఓవర్ అనిపించడం ముమ్మాటికీ క్యారెక్టరైజేషన్ లోపమే.

## మిరాయ్ అనుకున్న పని చేసిందోయ్



హనుమాన్ తర్వాత తేజ సజ్జ చేస్తున్న సినిమా మిరాయ్ టైటిల్ అనౌన్స్ మెంట్ నిన్న ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది ఏప్రిల్ 18 విడుదల చేయబోతున్నట్టు ఏకంగా సంవత్సరం ముందే ప్రకటించారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ ఎపిక్ ఫాంటసీకి ఈగల్ ఫేమ్ కార్తీక ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. షూటింగ్ కొంత భాగం ఆల్రెడీ పూర్తయిన సంగతి టీజర్ చూశాక అర్థమైపోయింది. చాలా క్వాలిటీ విజువల్స్ ని మంచి విఎఫెక్స్ జోడించి చూపించిన తీరు ఆశ్చర్యపరిచింది. అంత వేగంగా ఇలాంటి అవుట్ పుట్ అంటే సులభం కాదు. ఏ ఉద్దేశంతో అయితే మిరాయ్ ని పరిచయం చేశారో ఆ కార్యం నెరవేరుతోంది. హనుమాన్ హీరోగా తేజ సజ్జకు నార్త్ లో బాగా గుర్తింపు వచ్చింది. తన నెక్స్ట్ మూవీకి గ్యాప్ ఎక్కువగా వస్తున్నప్పుడు వాళ్ళు తనను మర్చిపోయే రిస్క్ ఉంది. ఇప్పుడు మిరాయ్ వల్ల దీని గురించిన చర్చ ఆడియన్స్ తో పాటు బాలీవుడ్ వర్గాల్లోనూ జరుగుతోంది. పెద్ద స్టార్ హీరోలకు మాత్రమే ఇంత బడ్జెట్ పెట్టే ఉత్తరాది పరిశ్రమకు, హీరో ఇమేజ్ కాకుండా కంటెంట్ మీద ఖర్చు పెట్టే టాలీవుడ్ ధోరణికి తేడా తెలుసుకుంటున్నారు. సబ్జెక్టులో సత్తా ఉంటే వందల కోట్లు వస్తాయని హనుమాన్, కాంతారలు నిరూపించాయి. సో ఇంకా చాలా టైం ఉంది కాబట్టి మిరాయ్ ప్రొడక్షన్ ని ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ అంచనాలు పెంచే దిశగా ప్లానింగ్ చేసుకుంటే రిలీజ్ నాటికి బిజినెస్ డిమాండ్ ఎక్కడికో వెళ్ళిపోతుంది. హీరో ఎవరనే దానితో సంబంధం లేకుండా క్రేజీ రేట్లు పెట్టి బయ్యర్లు కొంటారు. ఇప్పటికైతే 2025 ఏప్రిల్ 18 ఎవరూ లాక్ చేసుకోలేదు.

## ఒక్కడు పవర్ అలాంటిది మరి



ఏదైనా రీమేక్ పెద్ద విజయం సాధించినప్పుడు దాని క్రెడిట్ సగం ఖచ్చితంగా ఒరిజినల్ సృష్టించిన వాళ్లకు చెందుతుంది. ఇప్పుడీ ప్రస్తావన తేవడానికి కారణం ఒక్కడు. మహేష్ బాబుకి మాస్ లో మంచి పట్టు దక్కేలా చేసిన వాటిలో దీనికే మొదటి స్థానం. ఆ తర్వాత పోకిరి గురించి చెప్పుకోవచ్చు. గుణశేఖర్ దర్శకత్వంలో ఎంఎస్ రాజు నిర్మించిన ఒక్కడు ఎప్పటికీ మర్చిపోలేని బ్లాక్ బస్టర్ గా నిలిచిపోవడానికి కారణాలు అనేకం. కర్నూల్ ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్, హైదరాబాద్ చార్మినార్ సెటప్, ప్రకాష్ రాజ్ విలనీ, హీరోయిన్ భూమిక వీటన్నిటికి మించి మహేష్ బాబు ఆన్ స్క్రీన్ చరిష్మా చేసిన మేజిక్ అలాంటిది. తమిళంలో విజయ్ స్టార్ డం విపరీతంగా పెరగడంలో దోహదం చేసింది కూడా ఒక్కడు రీమేక్ గిల్లినే. తమిళనాడులో దీన్ని రేపు గ్రాండ్ గా రీ రిలీజ్ చేయబోతున్నారు. హంగామా ఏ స్థాయిలో ఉందంటే రెండు రోజుల ముందే బుక్ మై షోలో 60 వేల టికెట్లకు పైగా అమ్ముడుపోయాయి. ఒక్క చెన్నై నగరంలోనే 300కి పైగా షోలు వేస్తున్నారంటేనే క్రేజ్ ని అర్థం చేసుకోవచ్చు. ఒక్కడులాగే రీమేక్ లోనూ ప్రకాష్ రాజే విలన్ గా నటించగా భూమిక స్థానంలో త్రిష ఒదిగిపోయింది. విద్యాసాగర్ స్వరపరిచిన అపుడి పోడు అనే పాట మ్యూజిక్ లవర్స్ ని ఎంత ఊపేసిందో తెలిసిందే. ఇదంతా చెప్పడానికి కారణం ఒకటే. గిల్లి ఇంతగా అక్కడి వాళ్లకు కనెక్ట్ అయ్యిందంటే దానికి కారణం ఒక్కడే. పైపెచ్చు పోలికల పరంగా చూసుకున్నా తెలుగు వెర్షన్ ఇచ్చినంత ఎగ్జైట్ మెంట్, గ్రాండియర్ నెస్ తమిళంలో కనిపించదు. అయినా సరే బ్రహ్మరథం పట్టారంటే ఆ ఘనత గుణశేఖర్, పరుచూరి బ్రదర్స్, మణిశర్మలకు దక్కుతుంది.

## లియో మూవీలను అందుకే రిజెక్ట్ చేశా



తమిళ సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు కలిగిన హీరోలలో ఒకరు అయినటువంటి విశాల్ తాజాగా రత్నం అనే సినిమాలో హీరోగా నటించాడు. ఈ మూవీ కి కోలీవుడ్ ఇండస్ట్రీ లో మంచి గుర్తింపు కలిగిన దర్శకులలో ఒకరు అయినటువంటి హరి దర్శకత్వం వహించగా...

మోస్ట్ బ్యూటిఫుల్ నటీమని ప్రియ భవాని శంకర్ ఈ సినిమాలో విశాల్ కు జోడిగా నటించింది. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ మూవీ కి సంగీతం అందించాడు. ఈ మూవీ ని ఏప్రిల్ 26 వ తేదీన థియేటర్ లలో విడుదల చేయనున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడడంతో ఇప్పటికే ఈ మూవీ బృందం ఈ సినిమా యొక్క ప్రచారాలను మొదలు పెట్టింది. అందులో భాగంగా ఈ మూవీ నుండి అనేక ప్రచార చిత్రాలను విడుదల చేసింది. వాటికి మంచి రెస్పాన్స్ జనాల నుండి లభించింది. ఈ మూవీ విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రస్తుతం ఈ సినిమా హీరో అయినటువంటి విశాల్ అనేక ఇంటర్వ్యూవలలో పాల్గొంటూ వస్తున్నాడు. అందులో భాగంగా విశాల్ తాజాగా ఓ ఇంటర్వ్యూ లో పాల్గొన్నాడు. తాజా ఇంటర్వ్యూ లో భాగంగా విశాల్ తాను గతంలో కొన్ని సినిమాలను రిజెక్ట్ చేశాను. అలా వాటిని ఎందుకు రిజెక్ట్ చేయవలసి వచ్చింది అనే వివరాలను తెలియజేశాడు. తాజా ఇంటర్వ్యూ లో భాగంగా విశాల్ మాట్లాడుతూ ... నాకు గతంలో అల్లు అర్జున్ హీరోగా గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందిన వరుడు సినిమాలో ఆర్య చేసిన పాత్ర ఆఫర్ వచ్చింది. కానీ ఆ టైం లో నేను ఇతర మూవీ లతో బిజీగా ఉండడం వల్ల ఆ పాత్రను చేయలేకపోయాను అని చెప్పాడు. అలాగే విజయ్ హీరో గా లోకేష్ కనకరాజు దర్శకత్వంలో రూపొందిన లియో మూవీ లో అర్జున్ చేసిన పాత్ర ఆఫర్ మొదట నాకు వచ్చింది.

## బాలయ్య 109 టార్గెట్ సంక్రాంతి కాదు



బాలకృష్ణ దర్శకుడు బాబీ కలయికలో రూపొందుతున్న సినిమాకు ఎన్నికల కోసం బ్రేక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. వచ్చే నెల పదమూడు వరకు హీరో పాల్గొనే అవకాశం లేకపోవడంతో టీమ్ పూర్తయిన భాగానికి పోస్ట్ ప్రొడక్షన్ తో పాటు తదుపరి షెడ్యూల్స్ కి సంబంధించిన పనులను ప్లాన్ చేసుకోవడంలో బిజీగా ఉంది. కొంత లేట్ అయినా పర్వాలేదు అభిమానులు 2025 సంక్రాంతి బరిలో ఉండాలని కోరుకుంటున్నారు. పండగ సెంటిమెంట్ ని మరోసారి వాడుకుంటూ బ్లాక్ బస్టర్ కొట్టొచ్చని ఆశ పడుతున్నారు. అయితే బాలయ్య 109 టార్గెట్ సంక్రాంతి కావడం లేదు. ఎందుకంటే ఎలక్షన్లు పూర్తవ్వగానే వీలైనంత వేగంగా షూట్ చేసేలా బాబీ రెడీ అవుతున్నాడు. గత ఏడాది భగవంత్ కేసరి తరహాలో దసరాకు రిలీజ్ చేసే ఆలోచనలో సితార ఎంటర్ టైన్మెంట్స్ టీమ్ ఉందని ఇన్ సైడ్ టాక్. మరో బలమైన కారణం కూడా ఇక్కడ చెప్పుకోవాలి. ఇదే సంస్థ నుంచి వచ్చే సంవత్సరం సంక్రాంతికి రవితేజ- భాను భోగవరపు కాంబో మూవీని ఆల్రెడీ లాక్ చేశారు. ప్రాజెక్టు అనౌన్స్ మెంట్ రోజే రిలీజ్ గురించి స్పష్టంగా పేర్కొన్నారు. అంటే బాలయ్యది అంత ఆలస్యం కాదనే నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. కాకపోతే తేదీ ఎప్పుడనేది కొంత కాలం సస్పెన్సే. ఆగస్ట్ నుంచి డిసెంబర్ దాకా నెలకు రెండు మూడు క్రేజీ చిత్రాలు ఆల్రెడీ డేట్లను బ్లాక్ చేసుకుని ప్రకటనలు ఇచ్చాయి. మరికొన్ని పరిస్థితులను బేరీజు వేసుకుని అనౌన్స్ మెంట్ కు రెడీ అవుతున్నాయి. ఓజి, దేవర, పుష్ప 2, భారతీయుడు 2, కంగువా, సరిపోదా శనివారం, గేమ్ ఛేంజర్ తదితరాలన్నీ క్యూ కట్టి ఉన్నాయి. వీటిని పరిగణనలోకి తీసుకుంటూనే బాలయ్య 109కి బెస్ట్ డేట్ పట్టాలి. ఒకవేళ అనూహ్యంగా ఏదైనా జరిగి జనవరికి కర్చీఫ్ వేసిన రవితేజ తప్పుకుంటే అప్పుడు బాలకృష్ణ చిరంజీవిల పోటీని మరోసారి చూడొచ్చు. కానీ ఆ క్లాష్ ఈసారి ఉండకపోవచ్చు.

## సినిమాగా అల్లా.. హే అల్లా



టోని కిక్, సునీత మారస్యార్ హీరో, హీరోయిన్లుగా ఎ3 లేబుల్స్ బ్యానర్‌పై కొత్త చిత్రం శుక్రవారం ఫిల్మ్ నగర్ సన్నిధానంలో లాంఛనంగా ప్రారంభమైంది. బుల్లెట్ బండి లక్ష్మణ్ దర్శకత్వంలో గిరీష్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి రచయిత చిన్నికృష్ణ క్లాప్ కొట్టగా, ఏఐ ఫ్లెక్స్ ప్రదీప్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. రైటర్ వెలిగొండ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మాత గిరీష్ కుమార్ మాట్లాడుతూ, ”నాది కర్ణాటక. రామ్, లక్ష్మణ్ చేసిన ‘అల్లా హే అల్లా..’ పాట వినగానే నచ్చింది. అందులో సోల్ బాగా కనెక్ట్ అయ్యింది. ఎంటైర్ టీమ్‌ను కలిసి మాట్లాడినప్పుడు వారు చెప్పిన విషయాలు ఎంతో నచ్చి సినిమా చేయాలనుకున్నాను. ఏ 3 లేబుల్స్ బ్యానర్ పై తొలి సినిమా చేస్తున్నాను’ అని తెలిపారు. హీరో టోని కిక్, హీరోయిన్ సునీత మారస్యార్ మాట్లాడుతూ, ‘మా డైరెక్టర్ బుల్లెట్ బండి లక్ష్మణ్‌కి ధన్యవాదాలు. ఆయన చేసిన ‘అల్లా హే అల్లా..’ కాన్సెప్ట్‌తోనే ఇప్పుడు సినిమాను స్టార్ట్ చేశాం. మంచి కథ కుదిరింది. మమ్మల్ని నమ్మి ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు’ అని అన్నారు. డైరెక్టర్ బుల్లెట్ బండి లక్ష్మణ్ మాట్లాడుతూ, ‘సినీ ఇండిస్ట్రీలోకి ఎప్పుడో వచ్చి ఇబ్బందులు పడి వెనక్కి వెళ్లిపోయాం. అయితే జానపద పాటలు ద్వారా ప్రేక్షకుల ఆదరణ పొందాం. నాలోని సినిమా కలను గుర్తించిన మా నిర్మాత గిరీష్ కుమార్ సినిమా చేయటానికి ముందుకు వచ్చారు. ఆయన రుణ తీర్చుకోలేనిది. ఇది వరకు నాలుగు నిమిషాల్లోని పాటలో ఓ కథను చెప్పే ప్రయత్నం చేశాను. ఇప్పుడు మా నిర్మాత రెండు గంటల సినిమా చేయమని అడిగారు.



# క్రీడలు



## ఈసారి టైటిల్ గెలిచే టీం అదేనట?



ప్రేక్షకులందరికీ అదిరిపోయే ఎంటర్టైన్మెంట్ పంచుతూ ఎంతో ఉత్కంఠ భరితంగా సాగుతూ వస్తుంది ఐజూశ్రీ టోర్నీ. ఒక రకంగా దేశవ్యాప్తంగా కూడా ఎక్కడ చూసినా క్రికెట్ పండగ కొనసాగుతూ ఉంది అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఒక్క మ్యాచ్ కూడా మిస్ కాకుండా చూసేందుకు ప్రేక్షకులందరూ కూడా సిద్ధం అయిపోతున్నారు. మరోవైపు అద్భుతంగా ఆడుతున్న టీమ్స్ ను ఇక ప్రశంసిస్తూ ఉన్నారు అని చెప్పాలి. అయితే ఐపీఎల్ లో ఇప్పటికే అన్ని టీమ్స్ దాదాపుగా ఏడు మ్యాచ్లు ఆడాయి. దీంతో సగం ఐపీఎల్ పూర్తయినట్లే. ప్రస్తుతం ఉన్న పరిణామాల దృశ్య ఏ టీం ఐపీఎల్ టైటిల్ విజేతగా నిలుస్తుంది అనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. ఇక ఇదే విషయంపై ఎంతోమంది మాజీ ఆటగాళ్లు కూడా స్పందిస్తూ.. తమ అభిప్రాయాలను రివ్యూల రూపంలో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు అన్న విషయం తెలిసిందే. ఇక ఇలాంటి రివ్యూలు కాస్త తెగ హాట్ టాపిక్ గా మారిపోతున్నాయ్. అయితే ఇటీవల ఇదే విషయంపై క్రిక్ ట్రాకర్ వేసిన అంచనా ఒకటి వైరల్ గా మారిపోయింది. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టు టైటిల్ విజేతగా నిలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని క్రిక్ ట్రాకర్ తెలిపింది. ఆ జట్టు టైటిల్ సాధించేందుకు 19% అవకాశం ఉంది అంటూ పేర్కొంది. అలాగే సన్రైజర్స్ హైదరాబాద్ టైటిల్ సాధించేందుకు 14 శాతం ఛాన్స్ ఉందట. ఇక కోల్కతా నైట్రేటర్స్ కు 13 శాతం, చెన్నై సూపర్ కింగ్స్ కి 13, లక్నోకి 10, ఢిల్లీకి 9, ముంబైకి 7, గుజరాత్ కి ఆరు, పంజాబ్ కి ఐదు, బెంగుళూరుకి నాలుగు శాతం టైటిల్ గెలిచే ఛాన్స్ ఉంది అంటూ క్రిక్ ట్రాకర్ తెలిపింది. కాగా ఈ ఏడాది అటు రాజస్థాన్ రాయల్స్ ఎంత అద్భుతమైన ప్రస్థానం కొనసాగిస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటివరకు ఏడు మ్యాచ్లు ఆడిన జట్టు ఆరు విజయాలతో పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్ లో కొనసాగుతోంది.

## ఇండియా కెప్టెన్‌గా రిషబ్ పంత్..?



ఐపీఎల్ మ్యాచ్ ల ద్వారా అద్భుతమైన గుర్తింపును సంపాదించుకొని ఆ తర్వాత టీమ్ ఇండియాలో చోటు దక్కించుకున్న ప్లేయర్ లలో రిషబ్ పంత్ ఒకరు. రిషబ్ పంత్ టీమ్ ఇండియాలోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత కూడా తన అద్భుతమైన ప్రదర్శనతో జట్టుకు ఎన్నో విజయాలను అందించాడు.ఇక ఒక వైపు తన బ్యాట్ తో భారీ పరుగులను రాబడుతూ వచ్చిన రిషబ్ తన కీపింగ్ తో కూడా ఎన్నో పరుగులను ఆపి ఎన్నో విజయాలను తన జట్టుకు అందించి టీమిండియాలో కీలక పాత్రను పోషించాడు. ఇలా టీమ్ ఇండియా జట్టులో కీలక ఆటగాడిగా మారిన సమయం లోనే ఈయనకు రోడ్డు యాక్సిడెంట్ జరిగింది. అందులో గాయాల పాలు అయినా రిషబ్ కొంత కాలం పాటు మ్యాచ్ లకి దూరం అయ్యాడు. ఇకపోతే తిరిగి మళ్ళీ ప్రస్తుతం ఈయన (ఐ పీ ఎల్) మ్యాచ్ లను ఆడుతున్నాడు. అందులో భాగంగా ప్రస్తుతం ఈయన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. ఈయన కెప్టెన్సీ లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్రస్తుత మంచి ప్రదర్శననే కనబరుస్తుంది. ఇకపోతే తాజాగా (బీ సీ సీ ఐ) ఈయనను ఇండియా టీం కెప్టెన్ గా అనుకుంటున్నట్లు తెలుస్తోంది. అది ఏ సిరీస్ కి అని అనుకుంటున్నారా..? ఆ విషయాలు తెలుసుకుందాం. మరికొన్ని రోజుల్లోనే "టీ 20" వరల్డ్ కప్ జరగబోతున్న విషయం మన అందరికీ తెలిసిందే. అది ముగియగానే ఇండియా జట్టు జింబాబ్వే తో ఓ "టీ 20" సిరీస్ లో పాల్గొనబోతోంది. దీనికి కెప్టెన్ గా రిషబ్ పంత్ ను (బీ సీ సీ ఐ) ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే (బీ సీ సీ ఐ) అనేక కసరత్తులను చేసి రిషబ్ ను ఈ జట్టుకు కెప్టెన్ గా నియమించినట్లు తెలుస్తోంది. ఇకపోతే జింబాబ్వే పర్యటనకు భారత తృతీయ శ్రేణి జట్టును పంపియాలని (బీ సీ సీ ఐ) భావిస్తున్నట్లు సమాచారం.

## మరోసారి రెచ్చిపోయిన ధోని..!



ఇండియన్ క్రికెట్ టీమ్ కు ఎన్నో మ్యాచ్ లకి కెప్టెన్ గా వ్యవహరించి ఎన్నో విజయాలను అందించిన మిస్టర్ కూల్ ఎం ఎస్ ధోని ప్రస్తుతం (ఐపీఎల్) లో మ్యాచ్ లు ఆడుతూ ప్రేక్షకుల ,కు తన అభిమానులకు మంచి జోష్ ను ఇస్తున్న విషయం మన అందరికీ తెలిసిందే. కొంతమంది అయితే (ఐపీఎల్) ను ధోని ఉన్నాడు అనే వీక్షించే వారు కూడా ఉన్నారు. అలాంటి వారి కోసం ధోని కూడా తనదైన స్థాయిలో కష్టపడుతూ వారికి ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాడు. ఇకపోతే ధోని ఈ సీజన్ లో మాత్రం తన అద్భుతమైన ప్రదర్శనతో తన జట్టుకు మరియు తనను అభిమానించే ప్రేక్షకులకు మంచి ఎంటర్టైన్మెంట్ ను ఇస్తున్నాడు. ధోని ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ఆడుతున్న విషయం మన అందరికీ తెలిసిందే. ఇకపోతే దాదాపుగా ధోని చాలా లేటుగా బ్యాటింగ్ కి వస్తూ ఉంటాడు. దానితో ఈయన చివరి ఓవర్లలోనే బ్యాటింగ్ కి దిగుతూ ఉంటాడు. అయినప్పటికీ ధోని చాలా తక్కువ బంతుల్లో ఈ సీజన్ లో చాలా ఎక్కువ పరుగులను సాధిస్తూ వస్తున్నాడు. చెన్నై ఈ రోజు లక్నో తో తలపడిన విషయం మన అందరికీ తెలిసిందే. మొదటి నుండి కూడా ఈ రోజు మ్యాచ్ లో ధోని అద్భుతమైన బ్యాటింగ్ చేస్తే చూడాలి అని ఎంతో మంది అనుకున్నారు. అలాంటి ప్రదర్శననే ధోని ఈ రోజు చూపించాడు. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ భారీ స్కోరును ఏమీ నమోదు చేయలేదు. ఈ జట్టు 20 ఓవర్లు ముగిసే సరికి కేవలం 176 పరుగులు మాత్రమే చేసింది. ఇకపోతే ఈ మ్యాచ్ లో ధోనీ మాత్రం తన విశ్వరూపాన్ని చూపించాడు. కేవలం 9 బంతుల్లోనే 3 ఫోర్లు , 2 సిక్సర్లతో 28 పరుగులకు రాబట్టాడు. ఇకపోతే ఇందులో ధోని కొట్టిన ఒక సిక్సర్ 101 మీటర్ల దూరంలో పడింది. ఇలా ఈ రోజు మాత్రం ధోనీ తన అద్భుతమైన ప్రదర్శనతో ప్రేక్షకులకు ఫుల్ జోష్ ను నింపాడు

## చెన్నైకు లక్నో చెక్

### ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపు



చెన్నై సూపర్ కింగ్స్‌కు లక్నో సూపర్ జెయింట్ చెక్ పెట్టింది. వరుసగా రెండు మ్యాచుల్లో గెలిచి ఫుల్ జోష్‌లో ఉన్న చెన్నైకు శుక్రవారం లక్నో కళ్లెం వేసింది. భారత్‌రత్న అటల్‌బిహారి వాజ్‌పేయి స్టేడియంలో శుక్రవారం జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 176పరుగులు చేయగా.. లక్నో జట్టు 19 ఓవర్లలో 2వికెట్లు కోల్పోయి 180పరుగులు చేసి సునాయాసంగా ఛేదించింది. లక్నో ఓపెనర్లు డికాక్(54), కెఎల్ రాహుల్(82) తొలి వికెట్‌కు 134పరుగుల భారీ భాగస్వామ్యాన్ని గెలుపులో కీలకపాత్ర పోషించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కెఎల్ రాహుల్‌కు లభించింది. అంతకుముందు చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్లు తొలుత తడబడ్డా.. చివర్లో చెలరేగాడు. 33 పరుగులకే ఓపెనర్లను కోల్పోయిన చెన్నై కోలుకోలేదు. శివం దూబే(3)ను స్టోయినిస్ తొలి బంతికే బోల్తా కొట్టించాడు. ఆ తర్వాత వచ్చిన ఇంప్యాక్ట్ ప్లేయర్ సమీర్ రిజ్వీ(0) భారీ షాట్ ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. దాంతో, 90 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన చెన్నై కష్టాల్లో పడింది. చెన్నై 5 వికెట్లు కోల్పోయాక ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా(57), ధోనీ(28) ధనాధన్ బ్యాటింగ్‌తో చెలరేగారు. దీంతో చెన్నై జట్టు గౌరవప్రద స్కోర్ చేసింది. లక్నో బౌలర్లు కృనాల్ పాండ్యకు రెండు, మొహిసిన్, యశ్ ఠాకూర్, రవి బిష్ణోరు, స్టొయినీస్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో లక్నో ధాటిగానే ఇన్నింగ్స్‌ను ఆరంభించింది. ఓపెనర్లు గట్టి పునాది వేసినా లక్ష్యానికి చేరువయ్యే క్రమంలో ఓపెనర్లు ఇద్దరూ ఔటయ్యారు. ఆ తర్వాత పూరన్(19), స్టొయినీస్(8) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి మ్యాచ్‌ను ముగించారు. దీంతో ఈ సీజన్‌లో లక్నో జట్టు నాల్గో విజయాన్ని సాధించి పాయింట్ల పట్టికలో ఐదోస్థానానికి ఎగబాకింది.


## అతడి బ్యాటింగ్ తో భయపడ్డాం.



పంజాబ్ కింగ్స్ బ్యాటర్ అషుతోష్ శర్మపై ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ప్రశంసలు కురిపించాడు. అషుతోష్ తన అద్భుత బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడని, ప్రతీ బంతిని బాది తమని భయపెట్టాడన్నాడు.ఇదో అద్భుతమైన మ్యాచ్ అని, అందరూ ఉత్కంఠకు గురయ్యారని హార్దిక్ తెలిపాడు. ఐపీఎల్ 2024లో భాగంగా గురువారం పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై 9 పరుగుల తేడాతో విజయం సాధించింది. చివరి నాలుగు ఓవర్లలో 28 పరుగులు చేయాల్సిన స్థితిలో పంజాబ్ సంచలన విజయం సాధించేలా కనిపించినా.. ఆఖర్లో పుంజుకున్న ముంబై అనూహ్య విజయాన్ని అందుకుంది. మ్యాచ్ అనంతరం ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ%ొ% 'ఇది అద్భుత మ్యాచ్. ప్రతిఒక్కరు ఉత్కంఠకు గురయ్యారు. ఈ మ్యాచ్ ప్రతీ ఒక్కరి సత్తాకు పరీక్షగా నిలుస్తుందని మ్యాచ్‌కు ముందే చెప్పా. సహజంగా మ్యాచ్‌లో మనమే ముందున్నామని అనుకుంటాం. కానీ టీ20ల్లో మ్యాచ్ ఎప్పుడూ ఎలా టర్న్ అవుతుందో ఎవరూ ఊహించలేరు. విజయం సాధించే వరకు నమ్మకంగా ఉండలేం. అందుకే అప్రమత్తంగా ఉండాలి' అని అన్నాడు.

'అషుతోష్ శర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఆ పరిస్థితుల్లో వచ్చి ప్రతీ బంతిని బాదాడు. నాకు నమ్మశక్యంగా అనిపించలేదు. అషుతోష్ ఆట పట్ల సంతోషంగా ఉంది. అతడికి మంచి భవిష్యత్తు ఉంది. టైమ్ ఔట్‌లో మేం ఒకటే విషయం మాట్లాడుకున్నాం. చివరి వరకు అప్రమత్తంగా ఉండాలనుకున్నాం. కొన్ని ఓవర్లలో భారీగానే పరుగులిచ్చాం. ఏది ఏమైనప్పటికీ విజయం సాధించడం ఆనందంగా ఉంది. వచ్చే మ్యాచ్‌లలో మంచి ప్రదర్శన చేస్తాం' అని హార్దిక్ పాండ్యా చెప్పాడు.

## స్లో ఓవర్ రేటుకు బలైన మరో ఆటగాడు..!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొన్ని రోజుల క్రితమే ప్రారంభం అయిన విషయం మన అందరికీ తెలిసిందే . అందులో భాగంగా ఇప్పటికే చాలా మ్యాచ్ లు పూర్తయ్యాయి. ఆ మ్యాచ్ లలో కొన్ని జట్లు అద్భుతమైన ప్రదర్శనను కనబరుస్తూ ఉంటే ... కొన్ని జట్లు మాత్రం పేలవమైన ప్రదర్శన కనబరుస్తూ ఆ జట్టు యాజమాన్యానికి , ఆ టీం ను అభిమానించే ప్రేక్షకులకు తీవ్ర అసహనాన్ని మిగులుస్తున్నాయి. ఇకపోతే ఈ సారి భారీ అంచనాల నడుమ సీజన్ లోకి అడుగు పెట్టిన జట్లలో ముంబై ఇండియన్స్ జట్టు ఒకటి.ఈ జట్టు రోహిత్ శర్మ ను కాకుండా ఈ సీజన్ లో హార్దిక్ పాండ్యా ను కెప్టెన్ గా నియమించింది . హార్దిక్ పాండ్యా నేతృత్వం లో బరిలోకి దిగిన ముంబై జట్టు మొదట అపజాయలను ఎదుర్కొంది . కానీ ఈ జట్టు తిరిగి మళ్లీ ఫామ్ లోకి వచ్చి విజయాలను అందుకుం టుంది. ఇకపోతే నిన్న ముంబై జట్టు పంజాబ్ తో తలపడింది. ఇందులో ముంబై జట్టు పంజాబ్ పై గెలుపొందింది. కాకపోతే ముంబై జట్టు కెప్టెన్ అయినటువంటి హార్దిక్ పాండ్యా కు మాత్రం ఓ భారీ జరిమానా పడింది. నిన్నటి మ్యాచ్ లో స్లో ఓవర్ రేటింగ్ కారణంగా ఈ జట్టు కెప్టెన్ అయినటువంటి హార్దిక్ పాండ్యా కు (ఐ పీ ఎల్) బోర్డ్ 12 లక్షల జరిమానాన్ని విధించింది. ఇకపోతే ఈ సీజన్ లో రిషబ్ పంత్ రెండు సార్లు ఈ జరిమానా భారిన పడగా ... గిల్ ఒక సారి ఈ జరిమానా బారిన పడ్డాడు. ఇలా ఇప్పటికే ఈ సీజన్ లో అనేక మంది స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా బారిలో పడ్డారు.

## తూప్రాన్ వీరాంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు

### ఆదివారం నుండి ప్రారంభం.కలియుగ దైవం సామూహికసత్యనారాయణ వ్రతాలు ఆత్రేయ శర్మ.





మెదక్ తూప్రాన్ ఏప్రిల్ 20 ప్రజాబలం న్యూస్ :-తెలంగాణ రాష్ట్రంలో రెండవ కొండగట్టుగా పేరుగాంచిన ప్రకృతిపరమైన రమణీయమైన గుట్టలు పట్టణానికి ముఖ్యమైన పెద్ద చెరువు నీళ్లు ఒక ప్రక్కా పంట పొలాలు మధ్య వెలసిన మహిమగల తూప్రాన్ వీరాంజనేయ స్వామి ఆలయ మందిరం జయంతి ఉత్సవాలకు ముస్తాబయింది. తూప్రాన్ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ మాలదరణ మండల దీక్ష స్వాములు ఉదయాన్నే లేచి భక్తితో శ్రీ రామనామ స్మరణతో జపము ప్రదక్షణ ఆలయ మందిరం రామనామ ఆంజనేయ స్మరణతో మననతో ఈ ప్రశాంత వాతావరణంలో రామనామ స్మరణ మనసంతా రంజింప చేస్తుంది. చేర వచ్చిన భక్తులకు కోరినా కోరికలను తీర్చిన కలియుగ దైవం శ్రీ ఆంజనేయ స్వామిగా పేరుపొంది ఉన్నాడు .ఆలయ అర్చకులు హనుమాన్ గురుస్వాములు సలక ఆత్రేయ శర్మ , గడ్డం ప్రశాంత్ కుమార్, మల్లికార్జున్ గౌడ్ , శేఖర్ మాట్లాడుతూ దశాబ్దాల జీవన సమరంలో అలసి సొలసిన వారికి అలంబన ఇచ్చే ఆధ్యాత్మిక క్షేత్రమని ఇప్పటికీ కుల మత బేధములు లేకుండా స్వామివారిని కొలుస్తారని, గత 40 సంవత్సరాల నుండి హనుమాన్ జయంతి ఉత్సవాలు అశేష భక్తుల మధ్య ఇక్కడ ఘనంగా జరుపుతున్నామని, జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ సంవత్సరం హనుమాన్ జయంతి ఉత్సవాలను ఎంతో వైభవోపేతకంగా విద్యుత్ దీపాలు వీర జిమ్మే కాంతుల మధ్యలో అశేష జనవాహిని సమక్షంలో అంగరంగ వైభవంగా ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుందని ఆలయ అర్చకులు ఆత్రేయ శర్మ. గురువులు తెలిపారు.

## రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన ఆధార్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి కుక్కల నాగయ్య




ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాబలం) ఖమ్మం పార్లమెంటు ఎన్నికలో భాగంగా నామినేషన్ పర్వం జరుగుతుంది ఈ ప్రక్రియలో భాగంగా ఆధార్ పార్టీ పార్లమెంటు అభ్యర్ధి కుక్కల నాగయ్య రెండో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## గాంధేయవాదిపై గరళం చిమ్ముతారా ఇది ప్రజాస్వామ్యమా

**తుమ్మలపై దాడి యత్నాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి**

**జిల్లా నలుదిక్కుల అభివృద్ధి ప్రదాత మన తుమ్మల**

**ఈ దాడి యత్నం ప్రజాస్వామ్యంపై దాడి ప్రయత్నమే**

**ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డా.పులిపాటి**



ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాబలం) ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఆయనే చిరునామా జిల్లా కేంద్రం నుంచి ఏజెన్సీలోని గుండాల వరకు అభివృద్ధి పేరు చెబితే ఆ వెనుక తుమ్మల నాగేశ్వరరావు నామస్మరణే వినిపిస్తుంది. అలాంటి అభివృద్ధి కాముకుడిపై గరళం చిమ్ముతారా..? ఇది ఎంతటి దుర్మార్గం..? ఇది ప్రజాస్వామ్యమా..? రాచరికమా..? రాజకీయ దుర్మార్గులు చేసిన ఈ దుర్మార్గం నిజంగా ప్రజాస్వామ్యంపై దాడికి యత్నమేనని ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డా.పులిపాటి ప్రసాద్ అన్నారు.నిన్న మీడియాతో మాట్లాడుతూ జిల్లాను నలుదిక్కులా అభివృద్ధి చేయాలన్న ఏకైక లక్ష్యమే తప్ప ఆయన మనసులో ఎన్నడూ మరో ఆలోచన ఉండేది కాదు. గడిచిన 40 సంవత్సరాల కాలంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాతగా కీర్తి గడిస్తున్న తుమ్మలపై అఘాయిత్యానికి పాల్పడడం అనే ఆలోచన రావడమే అత్యంత హేయం. అవినీతి అక్రమాల మచ్చలేకుండా గాంధేయ సిద్ధాంతాన్ని నమ్మిన తుమ్మలపై దురాగతానికి పాల్పడాలన్న ఆలోచన సహించరానిది. అలాంటి దుర్మార్గపు దుశ్చర్యకి మన ప్రజాస్వామ్య దేశంలో సరైన శిక్ష పడాల్సిందే. నాలుగు దశాబ్దాల కాలంగా ఆయనతో నా సహచర్యం ఎన్నో అనుభవాల పుస్తకం. జిల్లా రాజకీయ అవనికపై మచ్చలేని చంద్రుడిగా కీర్తించబడుతున్న తుమ్మల పై అఘాయిత్య ప్రయత్నాన్ని ప్రతి ఒక్క రాజకీయ అభిమాని తెలంగాణలోని ప్రతి ఒక్క పౌరుడు ఖండించాల్సిందే. ఆ ప్రయత్నం చేసిన కారకుడికి శిక్ష పడాల్సిందేనని అన్నారు

## అడవి బిడ్డలపై అప్పటి సర్కారు తుపాకీ ఎక్కుపెట్టిన ఘటనకు 43 ఏళ్లు

అదిలాబాద్ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి పేరు వింటేచాలు అమరవీరుల స్థూపం.... సరిగ్గా 43 ఏళ్ల క్రితం.. 1981వ సంవత్సరం ఏప్రిల్ 20న జల్ ? జంగిల్ ? జమీన్ అనే నినాదంతో.. అటవీభూములపై హక్కులు కల్పించాలంటూ ఆదివాసీలు ఇంద్రవెల్లిలో సభ నిర్వహించారు. ఈ సభకు వేలాది సంఖ్యలో అదివాసులు తరలివచ్చారు. ప్రభుత్వం నుంచి సభకు అనుమతి లేదంటూ? సభను రద్దు చేసుకోవాలని పోలీసులు నిరాకరించారు. పోలీసుల హెచ్చరికలను లెక్క చేయని ఆదివాసీలు సభను నిర్వహించి తీరుతామని తేల్చి చెప్పారు. దీంతో వాగ్వివాదం జరిగింది. పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో పోలీసులు ఆదివాసీలు, గిరిజనులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో వందమందికి పైగా అమరులయ్యారు. ఆ ప్రాంతంగా ఆదివాసీల నెత్తుటితో తడిసి ఎర్రబడింది. మరికొంతమందికి తూటాలు దూసుకెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డారు. అయితే 13 మంది మాత్రమే చనిపోయారని నాటి సర్కార్ లెక్కలు వేసింది. కాల్పుల ఘటనతో అప్పటి ముఖ్యమంత్రి అంజయ్య ఇంద్రవెల్లి మండలం పిట్టబొంగరం గ్రామాన్ని సందర్శించారు. బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అయినా నేటికీ ఆ హామీలు నెరవేరలేదని ఆదివాసీలు పేర్కొంటారు. అలాగే అప్పట్లో కేంద్ర మంత్రిగా పనిచేసిన జైరాం రమేశ్ ఇంద్రవెల్లి స్తూపాన్ని సందర్శించారు. స్తూపాన్ని స్మృతివనంగా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా మారుస్తామని ప్రకటించారు. ఈ హామీ కూడా నెరవేరలేదు. మాజీ సీఎం కేసీఆర్ సైతం పలుమార్లు స్తూపం వద్ద నివాళులరి?పంచారు. అయినా అభివృద్ధికి నోచడం లేదని గిరిజనులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐన అమరులైన ఆదివాసుల కు ఆదుకోవాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు..రాజ్యం మారినా, రాజులు మారినా, పాలన మారినా, పాలించే వారు మారినా, వారి విధానాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. స్వరాష్ట్రంలోనైనా స్వేచ్ఛగా అమరులకు నివాళులర్పించుకుంటామని భావించిన ఆదివాసీల ఆశలు అడియాసలే అవుతున్నాయి.

# మతోన్మాద బిజెపిని ఓడించండి.

### బిజెపి అధికారంలోకి వస్తే దేశానికే ప్రమాదం.

### భువనగిరిలో సిపిఎం పోటీ, మిగతా చోట్ల ఇండియా కూటామి కి మద్దతు.

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు .వెంకటేష్




కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 20ఈరోజు స్థానిక కోతిరాంపూర్ లోని ముకుందలాల్ మిశ్రా భవన్ లో సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం వర్ణ వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్ మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశ సమగ్రతకు, సమైక్యతకు విఘాతం కలిగించే విధంగా మతోన్మాదాన్ని పెంచి పోషించిందని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజు పెంచుతూ పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్ని సర్వేలు బిజెపి, దాని మిత్రపక్షానికి 250 సీట్లు దాటవని చెబుతున్నా కానీ, తమ సొంత సోషల్ మీడియా లో ఫేక్ న్యూస్ కల్పితాలను జోడించి 400 సీట్లు వస్తాయని అబద్ధపు ప్రచారాలను చేస్తున్నారని అన్నారు. గడిచిన బిజెపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అమ్ముకుంటూ దేశ సంపదను దోచుకున్నారని అన్నారు.

బిజెపి అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలనే ఊడగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు సమైక్యంగా కులమతాల పట్టింపులు లేకుండా కలిసి,మెలిసి జీవిస్తున్న ప్రజల మధ్య భారత దేశ సాంప్రదాయానికి విఘాతం కలిగిస్తూ కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడపడానికి బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీల దగ్గర ఎలక్ట్రోల్ బ్రాండ్ల రూపంలో కోట్లాది రూపాయలు తీసుకొని, వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ పేదలపై పన్నులు వేసి అడ్డగోలుగా దోచుకున్నారని అన్నారు. బిజెపి వారికి దేశమంటే భక్తి లేదని కేవలం దేశభక్తి ముసుగులో దేశ సంపదను దోచుకుంటున్నారని అన్నారు. దేశంలో మోడీ గ్రాఫ్ పడిపోయిందని పార్లమెంటు ఎన్నికల్లో 200 సీట్లు కూడా దాటదని అన్నారు

సిపిఎం తెలంగాణ రాష్ట్రంలో భువనగిరి స్థానంలో పోటీ చేస్తుందని మిగతా 16 స్థానాలలో ఇండియా కూటమికి మద్దతు ఇస్తామని తెలిపారు. దేశంలో మోడీకి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరుగుతున్నాయని పంజాబ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల రైతులు ఢిల్లీ కేంద్రంగా రెండు సంవత్సరాల పాటు నల్ల చట్టాలను రద్దు చేయాలని ఆందోళన చేశారని, రైతు ఉద్యమాలపై ఉక్కు పాదం మోపిన నరేంద్ర మోడీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు.దేశవ్యాప్తంగా మోడీకి వ్యతిరేకంగా ఉన్న వారిని ఇడి, సి బి ఐ, సంస్థలను అడ్డుపెట్టుకొని అక్రమంగా జైల్లో వేస్తున్నారని మండిపడ్డారు. ఈవీఎం మిషన్లను ట్యాంపరింగ్ చేస్తూ వి.వి ప్యాడ్స్ ఓటింగ్ స్లిప్పులకు సరైన లెక్కలు రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు.మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించిన నరేంద్ర మోడీ పరామర్శించలేదని, క్రికెట్ మ్యాచ్ లను గంటల పాటు వీక్షించడానికి టైం దొరికింది, కానీ మహిళా సమస్యలపై స్పందించలేదని అన్నారు. భారతదేశానికి బంగారు పథకాలు అందించిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ లైంగికంగా వేధించిన అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదని, బిల్కిన్ భానో ను అత్యాచారం చేసిన దుండగులకు దండలు వేసి ఊరేగించిన నీచ చరిత్ర బిజెపిదని, బిజెపి హాయంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపిని ఓడించాలంటే ఉత్తర తెలంగాణలో బిజెపి కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని, కరీంనగర్ లో బండి సంజయ్ ని సిద్దిగా ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థికి తమ మద్దతు ఉంటుందని గడిచిన ఐదు సంవత్సరాలలో బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచకుండా మత రాజకీయాలు చేశారని, కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయపదం గడుపుకుంటున్నారని, కార్పొరేటర్ గా ఉన్నప్పుడు బండి సంజయ్ ఆస్తి ఎంత ఎంపిక గెలిచిన తర్వాత అతను అక్రమంగా సంపాదించిన ఆస్తి ఎంత అని గ్రానైట్ మాఫియా లేవీ కట్టడం లేదని ఫిర్యాదులు చేసి ఆగ మేఘాల మీద ప్రెస్ మీట్ లు పెట్టి అక్రమార్కులను జైల్లో వేస్తామని చెప్పి, వారి దగ్గర వేల కోట్ల ముడుపులు తీసుకుని సైలెంట్ అయింది వాస్తవం కాదా? అన్నారు.

కరీంనగర్ లో రైల్వే ఓవర్ బ్రిడ్జికి నిధులు లేకుండా, రైల్వే లైన్ కు అధిక నిధులు తేకుండా, స్థానిక సమస్యలను పట్టించుకోకుండా మళ్ళీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారనీ ప్రశ్నించారు. మతోన్మాద బిజెపి వైఖరిని ఎండగడుతూ జిల్లా వ్యాప్త క్యాంపెయిన్ చేపడుతున్నామని, వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సులు, బహిరంగ సభలు నిర్వహిస్తామని తెలిపారు.

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్ ని ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి,గుడికందుల సత్యం, జిమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్, సుంకరి సంపత్,ఎడ్ల రమేష్,

జి.రాజేశం,నరేష్ పటేల్, శీలం అశోక్, మక్కపల్లి పూజ, నాయకులు జి తిరుపతి, కోనేటి నాగమణి,కొప్పుల శంకర్,పున్నం రవి,గడ్డం శ్రీకాంత్, కొంపల్లి సాగర్, సంపత్ రావు,గుండేటి వాసుదేవ్, రాయికంటి శ్రీనివాస్,సాయి,శ్రీరాముల నారాయణ,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫాయిజన్ వలన అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..ప్రభుత్వ సంస్థల్లో చదివే విద్యార్థులఫాయిజన్ వలన అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

శనివారం నర్సాపూర్ (జి) కేజీవీబీ పాఠశాలలో వంటగది, డైనింగ్ హాల్, వంట కోసం ఉపయోగించే వాటర్ ట్యాంకును పరిశీలించి అధికారులకు ఆయన పలు సూచనలు చేసారు. ఫుడ్ ఫాయిజన్ వలన అస్వస్థతకు గురైన విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫుడ్ ఫాయిజన్ వలన అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం శుభ్రమైన భోజనం అందించాలని ఆదేశిచారు. భోజనానికి నాణ్యమైన కూరగాయలు, సరుకులనే వాడాలని అన్నారు. ఈ ఘటనకు సంబంధిచి నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఆ తర్వాత గ్రామంలోని మిషన్ భగీరథ నీటి ట్యాంకు పైకి ఎక్కి ట్యాంకును పరిశీలించారు, నీటి సరఫరాకి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు ప్రతీ ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిరంతరం నీటి ట్యాంకులను శుభ్రం చేస్తూ, క్లోరినేషన్ చేయాలనీ సూచించారు. అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేసి నీటి సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

అనంతరం కుంటాల మండలం ఆర్లి లోని రైస్ మిల్లును కలెక్టర్ సందర్శించి, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాన్ని, పూర్తయిన మిల్లింగ్ వివరాలను, మిల్లులోని ధాన్యం నిల్వలు, కెపాసిటీ తదితర అంశాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మిల్లులో పరిశుభ్రతతో పాటు ప్రభుత్వ నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆ తర్వాత నర్సాపూర్ (జి) మండలంలోని రాంపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపట్టనున్న పనులను రెండు వారాల్లోపు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, మరుగుదొడ్ల, నీటిసరఫరా, స్లాబ్ లీకేజి వంటి వంటి పనులు చేపట్టాలని సూచించారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, ప్రతి పోలింగ్ కేంద్రం లో విద్యుత్, వికలాంగులకు రాంప్ సౌకర్యం, మరుగుదొడ్లు, త్రాగు నీటి వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశిచారు.అనంతరం కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అనారోగ్యానికి గురికాకుండా పరిశుభ్రతను పాటించాలని సూచించారు.

అనంతరం నిర్మల్ పట్టణంలోని వైఎస్సార్ కాలనీ (సాయినగర్) లోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపట్టిన పనులు, విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన వివరాలు, సదుపాయాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో డీ.ఈ.ఓ రవీందర్ రెడ్డి, డి.ఎం అండ్ ఎచ్.ఓ ధన్ రాజ్, డి.ఎస్.ఓ నందిత, మిషన్ భగీరథ డి.ఈ సందీప్, మున్సిపల్ కమిషనర్ రాజు, మున్సిపల్ డీ ఈ సంతోష్, తహసీల్దార్లు శ్రీనివాస్, ఎజాస్, కేజీవీబీ ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో మార్పు వచ్చింది , కష్ట పడి పని చేద్దాం

అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ కు గుణపాఠం నేర్పాలి

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

ప్రజల అజెండానే మన అజండా

ఏన్కూరు లో జరిగిన ఏన్కూరు జూలూరుపాడు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎమ్మెల్సీ తాతా మధు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్







ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాబలం) ఏన్కూరు ఆలవికాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ను పార్లమెంట్ ఎన్నికల్లో మట్టికరి పించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఏన్కూరులోని కమ్మ కల్యాణ మండపంలో జరిగిన బీఆర్ ఎస్ పార్టీ ఏన్కూరు జూలూరుపాడు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు. కాంగ్రెస్ మోసం గ్రహించిన ప్రజలు పొరపాటు చేశామని గ్రహించి, పార్లమెంట్ ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజల ఆలోచన లో మార్పు వచ్చిందని, వారితో మమేకమై బూత్ స్థాయిలో కష్ట పడి పని చేస్తే మనదే విజయమన్నారు. ఏదో చేస్తారనే ఆశతోనే గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి ఓటు వేసి, కష్టాలపాలయ్యారని చెప్పారు. అన్ని వర్గాలు, కులాల ను మోసం చేసిన కాంగ్రెస్ ను ఓడించాలన్నారు.అంబేద్కర్ జయంతి నాడు ఆయన విగ్రహానికి కనీసం పూల దండ కూడా వేయకుండా అవమానించిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడిస్తేనే కనువిప్పు కలుగుతుందని తెలిపారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు బీఆర్ ఎస్ వైపే ఉన్నారని, తనను గెలిపిస్తే ఐదేళ్లు అండగా ఉండి, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. ఎంపీ గా జిల్లాకు ఎంతో అభివృద్ధి చేశానని, రూ.8వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని తెలిపారు. కేంద్రం మెడలు వంచి రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకొనేలా చేసిన ఘనత బీఆర్ ఎస్ పార్టీ ఎంపీలదన్నారు. బీఆర్ ఎస్ ఎంపీలు గెలిస్తేనే తెలంగాణా ప్రయోజనాలు నెరవేరుతాయని అన్నారు.పార్లమెంట్ కు అత్యధిక శాతం. రోజులు హాజరై, ఎక్కువ ప్రశ్నలు అడిగిన రికార్డ్ తనదని నామ పేర్కొన్నారు పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ తెలంగాణా ప్రయోజనాలు, హక్కులు కాపాడాలంటే నామ నాగేశ్వరరావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రం లో 8 పార్లమెంట్ స్థానాలను బీఆర్ ఎస్ పార్టీ గెలవబోతుందని, మరో 4 స్థానాల్లో గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు. ప్రజల ఎజెండానే మన ఎజెండాగా చేసుకుని, ఎన్నికల్లో నామ విజయం కోసం దూసుకుపోవాలన్నారు. కాంగ్రెస్ మోసం వల్ల పునరాలోచనలో ఉన్న ప్రజల్ని చైతన్య పర్చాలన్నారు. 10 ఏళ్ళు కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి తో సుభిక్ష రాష్ట్రంగా చేస్తే కాంగ్రెస్ వచ్చి సంక్షోభంలోకి నెట్టిందని చెప్పారు. ఇప్పుడు ప్రజలకు, కాంగ్రెస్ మధ్య లింక్ తెగిపోయిందని, ప్రజలతో మమేకమై, బీఆర్ ఎస్ విజయానికి సమైఖ్య %శీ% గా పని చేయాలన్నారు.420 హామీలతో ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ది చెప్పాలని మధు పిలుపునిచ్చారు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా కష్టపడి నామ నాగేశ్వరరావు విజయానికి కృషి చేయాలని అన్నారు. నామ 2 లక్షల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ కు కర్రు కాసి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. స్తబ్దత గా ఉన్న ప్రజలతో కలిసి ముందుకు దూసుకు పోవాలన్నారు కార్యకర్తలే పార్టీకి ఆయువుపట్టు, కొమ్మలని, వారిని కాపాడుకుంటామని చెప్పారు.నామ కష్టజీవని, నామ గెలిస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని వద్దిరాజు తెలిపారు పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ అభివృద్ధి లో దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్న రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టి, కరువుకు కారణమైన కాంగ్రెస్ ను ఓడించాలన్నారు పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి బాణోత్ మదన్ లాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జూలూరుపాడు జెట్పీటీసీ భూక్యా కళావతి , పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి, రైతు నాయకులు యదళ్ళపల్లి వీరభద్రం, పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, ఏన్కూరు జెట్పీటీసీ బాదావత్ బుజ్జి, ఎంపీటీసీలు వాసిరెడ్డి మోహనరావు, బాణోత్ సరోజిని, మండల నాయకులు ఇంజం పుల్లయ్య, కొనకంచి వెంకటేశ్వర్లు, యాండ్రాతి మోహన్ రావు, పొన్నం హరిక్రిష్ణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు , మోరం పూడి ప్రసాద్, నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి, కృష్ణ ప్రసాద్ పాటు వివిధ గ్రామాల నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక 10వ తరగతి ,ఇంటర్ పరీక్షలు పక్బందీ గా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు .





మెదక్ ప్రజాబలం న్యూస్ :-ఈనెల 25 నుండి ప్రారంభమయ్యే సార్వత్రిక 10వ తరగతి ,ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ లోని విడియో కాన్ఫరెన్స్ హాలు లో సార్వత్రిక 10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై డి.ఇ.ఓ రాధా కిషన్ తో తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత జాగ్రత్తతో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు.

పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రం లోకి చేరుకోవాలన్నారు.

జిల్లాలో పదవ తరగతిలో 680 మంది విద్యార్థులకు గాను మెదక్, నర్సాపూర్ ,తూప్రాన్ లో మూడు కేంద్రాల ఏర్పాటు చేయబడినయని

ఇంటర్మీడియట్ లో 1060 మంది విద్యార్థులకు గాను మెదక్( 2) నర్సాపూర్( 2 ),తూప్రాన్( 1 ) మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు.

ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక సిట్టింగ్స్ స్క్వార్డు ను నియమించినట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది నిరంతరాయంగా విద్యుత్తు త్రాగునీరు , రవాణా సౌకర్యాలు కల్పించాలని అధికారుల ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ,ఆర్టీసీ మేనేజర్ సుధా, పోస్టల్ అధికారి దౌలత్ భాషా, విద్యుత్ అధికారి మోహన్ బాబు, మెదక్ టౌన్ సిఐ దిలీప్ కుమార్, పరీక్ష సహాయ కమిషనర్ రామేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శోభ సత్యనారాయణ గౌడ్ బిజెపిలో చేరేక



ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ఆధ్వర్యంలో బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శోభ సత్యనారాయణ గౌడ్, నిర్మల్ పట్టణ కౌన్సిలర్లు బిట్లింగ్ నవీన్ , అదుముల్ల రమా పద్మాకర్, ఏడిపెల్లి నరేందర్, మాజీ కౌన్సిలర్ పోడెల్లి గణేష్, సోన్ ఎంపీటీసీ దాసరి శ్రీనివాస్, కడ్తాల్ సర్పంచ్ బర్మ నర్సయ్య , బొరిగం సర్పంచ్ రాజారెడ్డి, బి.ఆర్.ఎస్. పార్టీ గ్రామ అధ్యక్షులు శానం గంగాధర్, ఎంపీటీసీ లు,తాజా మాజి సర్పంచ్ లు, పలువురు మండల నాయకులు బీజేపీ లో చేరారు.

## నిబంధన మనకు వరధాన్య కొనుగోలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన పరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధన మేరకు నాణ్యతమైన ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు.శనివారం దండేపల్లి మండలంలోని వెల్గనూర్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తగిలించాలని ఆదేశించారు. జిల్లాలో 262 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించడం జరిగిందని, ఇందులో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కు 105,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 130,డి.సి.ఎం.ఎస్ కు 27 కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు.మండల ప్రత్యేక అధికారులు,వ్యవసాయ అధికారులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమన్వయంతో పని చేసి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించాలని తెలుపారు.మండల ప్రత్యేక అధికారాలు వ్యవసాయం అధికారులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమన్వయంతో పనిచేసే వారి ధాన్యం కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం,నీడ,త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్ సౌకర్యాల సంకల్పనతో పాటు ఎలక్ట్రికల్ కాంటా,గాన్నీ సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.రైతుల ధాన్యాన్ని కళ్ళలలో శుభ్రం పరుచుకొని తప్ప మట్టి గడ్డలు లేకుండా నిబంధనలను లోబడితే తేమ శాతం ఉండేలా నాణ్యమైన దళారి వ్యవస్థను నమ్మి పోవడకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర పొందేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కళ్ళల్లో శుభపరుచుకొని, తప్పతాలు మట్టి గడ్డ లేకుండా నిబంధనలకు లోబడితే మా శాతం ఉండేలా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు కొనుగోలు ప్రక్రియలో సందేశాలు, పేదల కొరకు కంట్రోల్ రూమ్ నెంబర్ 6303928682 లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ స్టేడియం గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం చేసిన బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

### ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి నామ
### ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాబలం) ఖమ్మం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం ఎస్.ఆర్.అండ్ బి.జి.ఎన్.ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం చేశారు ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసి మాట్లాడి, తనకు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని వారిని కోరారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి గ్రౌండ్ కు వాకింగ్ నిమిత్తం వచ్చిన వాకర్స్ ను, జిమ్ లో ఉన్న ప్రతి ఒక్కరిని ఎన్నికల్లో తనకు సహకరిం చాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మోతారపు సుధాకర్ దండా జ్యోతి రెడ్డి తో పాటు వాకర్స్ క్లబ్ సభ్యులు గోడ్డేటి మాధవరావు, చెరుకూరి రమేష్ , నెల్లూరు చంద్రయ్య , సాధినేని నర్సింహారావు,ఉన్న%శీ%





వెంకటేశ్వరావు ప్రతాపనేని సుధాకర్ కొండపల్లి రామచంద్రయ్య, కొత్త రాంబాబు మేడికొండ వెంకటేశ్వర్లు పోట్ల శ్రీకాంత్ ఇండోర్ స్టేడియం నుంచి కృష్ణారావు, శ్రీనివాసరావు, సుంకర రమేష్, కూరాకుల వెంకట్ , సుంకర నాగేశ్వరావు, వెక్కిరాల రాంబాబు, వైవి శ్రీనివాసరావు పల్లె ఉపేందర్, గుప్తా ,నామ సేవా సమితి నుంచి చీకటి రాంబాబు కృష్ణ ప్రసాద్ సరిపుడి గోపి, తదితరులు పాల్గొన్నారు

# వడ్ల కొనుగోళ్లలో వేగం పెంచాలని రైతుల వేడుకోలు

### మబ్బు పట్టిన ఆకాశం..
### వడ్లన్నీ కల్లాల్లోనే దిగులు పడుతున్న రైతన్న
### వర్షం పడితే కష్టమంతా నీటిపాలయ్యే అవకాశం



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 : వడ్ల కొనుగోళ్లలో వేగం పెంచాలని రైతులు,మబ్బు పట్టిన ఆకాశం,వడ్లన్నీ కల్లాల్లోనే దిగులు పడుతున్న రైతన్న వర్షం పడితే కష్టమంతా నీటిపాలయ్యే అవకాశం మంచిర్యాల జిల్లాలో రైతన్న ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలవుతున్నారం వరి కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కొనుగోలుకు వేగం పెంచిందని రైతులు డిమాండ్ చెస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో జన్నారం, దండేపల్లి,లక్షెట్టిపేట,హాజీపూర్ రైతుల పంట నాశనం అవుతుందేమోనవి రైతులు ఆందోళనతో అకాల వర వాతావరణ శాఖ హెచ్చ యంత్రాలకు పెరిగింది.రైతుల కటింగ్ కాక వడ్లు రాలి ఏర్పడింది. వడ్లు తుడిచే పరిస్థితి,వర్షం పడితే మొలకలు పరిస్థితి ఉందని రైతులు.ఆకాశమంతా మబ్బులు పట్టడంతో వడ్లన్నీ కల్లాల్లో ఉండడంతో జిల్లాలోని రైతన్న దిగులు పడుతున్నాడు. వర్షం పడితే ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలవుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు.వరి కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కొనుగోళ్లను వేగం పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.రైతుల గోస వర్ణాతీతంగా మారిపోయింది. చేతికొచ్చిన పంట నాశనం అవుతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షాలు పడతాయానే వాతావరణ శాఖ హెచ్చరికలతో వరి కోత యంత్రాలకు భారీ డిమాండ్ పెరిగింది.మరి కొంత మంది రైతులు వరి పొలాల్లో వరి కటింగ్ కాక వర్షం పడితే వడ్లు రాలిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడే కటింగ్ చేయకపోతే, వర్షం పడ్డాక కటింగ్ చేస్తే మిషన్ దిగబడే పరిస్థితి ఉంటుందని ఆందోళన చెందుతున్నారు. రైతులు వడ్లను కల్లాల్లో ఆరబెట్టే సమయంలో కనక వర్షం పడితే ధాన్యం తడిసి మొలకలు వచ్చి నష్టపోయే పరిస్థితి.ఇప్పటికైనా ప్రభుత్వం,ప్రభుత్వ యంత్రంగం, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చొరవ చూపి వరి కొనుగోలు కేంద్రాల్లో వడ్లను వేగంగా కోనేలా చర్యలు చేపట్టాలని మంచిర్యాల నియోజకవర్గం రైతన్నలు కోరుతున్నారు.తగు చర్యలు చేపట్టినట్లయితే కనీసం పెట్టుబడి అయినా చేతికొస్తుందని పలువురు రైతులు పేర్కొంటున్నారు.సంబంధించిన అధికారులు వెంటనే దీనిపై వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

# మాజీ మంత్రి పువ్వాడ పై చేసిన ఆరోపణలను ఖండించిన బిఆర్ఎస్ నేతలు




ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాబలం) ఖమ్మం ఒక ప్రధాన పత్రికలో వచ్చిన నిరాధారమైన వార్త ను చూపిస్తూ ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పై ఎన్నికల సమయంలో దాడి చేయడానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కుట్ర పన్నారని నిరాధారమైన ఆరోపణలను బిఆర్ ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజి డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ మక్బూల్, దండా జ్యోతి రెడ్డి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మైనార్టీ అధ్యక్షుడు తాజ్ఉద్దీన్, ఉద్యమకారుడు బొమ్మెర రాంమూర్తి, నరేందర్, లీగల్ సెల్ నాయకుడు మేకల సుగుణ రావు తీవ్రంగా ఖండించారు తుమ్మల పై దాడి చెసే అవసరం మాకు లేదు. అబద్ధాలను నిజం చేయాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారు గత ఎన్నికలలో ఇష్టానుసారంగా హామీలు ఇచ్చారు. అవి నెరవేర్చలేదు ప్రజలకు ఏం సమాధానం చెప్పాలి తోచని స్థితిలో ఆయా అంశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగానే కాంగ్రెస్ నేతల ఆరోపణలు హామీలు నెరవేర్చ కుండా ప్రజల ముందుకు ఎలా వస్తారు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కుయొక్తులు పన్నుతున్నారు మాజీ మంత్రి పువ్వాడ కుటుంబంపై ప్రత్యర్థులు బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాత సమస్యల గురించి మాట్లాడండి అన్నారు ప్రత్యర్థుల మీద ఆరోపణలు సృష్టిస్తు రాజకీయం చేయడం సరికాదు ఇటువంటి రాజకీయాలను బీఆర్ఎస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు

# మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో మూడవ రోజు 7 నామినేషన్లు

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 20:7- మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా మూడవ రోజు శనివారం రోజున ( 7)మంది అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.భారతీయ జనతా పార్టీ నుండి ఈటెల రాజేందర్, ఈటెల జమున నామినేషన్లు పత్రాలు దాఖలు చేశారు.ప్రజా వెలుగు పార్టీ నుండి లోగరి రమేష్, ధర్మ సమాజ్ పార్టీ నుండి బోయిన దుర్గాప్రసాద్ యాదవ్ , ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పెండ్యాల సాయి వరప్రసాద్, పెసరి కాయల పరీక్షిత్ రెడ్డి, కంటే సాయన్న నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన యాదవ సంఘం సభ్యులు.



మెదక్ తూప్రాన్ ప్రజాబలం న్యూస్ :-మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సారెడ్డి సమక్షంలో పడాలపల్లి గ్రామ సీనియర్ నాయకులు సిద్ధిరాములు గౌడ్, మరియు యువ నాయకులు వర్గంటి గౌతమ్ గౌడ్ అధ్యక్షతన యాదవ సంఘం పెద్దలు లంబ ఆంజనేయులు యాదవ్ , సంఘం అధ్యక్షులు లంబ యాదగిరి యాదవ్, ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాబలం) ఖమ్మం ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవు తున్నందున ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలపై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్యలో అత్యవసరం అయితే తప్ప ఎండలో తిరగవద్దని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆశ, ఎ.ఎన్. ఎం. ల వద్ద, అంగన్ వాడీలలో ఓ.అర్.ఎస్. ద్రావణం అందుబాటులో ఉంచినట్లు, పి.హెచ్.సి. ల యందు ఓ.ఆర్.ఎస్. ద్రావణం, ఐ.వి. ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను ధరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. వేడి ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలనీ, వంట ప్రదేశాన్ని తగినంతగా గాలి, వెలుతురు ఆడడానికి తలుపులు, కిటికీలను తెరవాలని, ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటెడ్ శీతల పానీయాలు, పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను నివారించాలని, ఇవి వాస్తవానికి ఎక్కువ శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపు నొప్పికి దారి తీయవచ్చని అన్నారు. అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని , నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలతో ఉన్న ఇట్టి పోస్టర్లు ప్రదర్శించాలని, బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్ళడం లేదా 108కు ఫోన్ చేయాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందువరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అన్నారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, టీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, ఎస్డీపివో నీలోహన, అధికారులు తదితరులు ఉన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com